


శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★



గ్యాస్ కొరతపై మోదీ సర్కార్ అబద్ధాలాడుతోంది

13 ఏళ్లు కోమాలో.. కారుణ్య మరణానికి సుప్రీం ఓకె

బిజెపి వినాశకర విధానాలకు మూల్యం చెల్లిస్తున్న గ్రామీణ భారతదేశం 05



సంపుటి 09, సంచిక: 102 | గురువారం | 12-03-2026 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


సిఇసి తొలగింపు తీర్మానం నోటీసుపై

## ప్రతిపక్షాలు సంతకాల సేకరణ

- నేడు లేదా రేపు ఉభయ సభల్లో సమర్పించే యోచన
- నోటీసుపై 120 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకాలు




**న్యూఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ తొలగింపునకు సంబంధించిన తీర్మానాన్ని కోరుతూ ఒక నోటీసు కోసం ప్రతిపక్షాలు సంతకాలు సేకరించాయి. బుధవారం సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పార్లమెంట్ సభ్యులు ఈ నోటీసును ఉభయ సభల్లో సమర్పించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిణామాలతో పరిచయం ఉన్నటువంటి ఒక సీనియర్ ఎంపి మాట్లాడుతూ సంతకాల సేకరణను పూర్తి అయ్యిందని చెప్పారు. గురువారం లేదా శుక్రవారం ఈ నోటీసును సమర్పిస్తామన్నారు. అయితే ఈ నోటీసును ఉభయ సభలకు సమర్పిస్తామని కూడా ఎంపి తెలిపారు. లోక్‌సభకు సమర్పించాల్సిన నోటీసుపై ఇప్పటి వరకూ 120మంది ఎంపీలు సంతకం చేశారని, ఎగువ సభలో సమర్పించాల్సిన నోటీసుపై దాదాపు 60మంది ఎంపీలు సంతకం చేశారని ఆ వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపునకు లోక్‌సభలో కనీసం 100మంది తరువాయి 12లో

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ

- పేదలు ఆత్మ గౌరవంతో బతకాలనేదే ప్రజాప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ సిఎం భట్టి
- మంత్రులు పొంగులేటి, తుమ్మలతో కలిసి వెలుగుమట్లలో బాధితులకు నివాస స్థలాల పట్టాలు పంపిణీ
- భూదాన్ భూముల్లో కొంతమంది ముఠాగా ఏర్పడి దోపిడీకి పాల్పడుతున్నారని మంత్రులు మండిపాటు




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్

పేదలు ఆత్మ గౌరవంతో బ్రతకాలన్నదే ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. వెలుగు మట్లలోని మోడల్ కాలనీని నిర్మిస్తామని ఆయన తెలిపారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెలుగు మట్ల భూదాన్ బాధితుల్లో అర్హులైన 311మందికి ఇండ్ల స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా పంపిణీ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేదలు ఆత్మగౌరవంతో బ్రతికేలా దేశ చరిత్రలోనే ఒకే సారి 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో తరువాయి 2లో



## పేదల ఇళ్ల పట్టాలకు 24న చలో అసెంబ్లీ

**గ్యాస్, నిత్యావసరాల అదుపులో కేంద్ర వైఫల్యానికి వ్యతిరేకంగా 16న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటన
- ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టీకరణ
- మిత్ర ధర్మంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తేల్చుకుంటామని వెల్లడి
- సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇళ్ల, ఇళ్ల స్థలాలతో పాటు ఖమ్మంలోని వెలుగుమట్ల, హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వ, భూదాన్, తదితర భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరు పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మార్చి 24న 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న అమెరికా, ఇరాన్‌ల సామ్రాజ్యవాద కాంక్షను వ్యతిరేకంగా, పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వ తరువాయి 2లో



## ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిందే

పొత్తులు, అవగాహన కేవలం ఎన్నికల వరకే
సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాజకీయ పార్టీలతో సిపిఐ పొత్తులు, అవగాహన కేవలం ఎన్నికల వరకు మాత్రమేనని, ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. తప్పు ఎవరూ చేసినా తప్పు తప్పేనని, వాటిని ప్రజల పక్షాన కమ్యూనిస్టులుగా నిలదీయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీతో మిత్రుత్వం ఉన్నప్పటికీ ప్రభుత్వం చేసిన తప్పులను సిపిఐ ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతోందన్నారు. ప్రజా ఉద్యమాలు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలను ప్రభుత్వాలు తరువాయి 2లో



## 108 మంది మావోయిస్టులు లొంగుబాటు

భారీగా ఆయుధాలు, రూ.3.6 కోట్ల నగదు, కిలో బంగారం స్వాధీనం!

**జగదల్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. బస్తర్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో 108 మంది లొంగిపోగా, అందులో 44 మంది మహిళలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 101 ఆయుధాలు, కిలో బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నక్సల్స్ నుంచి రూ.3.61 కోట్ల నగదు, విలువైన తరువాయి 12లో

## నేడు మఖ్దూంభవన్‌కు మావోయిస్టులు

సిపిఐ నాయకులతో భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇటీవల జన జీవనస్రవంతిలో కలిసిన పలువురు మావోయిస్టులు గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ జాతీయ నాయకులతో వారు సమావేశం కానున్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన కగార్ ఆపరేషన్‌ను వ్యతిరేకిస్తూ సిపిఐ ఎప్పటికప్పుడు సభలు, సమావేశాలు నిర్వహించడం ద్వారా కేంద్రం చర్యలను తీవ్రంగా నిరసించింది. ఈ నేపథ్యంలో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మాజీ సభ్యులు దేవ్‌జీ తదితరులు సిపిఐ నేతలతో భేటీ కానున్నారు.

ఫైల్ ఫోటో



కొత్త గవర్నర్‌గా

## శివ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం




లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సిఎం, మంత్రులు, ప్రముఖులు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లాతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. లోక్‌భవన్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, టిపిసిసి అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు వందేమాతరం, జనగణమన తరువాయి 12లో

## వాణిజ్య నౌకలు దగ్ధం

- ముగ్గురు సిబ్బంది గల్లంతు
- హోర్ముజ్ వద్ద విస్తరించిన యుద్ధం
- చమురు సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి ఆందోళన
- లెబనాన్‌లో రెడ్‌క్రాస్ వర్కర్ సహా 14 మంది మృతి
- బహ్రైన్,ఇరాక్‌లో అమెరికా ఆస్తులు,స్థావరాలపై దాడి
- బ్యాంకులు, ఆర్థికసంస్థలను ధ్వంసంచేస్తాం : ఇరాన్ హెచ్చరిక
- ఎనిమిది ఇరాన్ డ్రోన్లు కూల్చేసిన ఖతార్
- లెబనాన్‌లో 7.60 లక్షలమంది నిరాశ్రయం
- నలుగురు దౌత్యవేత్తలు మృతి:ఇరాన్ ఆరోపణ
- 12 రోజుల్లో స్వదేశాలకు చేరిన 85వేలమంది బ్రిటన్, అమెరికన్లు




**దుబాయ్ :** పశ్చిమాసియాలో అమెరికా–ఇజ్రాయెల్ అవాంఛిత యుద్ధం మరింత పతాక స్థాయికి చేరింది. పరస్పర హెచ్చరికల మధ్య బుధవారం పశ్చిమాసియా అంతటా విచ్చలవిడి దాడులు కొనసాగాయి. ఆర్థిక సంక్షోభ హెచ్చరికలు వెలువడ్డాయి. పర్షియన్ గల్ఫ్‌లో వాణిజ్య నౌకలు, దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లక్ష్యాలుగా ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వద్ద ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధి వద్ద మూడు వాణిజ్య నౌకలు తరువాయి 2లో

## కొత్త డిస్కం ఏర్పాటు

తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌గా నామకరణం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో కొత్తగా మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటైంది. ఈ కొత్త విద్యుత్ సంస్థకు "తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఆర్‌డిసిఎల్) అని పేరు ఖరారు చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో ఇప్పటికే ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు టిజిఎస్‌పిడిసిఎల్, టిజిఎన్‌పిడిసిఎల్ ఉండగా, అదనంగా మూడవ డిస్కం టిజిఆర్‌డిసిఎల్‌ను ఏర్పాటు చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు (జిఓఎంఎస్ నెం4) జారీ చేశారు. కొత్తగా ఏర్పడిన ఈ డిస్కం వ్యవసాయం, ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ విద్యుత్ అవసరాలను తరువాయి 12లో

## సభ ఒక్క పార్టీకే పరిమితం కాదు

- భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం
- మేము లేచినప్పుడల్లా స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై రెండవ రోజు మంగళవారం కూడా వాడివేడి చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ స్పీకర్ పాత్రపై, ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోదీ రాజీ పడ్డారని పేర్కొన్నారు. భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకంద్ నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'' పుస్తకంపై కూడా చర్చ జరగకుండా చేశారని పేర్కొన్నారు. లద్ధాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నరవణె రాసిన విషయాలు చెప్పనివ్వకుండా చేశారని, అందుకే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చిందని అన్నారు. కాగా, జాతీయ భద్రత తరువాయి 2లో



## స్పీకర్‌పై వీగిన తీర్మానం

హోంమంత్రి క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షాల డిమాండ్ ● సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ:** అత్యున్నత చట్టసభలో ప్రజాస్వామ్య విలువలను, ప్రతిపక్షాల వాక్‌స్వాతంత్ర్య హక్కును కాలరాసిన స్పీకర్ ఓం బిర్లాను ఆ పదవి నుండి తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ప్రతిపక్షాల తరువాయి 2లో

కడియం, దానంపై

## అనర్హత పిటిషన్లు కొట్టివేత

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కీలక నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన ఎంఎల్ఎల అనర్హత పిటిషన్లపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంఎల్‌ఎలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై దాఖలైన అనర్హత పిటిషన్లపై బుధవారం తుది విచారణ అనంతరం స్పీకర్ కొట్టివేశారు. బిఆర్‌ఎస్ టికెట్‌పై గెలిచిన పది మంది ఎంఎల్ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, పరిగి శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎం.సంజయ్ కుమార్, గూడెం మహిపాల్ రెడ్డి, టి.ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు నిర్ణీత గడువులోగా స్పీకర్ విచారణ చేసి తుది నిర్ణయాన్ని మార్చి 12వ తేదీ లోగా వెల్లడించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గతంలో ఎనిమిది మందికి క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్, తాజాగా మరో ఇద్దరికీ క్లీన్ చిట్ ఇచ్చారు.

గ్యాస్ సిలిండర్ల కొరత..

## హాస్టళ్లలో ఆహార పరిమితులు

ప్రజాపక్షం/హైదరాబాద్

అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో ఐటి కారిడార్ ప్రాంతంలోని హాస్టళ్లలో కొన్ని ఆహార పదార్థాలపై తాత్కాలిక పరిమితులు విధించారు. ఈ మేరకు ఐటి కారిడార్ హాస్టల్ అసోసియేషన్ సభ్యులకు ముఖ్య సూచనలు జారీ చేసింది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హాస్టల్ యజమానులు కొన్ని మార్గదర్శకాలు పాటించాలని సూచించింది. తాత్కాలికంగా తరువాయి 12లో



# విదేశీ ప్రోద్బలంతో వీధుల్లోకి వస్తే ఇరాన్ శత్రువుగా పరిగణిస్తాం

## పోలీస్ చీఫ్

అల్లర్లు, హింసాకాండ ద్వారా ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు బయట దేశాల నుండి వస్తున్న రెచ్చగొట్టే ప్రకటనలపై ఇరాన్ దేశ పోలీసు ప్రధానాధిపతి అహ్మద్ రెజా రాడాన్ తక్షణం స్పందించారు. శత్రువు ఆదేశాలమేరకు మాతృదేశానికి ద్రోహం చేసేందుకు వీధుల్లోకి వచ్చినవారని ఎవరినైనా ఇరాన్ దేశ శత్రువుగా పరిగణించి తీవ్ర చర్యలు తీసుకుంటామని రాడాన్ ప్రభుత్వ టీవీ ద్వారా హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. విదేశీ ప్రకటనలు, ప్రలోభాలకు లొంగిపోవద్దని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి హింస సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వీధుల్లో ప్రదర్శనలు చేసేవారిని నిరసన ప్రదర్శకులుగా పరిగణించబోమని, దేశ వ్యతిరేక శత్రువుతో వ్యవహరించినట్లుగానే వారిపట్ల కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ హెచ్చరికల పూర్వరంగంలో పలు ప్రాంతాల్లో అనేకమందిని ముందుగానే అరెస్టులు చేశారు. ఇరాన్‌లో గత ఏడాది డిసెంబరు చివరి వారం నుండి ప్రారంభమైన పాలక వ్యతిరేక ప్రజాపోరాటంలో వేలాదిమంది వీధుల్లోకి వచ్చారు. అలీ ఖమేనీ పాలనను ప్రతిఘటించారు. ఆ తర్వాత ప్రభుత్వం ప్రజలను ఉక్కుపాదంతో అణచివేసింది. ఈ అణచివేత చర్యల్లో దాదాపు 7000 మంది ప్రదర్శకులు మరణించారని ధృవీకరించినట్లు అమెరికా మానవ హక్కుల కార్యకలాపాల న్యూస్ ఏజన్సీ (హ్రానా) పేర్కొంది.

# చమురు ధరలు తగ్గించేందుకు 12 రోజులకు సరిపడా నిల్వలు విడుదల

## అంతర్జాతీయ ఇంధన సంస్థ



**వాషింగ్టన్:** త్వరలోనే యుద్ధం ముగుస్తుందని ట్రంప్ చెప్పడంతో ఐదురోజుల గరిష్ఠ చమురు ధరలు మంగళవారం కొంతమేరకు తగ్గినప్పటికీ, అనేక సందేహాలు, మార్కెట్ హెచ్చుతగ్గుల నడుమ ముడి చమురు ధరలు బుధవారం మళ్ళీ పైకి దూసుకువెళ్ళాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర నాలుగు శాతం మేరకు అంటే ఒక బ్యారల్‌కు 3.52డాలర్లు వంతున పెరగడంతో చమురు 91.32డాలర్లకు పెరిగింది. తొలుత ఆసియా మార్కెట్లలో ఈ కాంట్రాక్టులు నష్టాలను చవిచూశాయి. ఐతే అమెరికా చమురు ధరలు మాత్రం బుధవారం మార్కెట్ ఓపెనింగ్ సమయంలో ఐదుశాతం ముందుకు దూసుకువెళ్ళాయి. ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) భారీ ఎత్తున చమురు నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేసి ధరల తీవ్రత తగ్గించేందుకు ఆలోచన చేస్తోంది. 2022లో ఉక్రేన్‌పై రష్యా దాడి చేసినప్పుడు కూడా చమురు ధరలు పెరిగాయి. ఆనాడు కూడా ధరల స్థిరీకరణకు ఐఇఎ సభ్యదేశాలు 182 మిలియన్ బ్యారెల్స్ చమురును విడుదల చేసింది. ఇప్పుడు విడుదల దానిని మించిపోతుందని అధికారులను ఉటంకిస్తూ ఐఇఎ తెలియజేసింది. ఇదే జరిగితే రోజు కు 1540 మిలియన్ బ్యారళ్ళ వంతున చమురు విడుదల చేస్తే 12 రోజుల పాటు హోర్ముజ్ నుండి వచ్చే చమురు కొరత తీరినట్లు కాగలదన్న ఇన్వెస్టిమెంట్ బ్యాంక్ అంచనాలను గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషకులు క్లయింట్లకు ఇచ్చిన తమ నోట్‌లో ఉద్ఘాటించారు. ఐతే ఐఇఎ చేస్తున్న ఈ విడుదల యత్నాలు అంతగా ఉపయోగపడకపోవచ్చునని సెబ్ విశ్లేషకుడు బ్జార్న్ షీల్డాప్ చెప్పారు.

# 14న కొలువుదీరనున్న థాయ్ కొత్త పార్లమెంటు

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్‌లో కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు ఈనెల 14వ తేదీన మొదటి సమావేశం నిర్వహిస్తారు. ఈ మేరకు రాయల్ గెజిట్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గతనెలలో థాయ్‌లాండ్ పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన మంత్రి అనుతిన్ ఛార్న్ విరాకుల్ నాయకత్వంలో భూమిజైతై పార్టీ విజయం సాధించింది. పార్లమెంటులో ఉన్న 50 0 స్థానాల్లో 191 స్థానాలు భూమిజైతై పార్టీకి లభించాయి.
పీపుల్స్ పార్టీ 120 స్థానాలు, ఫ్యూ థాయ్ పార్టీ 74 స్థానాలు గెలుచుకుంది. థాయ్ రాజ్యాంగంలోని సెక్షన్ 121 ప్రకారం ఎన్నికల ఫలితాలు వెలువడిన 15 రోజుల్లో పార్లమెంటు సమావేశం కావాలి. 15న స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను ఎన్నుకుంటారు. 19వ తేదీన ప్రధాన మంత్రి ఎంపికపై సభలో ఓటింగ్ జరుగుతుంది.

# ఇరాన్ ప్రభుత్వ పతనానికి మరో ఏడాది ఇజ్రాయెల్ మంత్రుల అంచనా




**టెల్‌అవీవ్:** ఇరాన్‌లో ప్రభుత్వం పతనం కావడానికి మరో ఏడాది కాలం పడుతుందని ఇజ్రాయెల్‌లో మంత్రులు అంచనావేశారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రసార మాధ్యమాలు వార్తలు ప్రసారం చే శాయి. ఇరాన్ మత రాజ్య వ్యవస్థకు వ్యతిరేకంగా అమెరికా చేపట్టిన యుద్ధం, ఉద్ధృ త వ్యతిరేక ప్రచారం త్వరలో ముగిసే అవకాశం ఉన్నప్పటికీ, హతుడైన అలీ ఖమేనీస్థానంలో ఆయన కుమారుడు గడచిన ఆదివారం (మార్చి 8) కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అధికారం చేపట్టారు. కొత్త ప్రభుత్వం పతనం కావడానికి మరో ఏడాది కాలం పడుతుందని అంచనావేస్తూ మంత్రులు పత్రికాగోష్ఠిలో చెప్పినట్లు ప్రసారమాధ్యమాలు వెల్లడించాయి. ఇరాన్ ప్రజలను బానిసత్వం నుండి, అణచివేత నుండి విముక్తి చేయడానికి ఇజ్రాయెల్ పాలకులు సిద్ధంగా ఉన్నారని, ఐతే వారు తమ దేశంలో కూడా కార్యాచరణ చేపట్టి తాము చెప్పిన క్రియాత్మక చర్యలు కొనసాగించాలని బెంజిమన్ నెతన్యాహూ మంగళవారం ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆ దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఇరాన్ వ్యతిరేక యుద్ధం ముగిసిన తర్వాత ఆ దేశంలో ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక కార్యాచరణకు దిగాల్సి ఉంటుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఎంతో కాలం మోజ్తాబా ఖమేనీ అధికారంలో కొనసాగలేరని ట్రంప్ కూడా హెచ్చరిక చేశారు. ఇరాన్ విప్లవానికి ముందు ఆ దేశాన్ని పాలించిన పహ్లవీ కుటుంబంలోని చివరి మాజీ యువరాజు రెజా పహ్లవీ కూడా గడచిన జనవరి నెల నుండి వెలుగులోకి వచ్చి ఇరాన్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు.

# పరిమితం కాదు

(మొదటి పేజీ తరువాయి)

లాంటి అంశాలపై మాట్లాడేటప్పుడు ప్రతిపక్షనేత ఆచితూచి మాట్లాడాలని, పార్లమెంటరీ నిబంధనలను ఊటంకిస్తూ బిజెపి నేత రవిశంకర్ చేసిన వ్యాఖ్యలపై కూడా రాహుల్ ఘాటుగా స్పందించారు. చర్చా సమయంలో తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ, తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. 'ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రజాస్వామ్య ప్రక్రియ, స్పీకర్ పాత్ర గురించి. కానీ చాలా సార్లు నా పేరు ప్రస్తావనకు వచ్చింది. నా గురించి అడ్డగోలుగా మాట్లాడారు. వాస్తవానికి ఈ సభ భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే ప్రాతినిధ్యం వహించదు. పార్లమెంట్ అనేది దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కానీ మేము మాట్లాడడానికి ప్రయత్నించిన ప్రతీసారి మమ్మల్ని అడ్డుకున్నారు. ముఖ్యంగా యూఎస్‌తో ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని చెప్పినప్పుడు నన్ను మాట్లాడనీయకుండా చేశారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా, ఒక చర్చా సమయంలో ప్రతిపక్ష నేతను మాట్లాడనీయలేదు' అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. తాను ఎం.ఎం.నరవాణె రాసిన పుస్తకం గురించిన అంశాన్ని లేవనెత్తానని, ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి మాట్లాడానని, అదానీ అంశాన్నీ తెరపైకి తెచ్చానని, కానీ నా గొంతు నొక్కేశారని విమర్శించారు. ఈ అంశాలు భారత ప్రజలు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలన్నారు. మన ప్రధాని మోదీ రాజీపడ్డారు, దాని ఫలితం అందరికీ తెలుసు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**ఖండించిన రవిశంకర్ ప్రసాద్**
అంతకు ముందు ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బిజెపి నేత రవిశంకర్ ప్రసాద్ మాట్లాడారు. 'స్పీకర్‌ను తొలగించే తీర్మానాన్ని ఒక నాయకుడి (రాహుల్ గాంధీ) అహాన్ని సంతృప్తి పరచడానికి ఆయుధంగా వాడుకోకూడదు' అని అన్నారు. కేవలం ఒక నాయకుడి అహంకారం వల్ల ఈ తీర్మానంపై సభ చర్చించాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ ప్రాక్టీసులు, ప్రొసీజర్లను ఊటంకిస్తూ, ప్రతిపక్ష నేత జాతీయ భద్రత అంశాలపై ఆచితూచి మాట్లాడాలని, పక్షపాత రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతేకాదు మోదీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై రవిశంకర్ ప్రసాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీపడలేదని పేర్కొన్నారు. 'ఇప్పుడు స్పీకర్ అవిశ్వాస తీర్మానం ప్రస్తావన వచ్చింది. అయితే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తినప్పుడు చర్చకు ఆస్కారం లేదు. ప్రతిపక్ష నేతలు స్పీకర్‌ను చాలా సార్లు అవమానించారు. ప్రచురించని పుస్తకం గురించి సభలో మాట్లాడడంతోనే వివాదం మొదలైంది. వాస్తవానికి స్పీకర్‌పై అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో గతంలో మాజీ ప్రధాని నెహ్రూ స్వయంగా చెప్పారు. తీవ్ర ఆరోపణలు, రుజువులు ఉంటేనే స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నేత (రాహుల్ గాంధీ) కూడా సభలో భాగమే. ఆయనకు చక్కటి వ్యక్తిత్వం ఉండడం చాలా అవసరం' అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కాగా, రవిశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలపై విపక్షాలు నిరసన చేపట్టాయి. దీంతో సభా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దిలీప్ సైకియా, రాహుల్ గాంధీని మళ్లీ మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరిస్తాయని, ఇందుకు సిపిఐ శ్రేణులు సంసిద్ధం కావాలన్నారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో బుధవారం జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన దృష్టి సారించకపోవడం గర్హనీయమని, ఇక మీదట ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని వెంకట రెడ్డి అన్నారు. గతంలో సోవియట్ యూనియన్ బలంగా ఉన్న రోజుల్లో క్యూబా వైపు కన్నెత్తి చూసే సహసం కూడా చేయని అమెరికా ప్రస్తుతం అనేక ఆంక్షలు విధించి ఇబ్బందులకు గురిచేస్తున్న విషయాన్ని వెంకట రెడ్డి గుర్తు చేశారు.
**ప్రజా ఉద్యమాల్లో సిపిఐ అగ్రభాగాన ఉండాలి : నారాయణ**
ప్రజా ఉద్యమం ఏదైనా సిపిఐ అగ్రభాగాన నిలబడాలని, అవసరమైతే ప్రజల కోసం జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశనం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు పుట్టుకువస్తున్నాయని, అందులో ఒక్కటి శ్రీలంకలో జరిగిన ప్రజా ఉద్యమని, యువత చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ ప్రజా ఐక్య పోరాటం ఎంతటి మార్పులను తీసుకురాగలదో అక్కడ నిరూపితమైందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు బలంగా లేకపోతే సమాజానికి మంచిది కాదని, అందుకే ప్రజలకు సంబంధించిన ఏ ఉద్యమమైనా సిపిఐ నాయకులు, కార్యకర్తలు దూసుకువెళ్లాలని ఆయన సూచించారు.

# స్పీకర్‌పై వీగిన తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

నిరసనలు, నినాదాలమధ్య మూజువాణీ ఓటు ద్వారా తీర్మానం వీగిపోయింది. హోంమంత్రి అమిత్ షాతోపాటు స్పీకర్ స్థానంలో కూర్చుని తీర్మానం వీగిపోయిందని ప్రటించిన ఇన్‌ఛార్జి జగదంబికా పాల్ సభకు క్షమాపణలు చెప్పాలన ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. ఈ తీర్మానంపై ముందుగా రెండురోజులపాటు చర్చ జరిగింది. మూజువాణీ ఓటు ద్వారా సభ తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించిందని స్పీకర్ స్థానంలో ఉన్న జగదంబికా పాల్ ప్రకటించారు. ఐనప్పటికీ కూడా ప్రతిపక్ష ఎంపీల స్థానాల నుండి తీవ్ర నిరసనలు, హోంమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు రావడంతో ఆయన సభను గురువారానికి వాయిదా వేశారు. సభలో ఈ అంశంపై చర్చ జరిగినంతసేపూ ఓం బిర్లా సభలో లేరు. ఈ చర్చపై తీర్మానానికి ముందుగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, లోక్‌సభ నిర్దేశిత నిబంధనల ప్రకారమే నడుస్తుందని, ఒక రాజకీయపార్టీ చెప్పిన నిబంధనలకు అనుగుణంగా సభ నడవదని ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టినందుకు ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 'ఇది సాధారణ సంఘటన కాదు, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత లోక్‌సభలో ఈ విధమైన తీర్మానం స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టారు' అని అమిత్ షా అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# నౌకలు దగ్ధం

దగ్ధమయ్యాయి. హోర్ముజ్ జలసంధి వద్ద గుర్తు తెలియని ప్రొజెక్టైల్స్ వాణిజ్య నౌకలను ధ్వంసం చేశాయి. ధ్వంసమైన థాయ్‌లాండ్ నౌకలో జాడ తెలియని ముగ్గురు సిబ్బందికోసం బృందాలు గాలిస్తున్నాయి. 20మందిని రక్షించారు. ఈ నౌక యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో బయలుదేరి భారత్‌కు వస్తుండగా ఈ దాడి జరిగింది. తొలుత 16 ఇరాన్ గనుల తవ్వే షిప్‌లను అమెరికా సైన్యం ధ్వంసం చేసింది. కాగా హోర్ముజ్ జలసంధి వద్ద 12 రోజులుగా వాణిజ్య నౌకలు స్తంభించిపోవడంపై యుఎన్‌సిటిఎడి నివేదికలో ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కార్యకలాపాలు ఇదేవిధంగా స్తంభించిపోతే ప్రపంచ వాణిజ్యానికి ముప్పు వాటిల్లుతుందని, దీనివల్ల ఉపాధి, జీవన వ్యయాలు దెబ్బతింటాయని, చమురు ధరలపెరిగి సంక్షోభం వాటిల్లుతుదని, ఈ పరిస్థితి రానీయకూడదని పేర్కొంది. పశ్చిమాసియాలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ఇరాన్ జాయింట్ మిలిటరీ కమాండ్ ప్రకటించింది. ఇంతకుముందులా కాకుండా చాలా తీవ్ర దాడులు శత్రువులపై చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇక లెబనాన్‌లో పలుచోట్ల ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో బుధవారం ఒక రెడ్ క్రాస్ కార్యకర్త సహా 14మంది మరణించారు. యుద్ధం వల్ల ఇప్పటివరకూ ఇరాన్‌లో 1300మంది, ఇజ్రాయెల్‌లో 12మంది, లెబనాన్‌లో 500మంది మరణించారు. యుద్ధం మొదలైన తర్వాత పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి 45,000మంది బ్రిటన్ పౌరులు, అధికారులు, మరో 40,000మంది అమెరికన్లు స్వదేశాలకు వెళ్ళిపోయారు. ప్రపంచ కీలక చమురు సరఫరా ప్రాంతంలోని హోర్ముజ్ మార్గం వద్ద యుద్ధం విస్తరించడంతో చమురు సరఫరాపై ఆందోళన మరింత తీవ్రరూపం దాల్చింది. అనేక సందేహాలమధ్య మళ్ళీ పెరిగిన చమురు ధరలు, క్రూడాయిల్ కొరతవల్ల ప్రపంచ ఆర్థికసంక్షోభ హెచ్చరికలు వెలువడ్డాయి. ఇంధన ధరల పెరుగుదలతోప్రపంచవ్యాప్తంగా విమా ఛార్జీల పెరుగుదల ప్రయాణికులకు పెనుభారంగా మారింది. హోర్ముజ్ నుండి ప్రపంచానికి రోజు సరఫరా చేసే ఐదోవంత చమురు రవాణాను ఐఆర్‌జిసి 12 రోజులుగా విజయవంతంగా స్తంభింపజేసింది. గల్ఫ్ అరబ్ దేశాల చమురు క్షేత్రాలు, రిఫైనరీలను క్షిపణి ప్రయోగాలతో ధ్వంసం చేసింది. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ 300 క్షిపణులను, వందలాది డ్రోన్లను ప్రయోగించింది. వీటిల్లో సగం డ్రోన్ల వార్‌హెడ్‌లకు క్లస్టర్ బాంబులు పెట్టి ప్రయోగించింది ఇజ్రాయెల్‌లో ఊహించని బీభత్సం, నష్టం కలగజేసింది.
టెహ్రాన్‌లో మెహ్రాబాద్ విమానాశ్రయంపై, ఇరాన్‌లోని అనేక ప్రాంతాలలో దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, ఖతార్, బహ్రైన్, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలలోని అమెరికా స్థావరాలు, ఆస్తులపై ఇరాన్ క్షిపణి, డ్రోణుల దాడులు ఆగకుండా కొనసాగించింది. ఐఆర్‌జిసి క్షిపణి దాడులతో ఖతార్‌లో అమెరికా స్థావరాన్ని దెబ్బతీసింది. ఇజ్రాయెల్‌లోని పశ్చిమ జెరూసలెం, హైఫా, టెల్‌అవీవ్ ప్రాంతాల్లో ఇరాన్ క్షిపణి దాడులతో ముందు హెచ్చరికగా సైరన్లు మోగుతున్నాయి. దుబాయ్ నగరం పేలుళ్ళతో దద్దరిల్లింది. పశ్చిమాసియాలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు అనేక దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో ఆత్మరక్షణ చర్యలకు గల్ఫ్ దేశాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. షాబే చమురు క్షేత్రంపై దాడిచేసిన ఇరాన్ క్షిపణులను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీఅరేబియా విజయవంతంగా అడ్డుకున్నాయి. పౌర మౌలిక సదుపాయాలపై ఇరాన్ క్షిపణి దాడుల కారణంగా ఖతార్ దేశం తీవ్రంగా నష్టపోతున్నది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖతార్ ముందస్తు హెచ్చరిక చేసింది. విదేశీ వ్యవహారాల సహాయమంత్రి హెచ్.ఇ.మహ్మద్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ ఖులైఫీ ఒక ప్రకటన చేస్తూ పశ్చిమాసియాలో పొరుగుదేశాలన్నీ ఇరాన్‌కు శత్రువులు కాదని, ఈ వైరి దాడులు ఆపేయాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్ తన దాడులు సమర్థించుకోవడంతో ఖతార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగా ఎనిమిది ఇరాన్ డ్రోన్‌లను ఖతార్ కూల్చివేసింది.
కాగా ఇరాన్‌లో సైనిక వ్యవస్థలపై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ఐఆర్‌జిసి తర్వాత ఇరాన్ మతరాజ్యానికి అతి కీలకమైన 'క్వెడ్ ఫోర్స్' (జెరూసలెం ఫోర్స్) సైనిక స్థావరాలపై గగనతల దాడులు చేశాయి. యుద్ధం వల్ల చమురు డిపోలు ధ్వంసపై తీవ్ర కాలుష్యం ఏర్పడటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. యుద్ధం అంతర్జాతీయ మార్కెట్లు దాటుకుని సామాన్య పేద ప్రజలపై ప్రభావం చూపించడం ప్రారంభించింది. క్రూడాయిల్ కొరత ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితులు నెలకున్నప్పటికీ రష్యా ముడి చమురుపై ఆంక్షలను తొలగించేదిలేదని యూరోపియన్ యూనియన్ తాజా ప్రకటనలో స్పష్టం చేసింది. చమురు డిపోలు, క్షేత్రాలపై దాడుల తర్వాత జెట్ ఇంధనం ధర భగ్గుమనడంతో ప్రపంచ వ్యాప్తంగా గురువారం నుండి విమానఛార్జీలు ఒక్కసారిగా అందనంతస్థాయిలో పెరిగాయి. భారత్‌లో కూడా ఎయిర్ ఇండియా అన్యూహంగా ఛార్జీలు పెంచింది. వంటగ్యాస్ కొరత, సంబంధిత ధరలు, ఆటోఛార్జీలు గణనీయంగా పెరిగాయి. దీంతో అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ), గల్ఫ్ సహకార మండలి(జిసిసి) చమురు ధరలను తగ్గించేందుకు ముమ్మరంగా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. పశ్చిమాసియాకు వెళ్ళే విమానాల రాకపోకలపై భారత ప్రభుత్వం అంతర్జాతీయ ప్రయాణికులకు ముందస్తు హెచ్చరిక చేసింది. పశ్చిమాసియాలో దాడులు నిలిపివేయాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జిసిసి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది.
లెబనాన్ రాజధాని బీరూట్‌లోని రమద హోటల్‌పై క్షిపణి దాడి చేసి నలుగురు దౌత్యవేత్తలను ఇజ్రాయెల్ హత్యచేసిందని ఇరాన్ ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ దౌత్యవేత్త అమిర్ సయీద్ ర్వానీ విమర్శించారు. మార్చి రెండో తేదీ నుండి ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం,సైనిక చొరబాటు చర్యల కారణంగా ఆ దేశవ్యాప్తంగా అనేక గ్రామాలు, పట్టణాలలో 7.60 లక్షలమంది ప్రజలు ఇళ్ళువదిలి శరణార్థులుగా మారారు. బుధవారం సెంట్రల్ బీరూట్‌లో ఒక అపార్ట్‌మెంటుపై ఇజ్రాయెల్ గగనతల దాడులు చేసింది. తొమ్మిదిరోజుల పోరాటంలో లెబనాన్‌లో 500 మంది మరణించారు. వీరిలో ఎక్కువమంది హెజ్బొల్లా ఉగ్రవాదులు కాగా, ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులతోపాటు సామాన్య పౌరులు కూడా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా దాడులు చేస్తున్న హెజ్బొల్లాను అణచివేసేందుకు లెబనాన్ ఆర్మీ చీఫ్ జనరల్ రోడోల్ఫ్ హేకెల్ తిరస్కరించారు. దీంతో లెబనాన్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో ముఖాముఖీ శాంతి చర్చలకు ప్రతిపాదన చేసింది. త్వరలో యుద్ధం ముగుస్తుందని ట్రంప్ నుండి ప్రకటనలు వస్తున్నప్పటికీ మరోవైపు తదుపరి దశలో అమెరికా సైన్యం ఇరాన్‌లోకి ప్రవేశిస్తుందన్న వార్తలు కూడా వెలువడుతున్నాయి. ఈ పూర్వరంగంలో, ఇలాంటి యుద్ధం వస్తుందని తమకు ముందుగానే తెలుసుననీ, పదేళ్ళపాటు యుద్ధం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. ఐఆర్‌జిసిలో మతభావజాలం సిద్ధాంతంతో శిక్షణపొందిన 1.90 లక్షలమంది సైనికులు ఇరాన్ సంరక్షణకోసం అన్ని రాష్ట్రాలలోనూ మోహరించి సిద్ధంగా ఉన్నారని బ్రిగేడియర్ నైనీ చెప్పారు. దేశవిదేశాల్లో కూపీ లాగే బలమైన 'డిపార్ట్‌మెంట్ 900' గూఢచారి విభాగం కూడా ఐఆర్‌జిసికి అండగా ఉంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లో ఇరాన్ అనుకూల ప్రదర్శనలను ప్రభుత్వం రద్దుచేసింది. 14 సంవత్సరాల తర్వాత తిరిగి ఈ అధికారాన్ని ఉపయోగించింది. దేశంలో ఈ ప్రదర్శనలవల్ల తీవ్ర ఉద్రిక్తత, హింస ప్రజ్వరిల్లే అవకాశం ఉన్నందువల్ల వాటిని నిషేధించినట్లు పేర్కొంది.

### మొదటిరోజు దాడిలో మోజ్తాబా ఖమేనీ గాయపడలేదు

ఇరాన్ దేశ సర్వాధికారిగా బాధ్యతలు చేపట్టిన మోజ్తాబా ఖమేనీ టఫిబ్రవరి 18న అమెరికా–ఇజ్రాయెల్ మొదటిరోజు భీకర దాడులు చేసిన తర్వాత నుండీ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో పాశ్చాత్య మీడియా అనేక కథనాలు ప్రచురిస్తోంది. ఆ రోజు దాడిలో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డారని, చికిత్స పొందుతున్నారని వార్తలు వెలువడుతూ ఉండటంతో, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ కుమారుడు యూసుఫ్ రంగంలోకి దిగారు. దాడుల్లో మోజ్తాబా గాయపడలేదని వివరణ ఇచ్చారు. ఆయన క్షేమంగానే ఉన్నారని, ప్రస్తుతం ఇరాన్ పోలీసులు ఆయనకు భద్రత ఇస్తున్నారని చెప్పారు. 12 రోజుల క్రితం జరిగిన దాడిలో మోజ్తాబా తండ్రి అలీ ఖమేనీతోపాటు ఆయన తల్లి, భార్య, సోదరి, బావగారు, మేనకోడలు అందరూ మరణించారు. అనేకమంది ముఖ్యమైన కమాండర్లు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఐతే మోజ్తాబా కూడా అక్కడే ఉన్నారని, తీవ్రంగా గాయపడ్డారని వార్తలు వచ్చాయి. అప్పటి నుండి ఆయన బాహ్య ప్రపంచంలోకి రాలేదు.

# మోడల్ కాలనీ

(మొదటి పేజీ తరువాయి)

పాటు వాటి నిర్మాణానికి రూ. 22,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వారం వారం లబ్దిదారులకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. వెలుగుమట్లలోని భూదాన్ భూముల్లో కొంత మంది ముఠాగా ఏర్పడి పేదలకు మాయ మాటలు చెప్పి దోపిడీకి పాల్పడ్డారని భట్టి తెలిపారు. వెలుగుమట్ల బాధితుల్లో అర్హులైన వారిని గుర్తించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కొంత మంది ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసినా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 311 మంది లబ్దిదారులకు వెలుగుమట్ల భూదాన్ భూముల్లోనే 75గజాల స్థలం కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరో 101మంది స్థలాలు ఉన్న లబ్దిదారులకు ఐదు లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. మొత్తం 412మందికి లబ్ది చేకూర్చామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పాఠశాల నిర్మాణంతో పాటు విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పేదల నుంచి దోచుకున్న సొమ్మును వసూలు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. తర తమ బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. అర్హులను గుర్తించేందుకు కృషి చేసిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు.



**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : మంత్రి పొంగులేటి**
వెలుగుమట్ల భూదాన్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో స్థలాలు కోల్పోయిన బాధితుల్లో అర్హులైన వారికి మార్చి 15 నాటికి స్థలాలు ఇస్తామని చెప్పి నాలుగు రోజులు ముందే లబ్దిదారులకు స్థలాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదలకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలోనూ వెలుగుమట్లలో ఇండ్లు కూల్చేందుకు ప్రయత్నించిన పాలకులు ఇప్పుడు పేదలకు కల్లబొల్లి మాటలు చెప్పి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.
**స్వేచ్ఛగా జీవించేలా ఏర్పాట్లు : మంత్రి తుమ్మల**
పేదల ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా జీవించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూదాన్ ట్రస్ట్ పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి కొంత మంది ముఠాగా ఏర్పడి పేదలను దోచుకున్నారన్నారు. భూ దాన్ భూముల్లో అర్హులను గుర్తించేందుకు గతంలో అధికార యంత్రాంగం ప్రయత్నించినా అక్కడ ముఠా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రభుత్వానికి సమాంతరంగా రాజ్యాంగాన్ని నడిపారన్నారు. భూదాన్ ట్రస్ట్ బోర్డు రద్దయిందని సిసిఎల్ఎ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెలుగుమట్లలో ఇండ్లను కూల్చివేసిందన్నారు. ఇండ్లు కోల్పోయిన బాధితులను గుర్తించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ తొమ్మిదిన సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇండ్ల గృహ ప్రవేశం చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బాధితుల నుంచి దోచుకున్న నగదు మొత్తాన్ని ప్రభుత్వం వసూలు చేపిస్తామన్నారు. బాధితులు నిర్భయంగా ఫిర్యాదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, ఎంఎల్ఎ రాందాస్ నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24న చలో అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

వైఫల్యానికి నిరసనగా ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమించబోతోందని స్పష్టం చేశారు. తమతో మిత్రధర్మం పాటించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తేల్చుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో రెండు రోజుల పాటు సిపిఐ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఇ.టి.నరసింహా, కార్యదర్శి వర్గ సభ్యులు కళవేన శంకర్, బాల నర్సింహ్మాలతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు రాష్ట్ర సమితి నిర్ణయాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర ఏళ్లు కావొస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం కారణంగా రాష్ట్రంలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరి సమస్యలను పట్టనట్లుగా వ్యవహరిస్తోందని, ఇక మీదట అది చెల్లబోదన్నారు. రైతుబంధుకు సంబంధించిన ఇప్పటికే ఒక దఫా పెండింగ్‌లో ఉండగా, రెండవ దఫా సమయం కూడ మించి పోయిందన్నారు. ప్రభుత్వం అసలు రైతు బంధు వేస్తుందా వేయదా స్పష్టం చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రతి అంశంపై పూర్తి సమాచారం స్పష్టం చేయాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.
**సింగరేణిపై శ్వేత పత్రం విడుదల చేయాలి**
తెలంగాణకు గుండెకాయలాంటి సింగరేణి సంస్థను అసలు ఆసంస్థలో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితినెలకొందని కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల్లో ఉంటే సింగరేణి సంస్థ పాలకులు అనాలోచిత నిర్ణయాలు మీతిమిరిన రాజకీయ జోక్యంతో నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే సింగరేణిపై శేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సింగరేణిని కాపాడుకునేందుకు అధికార యూనియన్ ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు బస్సు యాత్ర చేపట్టనుందని వీటిని సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.
**యుద్ధంపై ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ మౌనం వీడాలి**
అమెరికా యుద్ధ చర్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే మౌనం వీడి, ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని ఖండించాలని కూనంనేని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మన దేశ అంతర్గత విషయాలల్లో పదే పదే జోక్యం చేసుకుంటున్నా 140 కోట్లు దేశ ప్రజలకు ప్రతినిధి అయిన ప్రధాని నరేంద్ర మోదీ మౌనం దాల్చడం దేశ ప్రజలకే సిగ్గుచేటుగా ఉందన్నారు. అమెరికా పట్ల ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్న తీరును చివరికి బిజెపి అభిమానులు సైతం అసహ్యించుకుంటున్నారని అన్నారు.
**పార్టీ ఫిరాయింపులకు సిపిఐ వ్యతిరేకం:**
పార్టీ ఫిరాయింపులకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. దానిని ఏ పార్టీ పోత్సహించినా తప్పేనన్నారు. అసలు పార్టీ ఫిరాయింపుల చట్టంలోనే లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎవరు పార్టీ ఫిరాయించిన తక్షణమే వారి సభ్యత్వం రద్దు అయ్యేలా కఠిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్టీ ఫిరాయింపులకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్ఎలకు సంబందించిన అంశంలో స్పీకర్‌కు ఉన్న విశే షాధికారాలను ప్రశ్నించలేమని, అదే సమయంలో నైతికత అంశం కూడా ఉంటుందన్నారు. ఈ అంశంలో న్యాయస్థానాలు సైతం స్పీకర్ నిర్ణయానికి వదిలివేసిన విషయాన్ని ఈ సందర్భంగా కూనంనేని గుర్తు చేశారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- త్వరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు,అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష




**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించా రు. సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదు గా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్, అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామ గ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో రూ.5,257 కోట్లతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంట నే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈ నెల 31లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లో కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆ యా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదన లు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యు లు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపులకు ‘క్లీన్ చిట్’ ఇవ్వడం.. ప్రజా తీర్పును కాలరాయడమే

కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అవమానం ఎదురవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి పార్టీ ఫిరాయింపుదారులకు అసెంబ్లీ స్పీకర్ ‘క్లీన్ చిట్’ ఇవ్వ డం దురదృష్టకరమని, ఇది ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. నాడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన ఫిరాయింపుల ధోరణినే నేడు కాంగ్రెస్ ప్రభు త్వం కూడా కొనసాగిస్తోందన్నారు. ఈ రెండు పార్టీల ఆలోచనా శైలిలో ఎలాంటి మార్పు లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. ‘బిఆర్‌ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఎంపిగా తనపైనే పోటీ చేసిన దానం నాగేందర్ ఉదంతం సాక్ష్యంగా సరిపోదా?’ అని ఆయన స్పీకర్‌ను ప్రశ్నించారు. సామాన్యులకు కనిపిస్తున్న సాక్ష్యాలు స్పీకర్‌కు ఎందుకు కనిపించడం లేదన్నారు. అధికార దుర్వినియోగంతో వ్యవస్థలను మేనేజ్ చేయవచ్చు కానీ, ప్రజల ఆగ్రహాన్ని మేనేజ్ చేయలేరని కిషన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న వారికి ప్రజాక్షేత్రంలో తగిన శాస్తి తప్పదని ఆయన హెచ్చరించారు.



## డిహెచ్‌పిఎస్ రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలోదళితులపై వివక్ష, హింస ఇప్పటికీ కొనసాగడం గర్హనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో బుధవారం దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పి ఎస్) రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఏప్రిల్ 17, 18 తేదీలలో రెండు రోజుల పాటు వరంగల్‌లో నిర్వహించనున్న ఈ మహాసభల వాల్ పోస్టర్‌ను సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నరసింహా, కార్యదర్శ వర్గ సభ్యులు కలవేనణి శంకర్, ఎం.బాల నరసింహా, వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.దళితులకు విద్య, ఉపాధి, భూమి, సామాజిక భద్రత వంటి రంగాలలో సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కే ఏసురత్నం ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ రాష్ట్ర నాయకులు ఆరుట్ల రాజ్ కుమార్ జేరుపోతుల కుమార్ కే వెంకటస్వామి ,టి .రామకృష్ణ వై.ఉష్రశ్రీ , సంఘీ ఎలేందర్, యకంబరచారి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై నిఘా

**గత నెలలో 124 ప్రొఫైల్స్ రద్దు: సైబర్ క్రైమ్ పోలీసులు**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్రచారాలను అరికట్టడానికి హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు తమ నిరంతర నిఘాలో భాగంగా ఒక ముఖ్యమైన విజయాన్ని సాధించారు. ‘గత నెలలో నిర్వహించిన డిజిటల్ మానిటరింగ్, ఇంటెలిజెన్స్ ఆధారిత ట్రాకింగ్ ద్వారా, వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చురుకుగా పనిచేస్తున్న 124 ప్రొఫైల్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈ ప్రొఫైల్స్ భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని వివిధ ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్లు, వెబ్‌సైట్లను ప్రోత్సహిస్తూ 539 పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్లను నడుపుతున్నాయి. ముఖ్యంగా యువతను ఆకర్షించేలా సులభంగా డబ్బు సంపాదించవచ్చని, ఖచ్చితమైన లాభాలు, బోనస్‌లతో పాటు రిఫరల్ కమిషన్లు వస్తాయని నమ్మించి ప్రలోభపెడుతున్నారు. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాల్లో ప్రజలు పాల్గొనేలా ప్రేరేపిస్తున్న ఈ 124 ప్రొఫైల్స్‌ను గుర్తించి, సంబంధిత సోషల్ మీడియా సంస్థలకు నివేదించడం ద్వారా వాటిని తొలగించడం జరిగింది. ఈ ప్రొఫైల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు, ఆర్థిక మార్గాలను గుర్తించడానికి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. బాధ్యులపై చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి’ అని హైదరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపి లావణ్య నాయక్ జాదవ్ హెచ్చరించారు.




### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం కార్యకలాపాలు నిషేధించబడ్డాయి. ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనడం లేదా వాటిని ప్రోత్సహించడం శిక్షార్హమైన నేరం.
- అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు విదేశీ పరిధుల నుండి భారత్‌లో అక్రమంగా పనిచేస్తున్నాయి. ఇవి అధిక లాభాలు, బోనస్‌ల పేరుతో వినియోగదారులను వలలో వేసుకుంటాయి. దీనివల్ల ఆర్థిక నష్టంతో పాటు వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది.
- సోషల్ మీడియా ద్వారా ఇటువంటి లింక్‌లను ప్రోత్సహించే లేదా షేర్ చేసే వ్యక్తులు కూడా చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారు.
- అనధికారిక ఆన్‌లైన్ బెట్టింగ్ లేదా జూదం ప్లాట్‌ఫారమ్‌లలో నమోదు చేసుకోవద్దు లేదా వాటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు.

సురక్షితమైన సైబర్ వాతావరణాన్ని కొనసాగించడానికి హైదరాబాద్ సైబర్ క్రైమ్ యూనిట్ కట్టుబడి ఉంది. పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.in సందర్శించాలని కోరుతున్నామని సైబర్ క్రైమ్ డిసిపి లావణ్య నాయక్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వెయ్యి ఇండ్లను కూల్చి.. 310 మందికే పట్టాలిస్తారా?

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఖమ్మంలోని వెలుగుమట్లలో వెయ్యి మంది ఇండ్లను కూలగొట్టి, ప్రస్తుతం కేవలం 310 మందికే 75 గజాల చొప్పున పట్టాలు ఇవ్వడం ద్వారా మిగిలిన భూమిని ఎవరు నొక్కుతున్నారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ప్రశ్నించారు. గతంలో 100 గజాల పట్టా ఉన్న వారికి ఇప్పుడు తక్కువ భూమిని ఎలా ఇస్తారన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, నాయకులు ఆర్.ఎస్.ప్రవీన్ కుమార్, విప్ కె.పి. వివేకానంద తదితరులతో కలిసి కెటిఆర్ మాట్లాడుతూ మంత్రుల బినామీల ప్రయోజనాల కోసం వెయ్యి మంది పేదల ఇళ్లను కూలగొట్టడం అత్యంత దారుణమన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూలగొట్టారో, అక్కడే తిరిగి పట్టాలు ఇచ్చి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, ఆస్తి నష్టానికి గానూ ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల తక్షణ నష్ట పరిహారాన్ని చెల్లించాలని కోరారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపైన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. బాధితులకు భోజనం పెడుతున్న బిఆర్‌ఎస్ నాయకులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉప సంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు చెందిన మంత్రుల విల్లాలకు ‘వ్యూ’ అడ్డం వస్తుందనే నెపంతోనే మంత్రుల బినామీలైన వేజెళ్ళ సురేష్, ముల్లా కిషోర్, దామోదర్ రావుల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే విధ్వంసాన్ని సృష్టించారని ఆరోపించారు. ఒక శత్రు దేశం మీద దండయాత్రకు వెళ్లినట్టుగా మూడు వేల మంది పోలీసులతో తెల్లవారుజామున వచ్చి, ఆడబిడ్డలు వేడుకుంటున్నప్పటికీ ఇళ్లను నేలమట్టం చేయడం అమానుషమన్నారు.

### ‘స్పీకర్ తీర్పు’ అత్యంత అప్రజాస్వామికం : కెటిఆర్

పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ ఇచ్చిన తీర్పు అత్యంత అప్రజాస్వామికమని, దారుణమని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. శాసనసభ స్పీకర్ చేతుల్లో ఏమీ లేదని, మొత్తం కాంగ్రెస్ పార్టీనే ఈ ఫిరాయింపుల వ్యవహారాన్ని దగ్గరుండి నడిపించిందని, రాహుల్ గాంధీ ఆడిస్తున్న ఆటలో భాగంగానే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిరాయింపుల సంస్కృతి గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ గాంధీకి,కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. ఫిరాయింపుల అంశంపైన దానం నాగేందర్, కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు నవ్వు వచ్చేలా ఉన్నాయన్నారు. కడియం శ్రీహరి ఎలాంటి పరిస్థితులలో బిఆర్‌ఎస్‌లోకి వచ్చారో, ఆయనకు బిఆర్‌ఎస్ ఇచ్చిన గౌరవం, పదవులు ఏమిటో ఆయనను ఆయనే ఒకసారి ప్రశ్నించుకోవాలని కెటిఆర్ సూచించారు.

## FORMAT C-1

**Declaration about Criminal Cases**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 201l (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

**Name and Address of the Candidate** : **DR. ABHISHEK MANU SINGHVI**
R/o 14, JORBAGH,NEW DELHI - 110003.

**Name of the Political Party** : **INDIAN NATIONAL CONGRESS**

**Name of Election** : **BIENNIAL ELECTIONS TO THE COUNCIL OF STATES (RAJYA SABHA), 2026.**

**Name of Constituency** : **ELECTION TO THE COUNCIL OF STATES FROM TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**

I, **Dr. Abhishek Manu Singhvi**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Additional Chief Judicial Magistrate, (Economic Offence), Jodhpur. | There is no case number as the procedure is that till cognizance is taken by the magistrate, no case number is assigned. | Prosecution complaint filed before court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur moved on 04.01.2021. Since 04.01.2021, no notice has been issued to the undersigned. These details were discovered by the undersigned pursuant to additional affidavit on behalf on CBDT served on undersigned on 07.01.2021 in WP 11176/20 at Delhi High Court. | Complaint is filed under section 276C (1), 277 of Income Tax Act 1961 read with Section 420 of IPC 1860. The IT department filed prosecution complaint for AY 2010-11, 2011-12, 2012-13 on 4.1.21 before the court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur. Wherein the department has pleaded that the undersigned has inflated expenses causing wrongful loss to government and wrongful gain to himself and has willfully attempted to evade tax. |

**(B) Details about cases of conviction for criminal cases**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| -- NOT APPLICABLE -- | | | |

## ఎల్‌పిజి, సిఎన్‌జి సరఫరాలో కొరత

గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులపై తీవ్ర ప్రభావం: టిజిపిడబ్ల్యుయు, ఐఎఫ్‌ఎటి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఎల్‌పిజి, సిఎన్‌జి సరఫరాలో కొరత ఏర్పడిందని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ టిజిపిడబ్ల్యుయు వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్‌బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (ఐఎఫ్ ఎటి)రాష్ట్ర ఉపాధ్యక్షులు అత్తినమొని నాగేష్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వివాదాలు, ఇంధన రవాణా వ్యవస్థలో అంతరాయాల వల్ల రాబోయే 12 రోజుల్లో ప్రధాన నగరాల్లో కూడా సరఫరాలు ప్రభావితం కావచ్చని నివేదికలు సూచిస్తున్నాయన్నారు. ఓలా, ఉబెర్, రాపిడో వంటి యాప్ ఆధారిత ప్లాట్‌ఫాంల ద్వారా ఎల్‌పిజి, సిఎన్‌జి వాహనాలను నడిపే వేలాది మంది డ్రైవర్లు తమ జీవనోపాధి కోసం నిరంతరాయంగా, సరసమైన ధరలో ఇంధనం పొందడంపై ఆధారపడి ఉన్నారనీ, అలాగే స్విగ్గీ, జోమాటో వంటి ప్లాట్‌ఫాంలతో అనుబంధం ఉన్న ఫుడ్ డెలివరీ కార్మికులు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఇంటి ఆధారిత వంటశాలలు ప్రభావితమై ఇబ్బందులు ఎదుర్కోవచ్చని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, పట్టణ కేంద్రాలలో ఎల్‌పిజి, సిఎన్‌జి సరఫరాలో అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## యుద్ధం నెపంతో.. దండుకుంటున్న దళారులు

- పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకున్నా వస్తువుల ధరలను పెంచుతున్న వైనం
- తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఇరాన్,అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య వా రం రోజుల నుంచి జరుగుతున్న యుద్ధాన్ని కొందరు దళారులు ఆయుధంగా చేసుకుని రెండు చేతులా అందిన కాడికి దోచుకుంటున్నారు. దీంతో సామాన్యులు అధిక ధరలు చెల్లించలేక తలలు పట్టుకుంటున్నారు. వారం రోజుల నుంచి యుద్ధం భీకరంగా కొనసాగుతున్నా, తెలంగాణలో పెట్రోల్, డిజిల్‌కు కొరత లేదు. రాష్ట్రంలోని అన్ని పెట్రోల్ బంక్‌లలో తగినంత నిల్వలు వినియోగదారులకు అందుబాటులోనే ఉన్నాయి. వీటి ధరలు కూడా ప్రభుత్వం ఏమాత్రం పెంచలేదు. అయినా కొందరు వ్యాపారులు యుద్ధం నెపంతో దళారుల అవతారం ఎత్తారు. యుద్ధాన్ని కారణంగా చూపుతూ ఆయా వస్తువుల ధరలను అమాంతంగా పెంచేసి అందినకాడికి దండుకుంటున్నారు. హోల్‌సేల్ మార్కెట్ లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు నిన్నటి వరకు కిలో ధర సుమారుగా రూ.150 వరకు ఉంటే ఈ ధర బుధవారం అమాంతంగా రూ.250కి పెంచేశారు. అదేమిటని అడిగితే యుద్ధం కారణమని చెబుతున్నారు. చేసేదేమీలేక రిటైల్ వ్యాపారులు పెంచిన ధరకు కొనుక్కోవాల్సి వస్తుంది. ఇదేకాక సామాన్యులు నిత్యావసర వస్తువులపై కూడా హోల్‌సేల్ వ్యాపారులు ధరలను అమాంతంగా పెంచేశారు. దీంతో ప్రజలు పెంచిన ధరలకే వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాలలో ఉన్న మార్కెట్లలో ప్రతిరోజు వందల కోట్ల రూపాయల క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. నిజానికి మార్కెట్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగలేదు. అయినా నిత్యావసర వస్తువుల ధరలను మాత్రం పెంచేశారు. అయితే నిజానికి వంటగ్యాస్ ప్రభావం మాత్రం కొంతమేరకే ఉంది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంట ర్లు తదితర తినుబండారాల వ్యాపారస్తులు ధరలను పెంచేశారు. అయితే పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా లభించడం, వీటి ధరలు కూడా పెరగకున్నా వీటి ద్వారా సరఫరా అయ్యే వస్తువులపై మాత్రం వ్యాపారులు ధరలను పెంచేశారు. ఇలాంటి వారిపై అధికారులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్యులు వాపోతున్నారు.



## రంజాన్ దావత్- ఏ- ఇఫ్తార్ ఏర్పాట్లు సమీక్షించిన మంత్రి అజారుద్దీన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం మైనారిటీస్ వెల్‌ఫేర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీతో సమావేశం నిర్వహించి, కా ర్యక్రమం విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమం గౌరవప్రదంగా, సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి స్థా యి ఏర్పాట్లు చేయాలని మంత్రి అజారుద్దీన్ అధికారులకు సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీస్ వెల్‌ఫేర్ శాఖ కార్యదర్శి బి. షఫీయుల్లాతో పాటు వివిధ విభాగాల చైర్మన్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ :: డివిజన్-30, జిహెచ్‌ఎంసి.**

NIT No. 74 : NIT No.74/E.E.30/GHMC/2025-26 తేది: 10.03.2026

**పని పేరు:** జిహెచ్‌ఎంసి, కెజెడ్, డివిజన్-30 క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, **అంచనా విలువ:** రూ.49.43 లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** *బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:* 11.03.2026న ఉ.11.00గం.ల నుండి మరియు *బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:* 16.03.2026న ఉ.11.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-30, జిహెచ్‌ఎంసి 5వ అంతస్తు అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-30, జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 16837-PP/CL/ADVT/1/2025-26, Date: 11-03-2026

తెలంగాణ ప్రభుత్వం
**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**
పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ - 509 125

| క్ర.సం. | టెండర్ నెం మరియు తేదీ | పని పేరు | పని విలువ రూ.లక్షల్లో |
|---|---|---|---|
| 1 | 47/SE/IC/Gdl/2025-26, తేది: 10.03.2026 | జోగులాంబ గద్వాల జిల్లాలోని జేఎన్‌ఎస్‌ఐఎస్ - గూడెం దొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రైట్ మెయిన్ కాలువపై కిమీ 33.000 వద్ద సింగిల్ లేన్ రోడ్ బ్రిడ్జి నిర్మాణం (ప్యాకేజ్ నం. 99B) కు సంబంధించినది. | 29.84 |

**టెండర్ డాక్యుమెంట్ లభించు తేది:-** 16.03.2026 ఉదయం 11:00 గంటల నుండి 30.03.2026 మధ్యాహ్నం 03:00 గంటల వరకు, **టెండర్ స్వీకరించు తేది:-** 16.03.2026 ఉదయం 11:00 గంటల నుండి 30.03.2026 మధ్యాహ్నం 05:00 గంటల వరకు. **గమనిక:-** ఈ పని అనేది (Vaddera & Sagara Society) వర్గానికి కేటాయించబడినది. **సంబధిత పర్యవేక్షక ఇంజనీర్ వారి చిరునామా :** పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ మిగతా వివరములకు తెలంగాణ రాష్ట్ర 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ 'https://tender.telangana.gov.in// నందు చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ - 509 125.

DIPR R.O. No. : 16819-PP/CL/ADVT/1/2025-26, Date: 11-03-2026

## విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి



ప్రజాపక్షం/చివ్వెంల : విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వట్టి కాంపాడ్‌లో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వీరబోయిన సైదులు (32) రైతు తన పొలాల్లోని విద్యుత్ సరఫరా సరిగా ఉందో లేదో చూసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్ళగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు

నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి వాటిని అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలకు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు మరింత పెంచాలని సూచిస్తూ, నేరాల గుర్తింపు మరియు విచారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. అలాగే దొంగతనాల నివారణకు పగలురాత్రి పెట్రోలింగ్ పెంచి రౌడీషీటర్లపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రమేష్,డిఎస్‌పిలు శివరాం రెడ్డి, రాజశేఖర రాజు,శ్రీనివాసరావు, రవి,లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్‌ఐలుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయండి

యాదగిరిగుట్టలో వైద్య కళాశాల పనుల పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణానికి కేటాయించిన భూమిని పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లు ఏమిటి? అనే విషయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. భవనంలో విద్యార్థులకు, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని రకాల వసతులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా, నిర్ణీత గడువులోగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వైద్య కళాశాల అందుబాటులోకి వస్తే వైద్య విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువవుతాయి. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం డిఈ, స్థానిక తహశీల్దార్ ,ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరులో ఐదు ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతుండడం వెనుక కొంత మంది రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై అప్పుడప్పుడు పోలీసులు దాడులు నిర్వహించి ట్రాక్టర్లు పట్టుకున్నప్పటికీ, కొద్ది రోజులకే మళ్లీ అదే వాహనాలు రోడ్లపై కనిపిస్తున్నాయని స్థానికులు గుసగుసలాడుతున్నారు. అక్రమ ఇసుక పై దాడులు కేవలం నామ మాత్రమేనా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఆలేరు ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాలో వినియోగిస్తున్న కొన్ని ట్రాక్టర్లకు నంబర్లు లేకపోవడం, ఫిట్నెస్ సరిగా లేకపోవడం, అవసరమైన వా హన పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలు ఉన్నప్పటికీ వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నా యి. ఈ పరిస్థితుల్లో అక్రమ ఇసుక రవాణాపై అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం , ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమ ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/నూతనకల్ : గ్రామాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. బుధవారం మండలంలోని అలుగునూరు గ్రామంలో రూ.3 కోట్ల 18లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. మాచినపల్లి గ్రామంలో ఎంజిఎన్‌ఆర్ఈజిఎస్ రూ.10లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం శంకుస్థాపన చేసి కొత్తతండలో ఎంజిఎన్‌ఆర్ఈజిఎస్ రూ.20లక్షలతో గ్రామ పంచాయితీ భవన నిర్మాణం శంకుస్థాపన చేశారు. ఎర్రపహాడ్, దిర్శనపెల్లి గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం లింగంపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచులు కృష్ణానాయక్, కోటేష్, శ్రీను, లింగన్న, నాగలక్ష్మి, రామసహాయం, మమత అనూతప్ రెడ్డి, దీప్తి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చందనపల్లి చుట్టూ చెత్త డంపింగ్





ప్రజల ఊపిరి ఆడక ప్రాణాలు తీస్తున్న దట్టమైన పొగ

భరించలేని దుర్గంధం..ఐదు గ్రామాల ప్రజలకు శాపంగా మారిన చెత్త డంపింగ్

రోజూ 130 టన్నుల కొద్దీ చెత్త.. ఉదయ సముద్రం తాగునీటికి ముప్పు...వెంటనే యార్డ్ తరలించాలని ప్రజల డిమాండ్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు శాపంగా మారింది. ప్రతిరోజు పట్టణంలోని 48 డివిజన్ల నుంచి సుమారు 130 మెట్రిక్ టన్నుల చెత్తను ఇక్కడ పడేస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న భరించలేని దుర్గంధం,చెత్తను తగలబెట్టడంతో ఏర్పడుతున్న దట్టమైన పొగ కారణంగా ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో చెత్తకు నిప్పు పెట్టడంతో చందనపల్లి, ఖాజీరామారం, శేషమ్మగూడెం,పెద్ద సూరారం, చిన్న సూరారం, అల్లిగూడెం, పజ్జూరు గ్రామాలపై పొగ కమ్మేస్తోంది. దీంతో ప్రజలు ఊపిరి తీసుకోవడానికే ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు.డంపింగ్ యార్డ్‌లో చెత్తతో పాటు కుళ్లిన మాంసపు కళేబరాలను కూడా పడేయడంతో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ముప్పుగా మారుతున్నాయి. గతంలో చందనపల్లి గ్రామానికి చెందిన దాసరి ముత్తమ్మపై కుక్కలు దాడి చేయడంతో ఆమెకు రేబీస్ సోకి మృతిచెందిన ఘటన గ్రామస్తులను ఇప్పటికీ కలచివేస్తోందని పేర్కొన్నారు.ఇంకా డంపింగ్ యార్డ్‌లోని చెత్త గాలికి ఎగిరి పక్కనే ఉన్న ఉదయ సముద్రం తాగునీటి ప్రాజెక్టులో పడుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు దాదాపు 660 గ్రామాలకు సరఫరా అవుతుండటంతో అది కలుషితమవుతుందనే భయం ప్రజల్లో నెలకొంది. ఎన్నికల సమయంలో డంపింగ్ యార్డ్‌ను తొలగిస్తామని హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు తీస్తున్న చెత్త డంపింగ్**
**దాసరి సుదర్శన్**



చందనపల్లి గ్రామ శివారులోని చెత్త డంపింగ్ యార్డ్ కారణంగా తమ కుటుంబం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొందని స్థానికుడు దాసరి సుదర్శన్ తెలిపారు. కుళ్లిన మాంసపు కళేబరాల వాసనకు కుక్కలు గుంపులుగా తిరుగుతూ తమ తల్లిపై దాడి చేయడంతో ఆమెకు రేబీస్ సోకి మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న ఈడంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించాలని కోరారు.

**దట్టమైన పొగతో శ్వాసకోశ వ్యాధులు**
**సురిగి రమేష్ గౌడ్**



డంపింగ్ యార్డ్‌లో చెత్తకు మున్సిపల్ సిబ్బంది నిప్పు పెట్టడంతో భారీగా మంటలు ఎగసి దట్టమైన పొగ వ్యాపిస్తోందని సామాజిక కార్యకర్త సురిగి రమేష్ గౌడ్ తెలిపారు.ఆ పొగ చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించి ప్రజలు ఊపిరి తీసుకోవడానికే ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్‌ను జనసంచారం లేని ప్రాంతానికి తరలించాలని కోరారు.

**డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి**
**పబ్బు వీరస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు**



ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్న చెత్త డంపింగ్ యార్డ్‌ను ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు తొలగిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పబ్బు వీరస్వామి ఆరోపిస్తున్నారు. డంపింగ్ కారణంగా దుర్గంధం, దోమల సమస్యతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పక్కనే ఉన్న ఉదయ సముద్రం త్రాగునీరు కూడా కలుషితమవుతోందని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల నివాసాలకు సమీపంలో ఉన్న ఈ చెత్త డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





## వార్డులో ప్రతీ సమస్యనూ పరిష్కరిస్తాం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ సంద్రపాటి విజయ్ కుమార్‌తో కలిసి ఆయన వార్డులో పర్యటించారు. ఎన్నో ఏళ్ల నుండి డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని దానికి శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. కాలువలు శుభ్రం చేయించాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎక్కడా అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం, అమ్మకాలపై దాడులు, తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డిఈ సత్యరావు, యర్కచర్ల శివకుమార్ పాల్గొన్నారు.

## సురక్షిత మంచినీరే ముఖ్యం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడం ముఖ్యమైనవి జిల్లా పరిషత్ సీఈవో శోభ రాణి అన్నారు. ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం ఆమె జలాల్పురం గ్రామంలో మంచి నీటి ట్యాంకుల పరిశీలన చేశారు. గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించాలంటే మంచినీటి ట్యాంకుల పారిశుద్ధంతోపాటు వాటి నిర్వహణ సరిగా చేయాలని సూచించారు. సర్పంచ్ శాపాక లింగస్వామి, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ నరేష్ ఆమెతోపాటు పాల్గొన్నారు.



## 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

సూర్యాపేట జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి, ప్రభుత్వ పథకాల అమలుకు కీలకమైనందున అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో జనాభా గణన 2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లులు, వెబ్‌పోర్టల్‌ను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. అనంతరం శిక్షణ నిర్వాహకులు, సిపిఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్‌డిఓలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆయన బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని అటెండన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో ఎంతమంది వైద్య సిబ్బంది పని చేస్తున్నారని, ఇంకా ఏమైనా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజు ఓపికి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, వాళ్ళకి ఏమైనా టెస్టులు అవసర మైతే ఇక్కడ ల్యాబ్‌లో చేస్తున్నారా, బయ టకు పంపిస్తున్నారా అని తెలుసుకున్నారు. ల్యాబ్‌లో రెగ్యులర్‌గా ఏఏ టెస్టులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్‌లకి సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా, ఉంటే పేషెంట్లకి ఏఏ మెడిసిన్స్ ఇస్తున్నారని, మందుల స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లడుతూ, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని పేషెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి చెకప్ కోసం వచ్చిన గర్భిణి స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్‌గా వచ్చి చెకప్ చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టితేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

మోటకొండూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మండల తహసిల్దార్ కార్యాలయ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులతో మాట్లడారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహ సిల్దార్ రాజేంద్ర ప్రసాద్, యంపిడిఓ ఇందిర, వైద్యాధికారి డాక్టర్ విజయ్ తహసిల్దార్, వైద్య, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మని మార్పిడీలో జాగ్రత్తలు

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా

ప్రజాపక్షం/మునగాల: యువత అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నర్సింహా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రగణ ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండలంలోని ఆకుపాముల గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సులో ఎస్‌పి పాల్గొని మాట్లాడారు. నేర రహిత సమాజ నిర్మాణం పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని, అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకుని సైబర్ నేరాల్లో చిక్కవద్దని హెచ్చరించారు. డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలమంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ విలాసకవి రమేష్‌రాజు, సైబర్ సెక్యూరిటి సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్‌స్ఫెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడటౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య పాల్గొన్నారు.







## అధైర్య పడాల్సిన అవసరం లేదు వచ్చేది బిఆర్‌ఎస్ సర్కారే

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి

ప్రజాపక్షం/దేవరకొండ: బిఆర్‌ఎస్ శ్రేణులు అధైర్య పడాల్సిన అవసరం లేదని వచ్చేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, సూర్యపేట ఎంఎల్‌ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో జరిగిన బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో చందంపేట మాజీ ఎంపిపి ముత్యాల సర్వయ్య కాంగ్రెస్ పార్టీని వీడి వందలాది మంది కార్యకర్తలతో బిఆర్‌ఎస్‌లో చేరారు. సర్వయ్య తోపాటు చేరిన వారందరికి గులాబీ కండువా లను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పరిపాలన చేస్తోందని, రైతులకు రైతు బంధు వెయ్యకుండా మోసం చేసిందన్నారు. నల్గొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బట్టబయలైందన్నారు. అనంతరం దేవరకొండ మున్సిపాలిటీలో గెలుపొందిన కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు రమేష్‌నాయక్, బిల్యానాయక్, కిషన్‌నాయక్, టివిఎన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, ప్రవీణ్‌రెడ్డి, నీలా రవికుమార్, బొడ్డు గోపాల్, వెంకటరెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

## అన్నింటికీ ప్రామాణికం జనాభానే

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





ప్రజాపక్షం/నల్లగొండ :జనాభా ఒక దేశ అభివృద్ధికి ప్రామాణికమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2027 జన గణనపై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణ కై ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు,హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు.జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు. 2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలోని తిప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని, ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెన్సస్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మినీ జాబ్ మేళా

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల13న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము, ఐటిఐ క్యాంపస్‌లో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ గారు తెలిపారు.ఇట్టి జాబ్ మేళాలో ఎంపిక కాబడిన వారు నల్లగొండ,హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయవలసి వుంటుంది,వారికి నెల జీతం నెలకు రూ.10వేలునుండి 25వేలువరకు ఉంటుంది.ఇట్టి ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి,ఐటిఐ నుండి ఏదైనా డిగ్రీ చదివిన 1830 సం,ల వయసు గల వారు అర్హులు.ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయో డేటా తీసుకోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయముకు హాజరు కావలన్నారు. మరిన్ని వివరాలకు 7893420435 సంప్రదించాలని తెలిపారు.

## 13 ఏళ్ల కోమాలో.. కారుణ్య మరణానికి సుప్రీం ఓకె



**న్యూఢిల్లీ :** కారుణ్య మరణం అంశంపై సుప్రీం కోర్టు మొదటిసారిగా సంచలన తీర్పును వెలువరించింది. 13 ఏళ్లుగా కోమాలో ఉంటూ జీవచ్ఛవంలా ఉన్న ఓ వ్యక్తికి కారణ్య మరణానికి అనుమతి ఇచ్చింది. అతడికి వెంటిలేటర్‌ను తొలగించేందుకు అంగీకరించింది. తన కుమారుడికి కారుణ్య మరణాన్ని ప్రసాదించాలంటూ ఆ వ్యక్తి తల్లి దండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం ఈమేరకు తీర్పును వెలువరించింది. గౌరవంగా మరణించే హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ కేసు తీర్పును తొలిసారిగా అమలు చేస్తున్నట్లు జస్టిస్ జెబి పార్దీవాలా, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.

**13 ఏళ్లుగా కోమాలో...** ఢిల్లీకి చెందిన హరీశ్ రాణా గత 13 సంవత్సరాలుగా కోమాలోనే ఉన్నాడు. 2013 ఆగస్టు 20న చండీగఢ్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. తన వసతి గృహ భవనం నాలుగో అంతస్తు నుంచి కిందకు పడిపోవడంతో తలకు తీవ్రంగా గాయమైంది. ఎన్ని ఆస్పత్రుల్లో చికిత్స అందించినా ఉపయోగం లేకుండా పోయింది. అతడి శరీరంలో ఎలాంటి మార్పు కన్పించలేదు. ఇక అప్పటి నుంచి హరిశ్ జీవచ్ఛంలా పూర్తిగా మంచానికే పరిమితయ్యాడు. ఇంట్లోనే ఉంటి హరీశ్‌ను చూసుకుంటున్నారు. శస్త్రచికిత్స ద్వారా అమర్చిన పిఇజి ట్యూబ్ ద్వారా క్లినికల్‌గా అందించే పోషకాహారం ద్వారా మాత్రమే జీవిస్తున్నాడు. ఈ నేపథ్యంలో హరీశ్ చికిత్స కోసం ఆర్థికంగా, మానసికంగా అతడి తల్లిదండ్రులు కుంగిపోయారు. హరీశ్‌కు కారుణ్య మరణానికి అనుమతించాలంటూ 2024లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఆ తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లినా నిరాశే ఎదురైంది. తాజాగా హరీశ్ కోలుకునే అవకాశం లేదని ఎయిమ్స్ వైద్య బృందం నివేదిక ఇవ్వడంతో అతడి తల్లిందద్రులు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**కుటుంబ సభ్యులతో న్యాయమూర్తులు భేటీ**

మెడికల్ రిపోర్ట్‌లను పరిశీలించిన సుప్రీంకోర్టు హరీశ్ కేసును విచారించేందుకు అంగీకరించింది. ఈ ఏడాది జనవరి 13న న్యాయమూర్తులు, హరీశ్ తల్లిదండ్రులను వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అప్పుడు మర్యాదపూర్వక చావును ప్రసాదించాలని కోరారు. ఈ కేసులో ప్రాణాధార వైద్య చికిత్సను ఉపసంహరించే విషయాన్ని మాత్రం తాము పరిశీలిస్తామంటూ తీర్పును రిజర్వు చేసింది. తాజాగా హరీశ్‌కు కారుణ్య మరణానికి అనుమతిస్తూ జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా హరీశ్ కుటుంబాన్ని ప్రత్యేకంగా ప్రశంసించింది. తల్లిదండ్రులు, సోదరులు హరీశ్ ఎప్పుడూ ఒంటరిగా వదిలిపెట్టలేదని, అపారమైన ప్రేమ, సహనంతో చూసుకున్నారని తెలిపింది. జీవితం, ప్రేమ, నష్టం ఇలా వీటన్నింటిని పక్కనపెడితే, వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని వ్యాఖ్యలు చేసింది.

**కారుణ్య మరణం కోసం మార్గదర్శకాలు**

2011లో తొలిసారిగా సుప్రీంకోర్టు కారుణ్య మరణం అంశంపై విచారణ జరిపించింది. అప్పుడే దీనిని చట్టబద్ధంగా గుర్తిస్తూ పలు మార్గదర్శకాలు రూపొందించింది. కారుణ్య మరణం కోరే వ్యక్తికి నేరుగా ప్రాణం పోయేవిధంగా సూది మందులు, ఔషధాలు ఇవ్వకుండా చికిత్సను నిలిపివేసి సహజ మరణం ప్రసాదించాలి పేర్కొంది. అందుకు బాధిత వ్యక్తి తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి లేదా దగ్గరి బంధువుల అనుమతి తప్పనిసరి అని తెలిపింది. వారెవరూ లేకపోతే నెక్ట్ ఫ్రెండ్ అనమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పింది. ఆ తర్వాత 2018లో సుప్రీంకోర్టులో మరోసారి కారుణ్య మరణం అంశంపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా గౌరవప్రదంగా మరణించడం అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఈ కారుణ్య మరణాన్ని అధికారికంగా చట్టబద్ధం చేసింది. ఈ మార్గదర్శకాలకు అనుగణంగానే హరీశ్ రాణా కేసులో సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

**కొడుకు మరణాన్ని ఏ తల్లిదండ్రులు కోరుకుంటారు?**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హరీశ్ రాణా తండ్రి అశోక్ రాణా కీలక కామెంట్స్ చేశారు. ఏ తల్లిదండ్రులు కూడా తమ బిడ్డ మరణాన్ని కోరుకోరని హరీష్ తండ్రి అశోక్ రాణా కన్నీరు పెట్టుకున్నారు. ఓ జాతీయ మీడియాతో అశోక్ రాణా మాట్లాడుతూ..'మా బిడ్డ విషయంలో మేము కోరుకున్నది సాధించాము. నా బిడ్డకు కారుణ్య మరణానికి అనుమతించాలని నేను కొన్ని సంవత్సరాలుగా పోరాడాను. మా లాంటి పరిస్థితి ఎదుర్కొంటున్న కొందరు తల్లిదండ్రులు కూడా తమ కొడుకు కోసం ఈ తీర్పును కోరుకుంటున్నారు?. హరీశ్ లాంటి స్థితిలో ఎంత మంది ఉన్నారో మాకు తెలియదు. సుప్రీంకోర్టు తీర్పు వారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. మా బిడ్డ కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు వెళ్లాము. చివరకు ఇవాళ మేము విజయం సాధించాము' అంటూ ఆయన కన్నీరు పెట్టుకున్నారు.

## గ్యాస్ కొరతపై మోదీ సర్కార్ అబద్ధాలాడుతోంది

కొరత లేనప్పుడు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయాలని ఏజెన్సీలకు ఎందుకు ఆదేశాలిచ్చారని కాంగ్రెస్ మండిపాటు

పార్లమెంట్ ఆవరణలో నిరసన ప్రదర్శన




**న్యూఢిల్లీ :** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నెలకొన్న గ్యాస్ కొరత విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. గ్యాస్ కొరత గురించి వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కార్ అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. కొరత లేనప్పుడు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయాలని ఏజెన్సీలకు ఆదేశాలు ఎందుకిచ్చారని ప్రశ్నలు గుప్పించారు. అలాగే, పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపిలు ఆందోళన చేపట్టారు. ప్రధాన మంత్రి రాజీపడ్డారంటూ రాసిన ఫ్లెక్సీలను పట్టుకుని పార్లమెంట్ ద్వారం వద్ద నివాదాలు చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల పర్యవసానాలు, ఎల్‌పిజి కొరతపై చర్చించాలంటూ డిమాండ్ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్ సహా ఇతర ఎంపిలు పాల్గొన్నారు.

**రోజురోజుకూ పరిస్థితి దిగజారుతోంది: కెసి వేణుగోపాల్**

గ్యాస్ కొరత వల్ల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ పేర్కొన్నారు. కానీ భారత ప్రభుత్వం ప్రజలకు పూర్తిగా అబద్ధాలు చెబుతోందని ఫైర్ అయ్యారు. వాణిజ్య సిలిండర్లను సరఫరా చేయవద్దని గ్యాస్ ఏజెన్సీలను కేంద్రం ఆదేశించినట్లు ఆయన చెప్పారు. అలాగే, విమాన ప్రయాణ ఛార్జీలపై నియంత్రణ ఉండాలని తాము పదే పేదే చెబుతున్నామని కానీ కేంద్రం పట్టించుకోవడం లేదని మరో ఎంపి జెబి మాథర్ అన్నారు. దేశంలో ఎల్‌పిజి సంక్షోభం ఏర్పడుతుందని కేంద్రం ఆలోచించలేదా? దీనివల్ల హోటల్ పరిశ్రమ దెబ్బతింటుందని తెలిదా? అయినా బిజెపి ఎన్నికల రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపించారు. 'అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 120 డాలర్లకు చేరింది. మంగళవారం తిరిగి బ్యారెల్ ధర 90 డాలర్లకు తగ్గింది. మొత్తంగా ముడి చమురు ధరలో చెప్పుకోదగ్గ పెరుగుదలేమీ లేదు. పైగా, ప్రస్తుతం సరఫరా అవుతున్న ముడి చమురు లేదా పెట్రోలియం ఉత్పత్తుల కోసం కనీసం 45 నుంచి 60రోజుల ముందే ఒప్పందాలు జరుగుతాయి. ఆ సమయంలో ధరలు చాలా తక్కువగా ఉండేవి. అయినా, విమాన యాన సంస్థలు అదనపు రుసుము విధించడం, అలాగే 'ఎస్మా' ప్రయోగం ద్వారా ప్రభుత్వం సరఫరాపై ఆంక్షలు విధించడం కాస్త మితిమీరినవిగా కనిపిస్తున్నాయి. అందుకే, ఈ విషయంపై సభలో సమగ్రమైన చర్చ జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము' అని కాంగ్రెస్ ఎంపి మనీశ్ తివారీ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చించాలని మరో కాంగ్రెస్ ఎంపి సుఖ్‌దేవ్ భగత్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తన విధులను నిర్వర్తించకుండా పారిపోతుందంటూ విమర్శించారు. 'దిగుమతులను తగ్గిస్తామని 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కానీ ఇప్పటికీ ఇతర దేశాలపైనే ఆధారపడుతున్నాం. తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరగాలి. ఇప్పటికే యుద్ధం ప్రభావం మనకు స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం విధులను నిర్వర్తించకుండా పారిపోతుంది' అని కాంగ్రెస్ ఎంపి సుఖ్‌దేవ్ భగత్ ఆరోపించారు. 'చాలా రోజుల క్రితం బుక్ చేసిన గృహ గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం లేదని ఇప్పుడు చాలా మంది ఫిర్యాదు చేస్తున్నారు. దాదాపు తమిళనాడులోని అన్ని హోటళ్లు, టీ దుకాణాలు, చిన్న షాపులు కూడా మూసివేస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోందని తెలిసినా ఎలాంటి ముందస్తు ప్రణాళికలు, జాగ్రత్తలు తీసుకోలేదు. ఖమేనీ మరణం పట్ల సంతాపం ప్రకటనను కూడా మనం చాలా రోజుల పాటు పట్టించుకోలేదు. ప్రస్తుం కేవలం చైనా నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ వద్ద ఎటువంటి ప్రణాళికా లేదు' అని మరో ఎంపి జ్యోతిమణి మండిపడ్డారు.

**కేంద్రం ఇచ్చిన హామీలు తప్పని నిరూపితమయ్యాయి : సంజయ్ రౌత్**

మరోవైపు గ్యాస్ కొరతపై కేంద్రంపై శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎంపి సంజయ్ రౌత్ విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పని నిరూపితమయ్యాయని విమర్శించారు. ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన రౌత్, గ్యాస్ కొరతతో దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు, వాణిజ్య సముదాయాలను మూసివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య తలెత్తిన వివాదంతో మన దేశంలో సమస్యలు తలెత్తాయి. ప్రస్తుతం దేశంలో గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. ఈ ఘర్షణ ప్రారంభమైన సమయంలో మోదీ ప్రభుత్వం దీని ప్రభావం భారత్‌పై ఉండదని అన్నారు. ధరల పెరుగుదల ఉండదని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ప్రధాని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన హామీలు విఫలమయ్యాయి. ముంబయితో పాటు ఇతర నగరాల్లోని అనేక రెస్టారెంట్లును మూసివేస్తున్నారు.' అని సంజయ్ రౌత్ అన్నారు.

## బిట్ కాయిన్ కరెన్సీ కుంభకోణం కీలక నిందితుడు అరెస్ట్

ముంబయి విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సిబిఐ అధికారులు

**న్యూఢిల్లీ :** రూ.20,000 కోట్ల విలువైన గెయిన్ బిట్ కాయిన్ కరెన్సీ కుంభకోణం కేసులో ప్రధాన నిందితులలో ఒకరైన డార్విన్ ల్యాబ్స్ సహవ్యవస్థాపకుడు ఆయుష్ వర్ష్నిని సిబిఐ అరెస్ట్ చేసింది. బుధవారం ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. సిబిఐ వర్ష్నిపై ఒక లుక్ అవుట్ నోటీసు జారీ చేసింది. సోమవారం అతను దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించడంతో సిబిఐ అధికారులు అప్రమత్తమయ్యారు. ఫలితంగా ముంబయి విమానాశ్రయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం వర్ష్నిని అధికారికంగా అరెస్ట్ చేశారు. సిబిఐ వెల్లడించిన ప్రకారం.. డార్విన్ ల్యాబ్స్ డిజిటల్ మౌలిక సదుపాయాలను రూపొందించి అభివృద్ధి చేసింది. ఇది మోసపూరి త సంస్థ గెయిన్ బిట్ కాయిన్ కార్యాచరణకు వెన్నెముకగా నిలిచింది.దర్యాప్తులో డార్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సహ వ్యవస్థాపకులు వర్ష్ని, సాహిల్ బాగ్లా, నికుంజ్ జైన్ ఎంసిఎపి అని పిలువబడే క్రిప్టో కరెన్సీ టోకెన్, దాని అనుబంధ ఇఆర్‌సి20 స్మార్ట్ కాంట్రాక్ట్ రూపకల్పన, అభివృద్ధి, విస్తరణలో పాల్గొన్నట్లు సిబిఐ గుర్తించింది. సిబిఐ ఒక ప్రకటనలో వెల్లడించిన ప్రకారం డార్విన్ ల్యాబ్స్ ప్రధాన సైట్ www.gainbitcoin.comతో సహా వెబ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరిగిన క్రిప్టో కరెన్సీ పోంజీ స్కామ్‌కు ఆధారమైన సాంకేతిక నిర్మాణాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించిందని ఆరోపించింది. దీనికి ప్రధాన సూత్రధారులు అమిత్ భరద్వాజ్ (ఆయన మరణించాడు), ఆయన సోదరుడు అజయ్ భరద్వాజ్ అనే ఆరోపణలు ఉన్నాయని అధికారులు చెప్పారు. కంపెనీ బిట్ కాయిన్ మైనింగ్ పూల్ ప్లాట్‌ఫామ్ GBMiners.Com బిట్ కాయిన్ చెల్లింపు గేట్‌వే. కాయిన్ బ్యాంక్ బిట్ కాయిన్ వాలెట్ పెట్టుబడిదారులతో ఇంటర్‌ఫేస్ చేయడానికి ఉపయోగించే గెయిన్ బిట్ కాయిన్ వెబ్‌సైట్ వంటి అనేక కీలక భాగాలను అభివృద్ధి చేసింది.

## బిజెపి వినాశకర విధానాలకు మూల్యం చెల్లిస్తున్న గ్రామీణ భారతదేశం

ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని రాజ్యసభలో సందోష్‌కుమార్ డిమాండ్



**న్యూఢిల్లీ:** దేశంలో కార్మికులు,కర్షకుల గ్రామీణ జీవనోపాధి సంరక్షణకు వీలుగా వ్యవసాయ–గ్రామీణ రంగాలకు ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని రాజ్యసభలో సిపిఐ పక్ష నాయకుడు పి.సందోష్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పనితీరుపై రాజ్యసభలో బుధవారం జరిగిన చర్చలో సందోష్ కుమార్ పాల్గొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, విదేశాంగ విధానాల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకరమైన పద్ధతులను ఆయన తన ప్రసంగంలో నిశితంగా విమర్శించారు. ఈ విధానాలను వినాశకర పద్ధతుల్లో అనుసరించడంవల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపై పడే తీవ్ర పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ఏ విధంగా బలహీన పరచిందో వివరిస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఒకప్పుడు గ్రామీణ జీవనోపాధికి వెన్నుముకగా నిలిచి సేవలు అందించిన, దార్శనిక దృక్పథంతో హక్కులను కాపాడేందుకు ఉద్దేశించిన ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కార్యక్రమాన్ని ఒక పథకం ప్రకారం కేంద్రం నీరుగార్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజల జీవనోపాధికి దన్నుగా నిలిచి కాపాడటానికి బదులుగా వారికి లభించే ప్రయోజనాలన్నింటినీ తుడిచిపెట్టేందుకే విబి–జి రామ్ జీ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. గ్రామీణ రోజ్‌గార్, అర్థవంతమైన ఒక హక్కుల హామీనీ గ్రామీణ కార్మికులకు, వారి జీవనోపాధికి అనివార్యంగా లేకుండా చేసేందుకే కొత్త పథకం తెచ్చారని విమర్శించారు. రాష్ట్రాలకు ఎంజిఎన్‌ఆర్‌జిఎ పథకం కింద ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయకుండా కేంద్రం తీవ్ర జాప్యం చేస్తోందని, ఉద్దేశ్యపూర్వకంగా మొండి పట్టుదలతో ఆలస్యం చేస్తోందని విమర్శించారు. చివరకు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్న మంత్రులు కూడా ఈ వాస్తవాన్ని ఇప్పుడు అంగీకరిస్తున్నారని సందోష్ కుమార్ విమర్శించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన (గ్రామీణ్) వంటి పథకాలకు కూడా ఇదే గతి పట్టిందని, నిధుల గ్రహణంతో ఈ పథకాలు జాప్యమవుతున్నాయని విమర్శించారు. పిఎంజిఎస్‌ఐ పథకం కింద గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేసేందుకు కేటాయింపులను పెంచలేదని, ఒకవైపు నిర్మాణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నా కూడా ఈ కేటాయింపులు పెంచాలనే ఆలోచన రాలేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంఘర్షణల ప్రభావం ఇప్పటికే దేశంలో రైతులను తాకిందని, వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.3,200 కోట్లు విలువైన బాసుమతీ బియ్యం ఎగుమతులు స్తంభించిపోయాయని, వేలాది టన్నుల ద్రాక్షపళ్ళ ఎగుమతులు ఓడరేవుల్లోనే కదలకుండా ఆగిపోయాయనీ, గల్ఫ్ దేశాల మార్కెట్‌లకు ఎగుమతి చేసేందుకు ఉద్దేశించిన దాదాపు 80 లక్షల గ్రుడ్లు ఓడరేవుల్లోనే ఉండిపోయాయని, వేలాది టన్నుల అరటిపండ్లు, ఉల్లిపాయలు కూడా నౌకల్లోకి వెళ్ళకుండా ఆగిపోయాయనీ, ఇవన్నీ దేశీయ మార్కెట్‌లోకి ప్రవాహంలాగా వస్తుంటే మార్కెట్‌లో ధరలు పడిపోతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానపరమైన వైఫల్యాలేనన్నారు.

'బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానపరమైన వైఫల్యాల కారణంగా గ్రామీణ భారతదేశం మూల్యం చెల్లిస్తోంది' అని సందోష్ కుమార్ విమర్శించారు. ఈ విధాన వైఫల్యాలు దేశంలో ఉపాధి హామీని బలహీనపరుస్తున్నాయని, అభివృద్ధికి కేటాయించాల్సిన నిధుల కేటాయింపులు జరగకుండా జాప్యం జరుగుతోందని, మౌలిక ప్రాతిపదిక సౌకర్యాల నిర్మాణాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఈ వైఫల్యాలవల్ల దేశంలో రైతులు అవాంఛనీయమైన వాణిజ్య పోటీ బారిపడుతున్నారని, ఈ పోటీ దేశంలో వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలలో లీగల్ స్టడీస్ కర్రిక్యులమ్ ఖరారుకు... వారం లోపు డొమైన్ నిపుణుల కమిటీ ఏర్పాటు

కేంద్రానికి 'సుప్రీంకోర్టు' ఆదేశం

**న్యూఢిల్లీ :** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) పాఠ్యపుస్తకాలలో న్యాయ అధ్యయనాలకు సంబంధించిన పాఠ్యాంశాల (కర్రిక్యులమ్)ను ఖరారు చేసేందుకు వారం రోజుల్లోపు ఒక డొమైన్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని బుధవారం సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవ్యవస్థ సంస్థాగత పనితీరుపై ఆరోగ్యకరమైన, నిష్పాక్షికమైన విమర్శలను నిరోధించడానికి ఈ విషయంలో తన ఆదేశాలు ఉద్దేశించబడలేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థలోని అవినీతిపై 'అభ్యంతరకరమైన' విషయాలను కలిగిఉన్న ఎన్‌సిఇఆర్‌టి 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంపై సమోటో కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రొఫెసర్ మైఖేల్ డానినో అధ్యక్షతన పాఠ్యపుస్తక అభివృద్ధి బృందం ఈ అధ్యాయాన్ని రూపొందించిందని పేర్కొంది. వివాదాస్పద అధ్యాయాన్ని రూపొందించిన ముగ్గురు నిపుణులను వెంటనే విడదీయాలని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, యూనివర్సిటీలను ఆదేశించింది. దానినో అధ్యక్షతన ఏర్పడిన పాఠ్యపుస్తకాల అభివృద్ధి బృందంలో సుపర్ణ దివాకర్, అలోక్ ప్రసన్నకుమార్ సభ్యులుగా ఉన్నారు.ఈ అధ్యాయాన్ని రూపొందించిన ముగ్గురు నిపుణుల ఆదేశాన్ని సవరించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని న్యాయమూర్తులు జోయ్ మాల్యా బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం సూచించింది. న్యాయ అధ్యయనాలకు సంబంధించిన పాఠ్యాంశాలను ఖరారు చేసే బృందంలో మాజీ న్యాయమూర్తి, విద్యావేత్త, నిష్ణాతుడైన నిపుణుడు ఉంటారని తెలియజేసింది. న్యాయ అధ్యయనాలకు సంబంధించిన పాఠ్యాంశాలను ఖరారు చేయడంలో భోపాల్‌లోని నేషనల్ జ్యుడీషియల్ అకాడమీని కూడా అనుసంధానించాలని ధర్మాసనం కేంద్రానికి సూచించింది. విచారణ సందర్భంగా అన్ని తరగతుల పాఠ్యాంశాలను సమీక్షించాలని ఎన్‌సిఇఆర్‌టిని ఆదేశించినట్లు కేంద్రం ధర్మాసనానికి తెలియజేసింది. ఎన్‌సిఇఆర్‌టిని అలా అడగటానికి బదులుగా పాఠ్యాంశాలను సమీక్షించడానికి కేంద్రం ఒక నిపుణ కమిటీని ఏర్పాటు చేస్తే అభినందిస్తామని ధర్మాసనం వెల్లడించింది. కేవలం 8వ తరగతి పాఠ్యపుస్తకాలను మాత్రమే కాకుండా అన్ని తరగతుల పాఠ్యాపుస్తకాలను సమీక్షించడానికి ప్రభుత్వం ఎన్‌సిఇఆర్‌టిని కలిగి ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి తెలియజేశారు.

ఎన్‌సిఇఆర్‌టి 8వ తరగతి సాంఘిక శాస్త్ర పుస్తకంలో న్యాయవ్యవస్థలో 'అవమానకరమైన' అవినీతి ఉన్నదని ప్రచురించడంతో దాని ప్రచురణ, పునర్ముద్రణ లేదా డిజిటల్ వ్యాప్తిపై ఫిబ్రవరి 26న సుప్రీంకోర్టు 'పూర్తి నిషేధం' విధించిన విషయం విదితమే. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేందుకు ఆ సంస్థను అణగదొక్కడానికి ఒక 'లోతైన కుట్ర' ప్రణాళికా ప్రకారం చేయడానికి చర్య జరుగుతున్నట్లు గమనించిన సుప్రీంకోర్టు, ప్రస్తుతం చలామణిలో ఉన్న పుస్తకంభౌతిక, డిజిటల్ కాపీలన్నింటినీ తక్షణమే స్వాధీనం చేసుకోవాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## FORMAT C-2

**Declaration about Criminal Antecedents of Candidates set up by the party**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 201l (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)*

**Name of the Political Party: INDIAN NATIONAL CONGRESS**

**Name of Election : Biennial Elections to the Council of States (Rajya Sabha), 2026.**

**Name of State/UT : TELANGANA**

| 1. | 2. | 3. | 4. | | 5. | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of the Constituency | Name of Candidate | (A) Pending Criminal Cases | | (B) Details about cases of conviction for criminal cases | | |
| | | | Name of Court, Case No. & Status of the Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court, Case No. & Status of theCase (s) | Description of Offence (s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
| 1 | Election to The Council of States fromTelanganaState Legislative Assembly | **Dr. Abhishek Manu Singhvi** | Additional Chief Judicial Magistrate, (Economic Offence), Jodhpur. There is no case number as the procedure is that till cognizance is taken by the magistrate, no case number is assigned. Prosecution complaint filed before court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur moved on 04.01.2021. Since 04.01.2021, no notice has been issued to the undersigned. These details were discovered by the undersigned pursuant to additional affidavit on behalf on CBDT served on undersigned on 07.01.2021 in WP 11176/20 at Delhi High Court. | Complaint is filed under section 276C (1), 277 of Income Tax Act 1961 read with Section 420 of IPC 1860. The IT department filed prosecution complaint for AY 2010-11, 2011-12, 2012-13 on 4.1.21 before the court of Ld. Addl. Chief Judicial Magistrate (Economic Offence) Jodhpur. Wherein the department has pleaded that the undersigned has inflated expenses causing wrongful loss to government and wrongful gain to himself and has willfully attempted to evade tax. | Not Applicable | Not Applicable | Not Applicable |

# విమర్శలపై నియంత్రణ!

ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శ అత్యవసరం. అది వ్యవస్థను సరిచేసే ముఖ్యమైన విధానం. ప్రజల చేతిలో గొప్ప ఆయుధం. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నాయకుల నిర్ణయాలను విశ్లేషించడం, విధానాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటివి ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు. కానీ డిజిటల్ యుగంలో ఈ విమర్శలపై నియంత్రణ విధించే ప్రయత్నాలు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి వచ్చిన కొన్ని సంఘటనలు ఈ అనుమానాలను పెంచుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ '69 ఎ'ను అస్త్రంగా ఉపయోగించి ప్రధానమంత్రి విధానాలను లేదా ఆయన వ్యక్తిత్వాన్ని విమర్శించే పోస్టులను తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. ఈ ఆదేశాల జారీ చాలా గోప్యంగా ఉండడంతో, వివరాలు అధికారికంగా బయటకు రావడం లేదు. అయితే సోషల్ మీడియా వేదికల నుండి అందిన నోటీసులను వినియోగదారులే పంచుకోవడంతో, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న 'సెన్సార్' చర్యలు ప్రజల దృష్టికి వచ్చాయి. దేశ భద్రత, ప్రజా శాంతి, సార్వభౌమత్వం లేదా విదేశీ సంబంధాలకు హాని కలిగించే సమాచారాన్ని ఇంటర్నెట్‌లో నిలిపివేయడానికి సమాచార సాంకేతిక చట్టంలోని 'సెక్షన్ 69 ఎ' ప్రభుత్వానికి ఒక ప్రత్యేక అధికారాన్ని ఇస్తుంది. సాధారణంగా తీవ్రవాద ప్రచారం, విద్వేష ప్రసంగం లేదా దేశ భద్రతకు ముప్పుగా భావించే సమాచారాన్ని నియంత్రించడానికి ఈ చట్టాన్ని ఉపయోగిస్తారు. అయితే, తొలగించాలన్న ఆదేశాలు అందుకున్న కొన్ని పోస్టులు ప్రధాన మంత్రి విధానాలను విమర్శించినవి లేదా వ్యంగ్యంగా చిత్రీకరించినవి. ఇవి దేశ సార్వభౌమాధికారానికి, దేశ భద్రతకు ఏ విధంగా ప్రమాదకరమన్నది ప్రశ్న. తొలగింపు ఆదేశాల విషయంలో అనుసరిస్తున్న గోప్యత కూడా అనుమానాలకు తావిస్తున్నది. ఇలాంటి ఆదేశాల్లో పాదర్శకత ఉండాలి. కానీ, పూర్తి భిన్నమైన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదనే విమర్శలున్నాయి. సోషల్ మీడియా సంస్థలు చట్టపరంగా ఆదేశాలను పాటించాలి. కానీ, ఆ ఆదేశాల వివరాలు సాధారణ ప్రజలకు అందుబాటులో ఎందుకు ఉండకూడదో అర్థంకాదు. 'రహస్యం' కారణంగా, ఏ పోస్టును ఎందుకు తొలగించారో? ఏ ప్రమాణాల ఆధారంగా నిర్ణయం తీసుకున్నారో? ఎవరికీ తెలియడం లేదు. ప్రభుత్వం పారదర్శకంగా లేదని పేర్కొంటూ కొన్ని సోషల్ మీడియా సంస్థలు తమకు వచ్చిన నోటీసులను వివిధ ప్లాట్‌ఫామ్స్‌పై పంచుకున్న తర్వాతే, దేశ వ్యాప్తం గా చర్చ మొదలైంది. కొన్ని సందర్భాల్లో కార్టూన్లు, మీమ్స్, రాజకీయ వ్యాఖ్యలు లేదా వీడియోలను తొలగించినట్టు స్పష్టమవుతున్నది.

ముఖ్యంగా ప్రధానమంత్రి విదేశాంగ విధానం, మధ్యప్రాచ్య పరిస్థితులపై భారత ప్రభుత్వ వైఖరి, లేదా కొన్ని రాజకీయ వివాదాలపై విమర్శలు చేసిన పోస్టులపై 'తొలగింపు' వేటు పడింది. ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు సతీష్ ఆచార్య వేసిన రెండు కార్టూన్లు సోషల్ మీడియా వేదికలో నిషేధానికి గురయ్యాయని సమాచారం. ఆ కార్టూన్లలో భారతదేశం–ఇరాన్ సంబంధాలు, అమెరికా చర్యలపై వ్యంగ్య వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఒక కార్టూన్‌లో ప్రధాన మంత్రి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నట్లు చిత్రీకరించగా, మరొక కార్టూన్‌లో అమెరికా జెండా ఉన్న టోపీ ధరించిన వ్యక్తి గురించి సూచనాత్మక వ్యాఖ్య ఉంది. ఈ కార్టూన్లను తొలగించాలని ఆదేశాలు వచ్చినట్లు సతీష్ ఆచార్య అంటున్నారు. అయితే, ఏదైనా ప్రభుత్వం ఒక కార్టూన్‌ను బలవంతంగా ఆపడానికి ప్రయత్నిస్తే, అది మరింత విస్తృతం గా ప్రచారమవుతుంది. సమాచార విప్లవ యుగంలో ఇదొక వాస్తవం. ఇంటర్నెట్ ప్రపంచంలో ఒక సమాచారాన్ని పూర్తిగా దాచడం చాలా కష్టం. ఒకసారి ఆ విషయం ప్రజల దృష్టికి వస్తే అది మరింత వేగంగా వ్యాపిస్తుంది. కొన్ని వీడియోలు, రాజకీయ వ్యాఖ్యలపై పోస్టులు కూడా, తొలగించిన తర్వాత ఎక్కువగా చర్చకు వస్తాయి. సోషల్ మీడియాలో, కొన్ని ఎంపిక చేసిన పోస్టులను నిలిపివేయాలన్న ఆదేశాలు జారీ కావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని దేశ ద్రోహంగా ముద్ర వేయడం అన్యాయం. రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో విమర్శకు స్థలం ఉండాలి. అదే సమయంలో, విద్వేష ప్రసంగం లేదా హింసను ప్రేరేపించే సమాచారాన్ని నియంత్రించాలి. వీటి మధ్య సమతుల్యతను ఎలా కాపాడాలి అన్నది ప్రధాన ప్రశ్న. సోషల్ మీడియా యుగంలో ఈ సమస్య మరింత క్లిష్టంగా మారింది. గతంలో వార్తా పత్రికలు, టెలివిజన్ ఛానెల్లు వంటి సంప్రదాయ మీడియా సంస్థలు సమాచార ప్రసారంలో ప్రధాన పాత్ర పోషించేవి. వాటిపై కొన్ని నియంత్రణ వ్యవస్థలు ఉండేవి. కానీ, ఇప్పుడు ప్రతి వ్యక్తి మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచానికి క్షణాల్లో సమాచారం అందుతున్నది. ఈ పరిస్థితిలో ప్రభుత్వాలు సమాచార ప్రవాహాన్ని నియంత్రించడానికి కొత్త పద్ధతులు అన్వేషిస్తున్నాయి. దీనిని తప్పుపట్టలేం. కానీ, సోషల్ మీడియాను చెప్పుచేతుల్లో ఉంచుకోవాలనుకోవడం, విమర్శలను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మస్థైర్యంగానీ, లోపాలు సమీక్షించుకోవాలన్న ఆలోచనలుగానీ లేకపోవడం దారుణం. విమర్శించిన ప్రతి గొంతునూ నొక్కుతూపోతే, ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడ? ఇష్టానుసారంగా వ్యవహరించడాన్ని, అబద్ధాలను ప్రచారం చేయడాన్ని ఎవరూ సమర్థించరు. కానీ, విమర్శలు అనేవి ఉండకూడదనే ప్రభుత్వ ధోరణి కూడా సరికాదు. డిజిటల్ యుగంలో భావ ప్రకటన స్వేచ్ఛా హక్కును ఎలా రక్షించాలి? అదే సమయంలో బాధ్యతారహిత సమాచారం వ్యాప్తిని ఎలా నియంత్రించాలి? ఈ రెండు లక్ష్యాలను సమన్వయం చేయడం ప్రభుత్వాలకు ఒక పెద్ద సవాలు. కొన్ని పోస్టులను తొలగించడం లేదా కంటెంట్‌పై ఆంక్షలు విధించడం అనేవి సమాధానం ఇవ్వలేవు.

భిన్న భాషలు, మతాలు, సంస్కృతులు, రాజకీయ అభిప్రాయాలు ఉన్న దేశంలో, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడడం.. అదే సమయంలో సామాజిక ఉద్రిక్తతలు నివారించడం అనేవి రెండూ ప్రభుత్వ కీలక బాధ్యతలే. ఈ నేపథ్యంలో, సోషల్ మీడియా కంటెంట్ తొలగింపుపై మరింత పారదర్శక విధానం అవసరం. ఏ పోస్టును ఎందుకు తొలగించాల్సి వచ్చిందో స్పష్టం చేయాలి. అలాగే వినియోగదారులకు అప్పీల్ చేసే అవకాశం కల్పించాలి. స్వతంత్ర సమీక్ష వ్యవస్థ కూడా ఉండాలి. ఇలాంటి పాదర్శక చర్యలే అటు సోషల్ మీడియాపై.. ఇటు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుతాయి. లేకపోతే, భావ ప్రకటనా స్వేచ్ఛ కేవలం రాజ్యాంగ పుటలకే పరిమితమవుతుంది. ●



## చమురు సరఫరాకు ఢోకా లేదు

**ఎల్‌పిజి సిలిండర్ల గురించి వినియోగదారులు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. సాధారణంగా రెండున్నర రోజుల వ్యవధి డెలివరీ పద్ధతి కొనసాగుతుంది. అంతర్జాతీయ చమురు సరఫరాలో అంతరాయాలు ఉన్నప్పటికీ.. భారత్ సరఫరాకు ఎటువంటి ఢోకా లేకుండా చర్యలు తీసుకున్నాం. భారత్‌కు ముడి చమురు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవు. హోర్ముజ్ జలసంధి కాకుండా.. వేరే మార్గాల్లో దిగుమతి చేసుకుంటున్నాం. ప్రభుత్వ చర్యల వల్ల ఎస్‌పిజి ఉత్పత్తి 25శాతం పెరిగిందన్నారు.**

- పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ





## జీవనశైలి మార్పులతో మూత్ర పిండాల ఆరోగ్య సంరక్షణ!

ప్రతి ఏటా మార్చి 2వ గురువారం ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం (వరల్ కిడ్నీ డే) జరుపుకుంటూ కిడ్నీల ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకోవడం, ప్రచారం నిర్వహించడం నిరంతరం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా 10 శాతం వరకు పెద్దలు ఏదో ఒక రకమైన మూత్రపిండాల సమస్యలతో బాధ పడుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మూత్రపిండ సమస్యలు ముదిరితే లక్షలాది రోగులు అకాలమరణం బారిన పడుతున్నారు. మూత్ర పిండాల సమస్యలను నిరోధించడానికి ముందస్తుగా పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రాణాలు దక్కుతాయని గమనించాలి. మూత్ర పిండ సమస్యలు నిశ్శబ్దంగా తీవ్రరూపం దాల్చుతుంటాయి. ముత్ర పిండాలు రక్తం నుండి వ్యర్థాలను, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేస్తూ బిపీ, ఎలక్ట్రొలైట్ సమతుల్యత కల్పిస్తూ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయ పడతాయి.

**మూత్ర పిండాల ఆరోగ్య పరిరక్షణ చర్యలు:**

మూత్ర పిండాల ఆరోగ్య సంరక్షణకు నిత్యం తగినంత నీటిని త్రాగడం, సమతుల ఆహారం తీసుకోవడం, రక్తపోటు నియంత్రణ, మధుమేహ అదుపు, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమపానానికి దూరంగా ఉండడం, అతిగా మద్యం సేవించకుండా ఉండడం, మితిమీరిన ఇతర నొప్పి నివారణ మందులు వాడకాన్ని తగ్గించడం, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, మూత్ర పిండాల పట్ల అవగాహన కలిగి ఉండడం, ఆరోగ్యకరమైన జీవనశైలినా పాటించడం, దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటివి పాటించాలి.

మూత్ర పిండ సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు అలసట, పాదాల వాపు, చీలమండల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు, బలహీనత, ఆకలి మందగించడం, నురగ లేదా రక్తంతో కూడిన మూత్ర విసర్జన, కళ్ళ చుట్టు వాపు, వికారం వంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. మూత్ర పిండాల సమస్య తీవ్రత పెరిగి వైఫల్యానికి లోనయితే డయాలిసిస్, మూత్ర పిండ మార్పిడి కూడా అవసరం అవుతాయి.

మూత్ర పిండ సమస్యలకు కారణాలు రోగ లక్షణాలు :

మధుమేహం, అధిక బిపి ఉన్న వారు క్రమం తప్పకుండా కిడ్నీల పని తీరు పరీక్షలు చేయించుకోవాలి. జన్యుపరమైన కారణాలు కూడా కిడ్నీ సమస్యలకు రాకుండా కావచ్చని గమనించాలి. గుండె జబ్బులు, స్ట్రోక్ చరిత్ర ఉన్న వ్యక్తులకు మూత్ర పిండ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. 60 ఏండ్లు పైబడిన వృద్ధులు, అధిక బరువు, పునరావృత ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వ్యక్తులు, మూత్ర పిండాల ప్రభావంతో దీర్ఘకాలిక మందులు వాడే వ్యక్తులు క్రమం తప్పకుం డా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మూత్ర పిండాల ఆరోగ్య పరీక్షలకు రక్తం, మూత్రం, ఇమేజింగ్, కిడ్నీ బయాప్సీ, అదనపు పరీక్షలు లాంటివి డాక్టర్లు పర్యవేక్షణలో చేయించుకోవాలి. ప్రారంభ దశలో నిశ్శబ్దంగా వచ్చే మూత్ర పిండ సమస్యలకు సకాలంలో స్క్రీనింగ్ చేయించుకోవడం ముఖ్యమని తెలుసుకోవాలి. నేటి ఒక చిన్న ప్రయత్నం రేపటి పెద్ద సమస్యను నివారిస్తుందని మరిచిపోరాదు.

*(12 మార్చి ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం సందర్భంగా)*

# జిగినీదోస్తు మోదీ, కాషాయ దళాలను ఇరకాటంలో పెట్టిన ట్రంప్!



ఎం.కోటేశ్వరరావు

కేవలం విదేశాంగ మంత్రి జై శంకర్ ప్రకటనతో సరిపెడదామని చూసిన పాలక కూటమి యత్నంతో సోమవారంనాడు పార్లమెంటు ఉభయ సభలు దద్దరిల్లాయి. పశ్చిమాసియాలో పరిస్థితి గురించి ప్రకటన కాదు, చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. గల్ఫ్‌లో చిక్కుకు పోయిన భారతీయుల గురించి ఆందోళన చెందుతున్నట్లు, చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని మంత్రి చెప్పారు. యుద్ధం, దాని పర్యవసానాల గురించి కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో చర్చించాలని ప్రతిపక్షం పట్టుబట్టటంతో ఎలాంటి కార్యకలాపాలు జరగకుండానే సమావేశాలు వాయిదా పడ్డాయి, పశ్చిమాసియా పరిస్థితి గురించి ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ స్థానం అనుమతించలేదు. యుద్ధాలు, ప్రపంచాన్ని కుదిపివేసే ఇతర సంక్షోభాలు అప్పటి వరకు ఉదాసీనంగా ఉన్నవారిలో, కొందరు నేతల మీద ఉన్న భ్రమలు పటాపంచలు అవుతాయి, అయితే కొందరు వాటిని బహిరంగంగా అంగీకరించటానికి ముందుకు రారు. ఎన్‌డిఎ ప్రభుత్వం, నరేంద్రమోదీ అనుసరించే లొంగుబాటు విధానాల గురించి వామపక్షా లు, ఇతర పార్టీలు ఎంత గా మొత్తుకున్నా చెవికి ఎక్కని వారికి గూబగు య్యి మనిపించేలా వినిపించినందుకు నిజంగా డోనాల్డ్ ట్రంప్‌కు "అభినందనలు" చెప్పక తప్పదు. ప్రతి తరంలోనూ ఒక మహానుభావు డు అవతరిస్తాడు మరి! జీవ పరిణామ క్రమంలో కొన్ని జీవుల మెదళ్లు ఎదగలేదు, మనుషుల్లో కూడా అలాంటి వారు ఉంటే వారి పట్ల జాలి చూపుదాం !

నెల రోజుల పాటు రష్యన్ ముడిచమురు కొనుగోలు చేసేందుకు భారత్‌కు అనుమతి ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించగానే నరేంద్రమోదీ భక్తి మైకంలో ఉన్నవారికి చెర్నాకోల దెబ్బలా తగిలి మత్తువదిలింది. ఎవడు వాడు ఎచటి వాడు ఇటు వచ్చిన తెల్లవాడు అన్న శ్రీశ్రీ పాట చాలా మందికి డోనాల్డ్ ట్రంప్‌ను గుర్తుకు తెచ్చింది. అది కూడా కొత్తగా రష్యాలో కొనుగోలు చేసేందుకు కాదు. రష్యన్ రేవుల నుంచి బయలు దేరి, అమెరికా ఆంక్షల కారణంగా ఏ దేశానికి వెళ్లాలో తెలియక సముద్రంలో లంగరు వేసిన చమురు టాంకర్లలో ఉన్న సరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలి. ఇంతకీ మనం అసలైన దేశభక్తులం అని చెప్పుకొనే కాషాయదళాల పాలనలో ఉన్న స్వేచ్ఛాజీవులమా, అమెరికా యజమానులకు బానిసలమా? ఎవరికి వారు నిర్ణయించుకోవాల్సిందే ! యావత్ దేశంలో ఆత్మగౌరవం గలవారందరూ అమెరికా ప్రకటనపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే బిజెపి మాత్రం నరేంద్రమోదీ దౌత్య విజయం అంటూ భజన చేస్తున్నది. మొత్తంమీద ఈ పరిణామం ఆ పార్టీ నిజస్వరూపాన్ని వెల్లడించింది. నిజంగా విజయ మే అయితే 30రోజులే గడువు ఎందుకు? నీ ఆంక్షలను మేము ఖాతరు చేయం, ఇప్పటి వరకు రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురు ఇది, ముందు ముందు కూడా కొనసాగిస్తాం అని మోదీ సర్కార్ ఎందుకు చెప్పలేకపోయింది? మధ్యలో రష్యా నుంచి దిగుమతులను ఎందుకు తగ్గించినట్లు? అమెరికా బెదిరింపులకు లొంగి మాస్కో నుంచి దిగుమతులు ఎలా తగ్గించారో లోకం కోడై కూస్తున్నది. చైనా అలా తగ్గించినట్లు వార్తలు లేవు. మన ఛాతీ 56 నుంచి 6 అంగుళాలకు తగ్గిపోయిందా! ఇంతాచేసి ఇంటా బయటా పరువుపోయినా భారత్ సాధించింది కేవలం 30రోజుల పాటు దిగుమతులకు అనుమతా, సిగ్గుచేటు! ఈ చమురు గురించి మీడియాలో వచ్చిన వార్త ప్రకారం ప్రామాణిక బ్రెంట్ రకం ముడి చమురు ధర కంటే నాలుగైదు డాలర్లు ఎక్కువగా ఉంటుందట, గతంలో రష్యా మనకు ఇచ్చిన 13 డాలర్ల రాయితీ పోయి ఇది అదనం.

నియంత జూలియస్ సీజర్ చరిత్రలో అతగాడి నమ్మినబంటు బ్రూటస్ వెన్నుపోటు పొడుస్తాడు, అప్పుడు బ్రూటస్ నువ్వు కూడానా (యూ టూ బ్రూటస్) అంటాడు సీజర్. ఇది ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే అధికారమే పరమావధిగా ఉన్నవారు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో తెలియదు. ముఖ్యంగా పరీక్షా సమయం వచ్చినపుడు అసలు రంగు బయటపడుతుంది. బ్రిక్స్ కూటమిలో స్థాపక సభ్యులైన బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియా, ఈజిప్టు, ఇథియోపియా ఉన్నాయి. ఒక సభ్యురాలైన ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు జరుపుతున్నాయి, వాటిని ఇరాన్ ప్రతిఘటిస్తున్నది. ఈ క్రమంలో కూటమిలోని సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉన్న అమెరికా సైనిక కేంద్రాలు, ఎంబసీల మీద ఇరాన్ దాడులు చేస్తున్నది. ఈ పరిణామంపై కూటమికి ప్రస్తుతం అధ్యక్ష స్థానంలో నాయకత్వం వహిస్తున్న భారత్ నోరుమెదపలేదు. ఇది మన గురించి ప్రపంచానికి ఎలాంటి సందేశం ఇస్తున్నది? గతేడాది ఇదే అమెరికా, ఇజ్రాయెల్ పన్నెండు రోజుల పాటు ఇరాన్‌పై దాడులు చేసినపుడు బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో ఉన్న బ్రెజిల్ వెంటనే ఆ చర్య అంతర్జాతీయ న్యాయాన్ని ఉల్లంఘించటమే అని ఖండించింది. అప్పుడు అది తన ప్రయోజనాల గురించి ఆలోచించలేదు. గత డిసెంబరు నుంచి భారత్ అధ్యక్ష స్థానంలోకి వచ్చింది. కూటమి కంటే తన ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నదని, అమెరికా ఇజ్రాయెల్‌కు దగ్గరగా ఉన్నట్లు సంకేతాలు పంపిన ట్లు అల్ జజీరా పత్రిక, సండే గార్డియన్ వ్యాఖ్యానించాయి. సరిగ్గా యుద్ధ ప్రారంభానికి ముందు నరేంద్రమోదీ ఇజ్రాయెల్ పర్యటన, ఇతర అంశాల గురించి పేర్కొన్నాయి. పారిశ్రామిక దేశాలతో కూడిన జి 7 కూటమికి ప్రత్యామ్నాయంగా పేద దేశాల ప్రయోజనాల కోసం ఏర్పడిందే బ్రిక్స్. దాని అజెండాల్లో ఇప్పుడు సభ్య దేశాల భద్రత అంశం కూడా ఉంది. అందువలన ఇరాన్ భద్రతకు ముప్పు తెచ్చిన వారి గురించి మౌనంగా ఉంటే కుదరదు, మనకు మన ప్రయోజనాలే ముఖ్యం అనుకుంటే అధ్యక్ష స్థానం నుంచి తప్పుకోవాలి. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక కూటమి అని ట్రంప్ ఆరోపించాడు. సభ్య దేశాల సంగతి తేలుస్తాం అని మాట్లాడాడు. ఈ ఏడాది జనవరిలో దక్షిణాఫ్రికాలో నిర్వహించిన మిలిటరీ విన్యాసాలకు భారత్ దూరంగా ఉంది. అమెరికాకు ఆగ్రహం కలిగించే చర్యలేవీ చేపట్టబోమని చెప్పకనే చెప్పింది. విశాఖపట్టణంలో మనదేశం మిలన్ 2026 విన్యాసాల్లో ఇరాన్ పాల్గొనగా అమెరికా మొఖం చాటేసింది.

అమెరికాతో అన్ని దేశాలూ వాణిజ్యం చేస్తున్నాయి, అయినా ఒక పరిణామం జరిగినపుడు వాటి గురించి పట్టించుకోకుండా స్పందిస్తున్నాయి. అమెరికా దాడులను ఒక్క మనదేశం తప్ప బ్రిక్స్ స్థాపక సభ్యులైన నాలుగు దేశాలూ విడివిడిగా ఖండించాయి. మూడు రోజులు ఆలస్యంగా ఈ ఉన్మాదానికి స్వస్తి పలకాలని దక్షిణాఫ్రికా స్పందించింది. ముందుగా పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఖండిస్తూ ఒక ప్రకటన చేసింది. అవసరమైతే మధ్యవర్తి పాత్రపోషిస్తామని కూడా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ప్రకటించాడు. ఇదే దక్షిణాఫ్రికా జనవరి నెలలో నిర్వహించిన బ్రిక్స్ నౌకాదళ విన్యాసాలలో ఇరాన్ భాగస్వామిగా ఉండటానికి అంగీకరించినందుకు దక్షిణాఫ్రికాపై ట్రంప్ తీవ్రంగా విమర్శించాడు. తొలి దాడి, ఖమేనీ హత్య జరిగిన మూడు రోజుల తరువాత భారత విదేశాంగశాఖ ఒక ప్రకటన చేస్తూ చర్చలు, దౌత్యాన్ని కోరుతున్నామని, వివాదం త్వరగా ముగియాలని పేర్కొన్నది. ఇరాన్ నేతలతో ఎలాంటి మాటలు లేకపోగా దానిపేరు ఎత్తకుండా గల్ఫ్ దేశాల నేతల తో మాట్లాడుతూ వాటి భూభాగాలపై జరుగుతున్న దాడులను నరేంద్రమోదీ విమర్శించారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ, వెస్ట్‌బాంక్ ప్రాంతంలో పాలస్తీనియన్లపై కొనసాగుతున్న మారణకాండను ప్రపంచ దేశాలు ఖండిస్తుండగా ప్రధాని మోదీ ఫిబ్రవరి 25,25 తేదీలలో ఇజ్రాయెల్‌లో పర్యటన జరిపి పార్లమెంట్ నెసెట్‌లో మాట్లాడుతూ వర్తమానంలో, తరువాత కూడా తాము ఇజ్రాయెల్‌తోనే ఉంటామని స్పష్టం చేశారు. హమస్ దాడులను ఖండించారు గానీ వారిని అణచివేపేరుతో గాజాలో టెల్‌అవీవ్ జరిపిన మారణకాండ గురించి పల్లెత్తుమాట అనలేదు. గాజాలో యుద్ధ నేరాల కేసులో తమ ముందు హాజరు కావాలని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు కోరిన నెతన్యాహును ఆలింగనాలు చేసుకున్నారు. రెండు దేశాల సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఎదిగాయని కూడా మోదీ చెప్పారు. ఆ మాటలు చెబుతున్న సమయానికే అమెరికా, ఇజ్రాయెల్ అన్ని యుద్ధ సన్నాహాలు చేసుకున్నాయి. ఒక రోజు తేడాతో దాడులను ప్రారంభించాయంటే మోదీకి ఆ విషయం తెలియకుండా ఎలా ఉంటుందని విమర్శకులు అంటున్నారు. దీని గురించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. గల్ఫ్‌లో ఉన్న భారతీయుల గురించే మా తపన అని జైశంకర్ చెప్పారు. ఇరాన్‌లో కూడా ఉన్నారుగా! అయినా తమ మీద దాడిచేస్తే ఎక్కడ అమెరికా మిలిటరీ స్థావరాలు ఉన్నా వాటిమీద దాడి చేస్తామని ముందే ఇరాన్ ప్రకటించింది. దాని అర్ధం తెలియనంత అమాయకంగా కేంద్ర ప్రభుత్వం ఉందని నమ్మటానికి ఎవరూ చెవుల్లో పూలు పెట్టుకొని లేరు. గతంలో ఉక్రెయిన్‌లో చిక్కుకు పోయిన భారతీయులను తీసుకు వచ్చేందుకు తన పలుకుబడిని ఉపయోగించి యుద్ధాన్ని కొద్ది రోజులు ఆపారని మోదీ గురించి పెద్ద ప్రచారం చేశారు కదా, ఆ పని ఇప్పుడెందుకు చేయలేదు ?

పశ్చిమాసియా సంక్షోభ సమయంలో భ్రమల్లో ఉన్న అనేక మంది భారతీయులను మరో అంశంలో కూడా అమెరికా కళ్లు తెరిపించింది. మన స్వేచ్ఛ మీడియా దాని గురించి పెద్దగా వార్తలు ఇవ్వటానికి, చర్చించేందుకు భయపడింది. 'తమను దెబ్బతీసేందుకు భారత్‌ను అనుమతించనివ్వం, ఇరవై ఏండ్ల క్రితం చైనా వ్యవహారంలో చేసిన తప్పిదాన్ని పునరావృతం కానివ్వం, ఇది భారత్‌కు అర్ధమైంది, మాకు పోటీగా మరొక ఆర్థిక వ్యవస్థ ఎదగటం మా పౌరుల ప్రయోజనాలకు విరుద్ధం' అని న్యూఢిల్లీ గడ్డమీద రైసినా 2026 చర్చల్లో అమెరికా విదేశాంగశాఖ ఉప మంత్రి క్రిస్టోఫర్ లాండవ్ తెగేసి చెప్పినా మనం గొణగటం తప్ప గట్టిగా మాట్లాడలేకపోయాం. దీని అర్ధం ఏమిటి? గత పన్నెండు సంవత్సరాలుగా చైనాను పక్కకు నెట్టి మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా పథకాలతో భారత్‌ను ప్రపంచ ఫ్యాక్టరీగా మారుస్తామని మోదీ అండ్ కో చెబుతున్నది. దానికి మేం అనుమతించం అని అమెరికా చెప్పింది.

అంతేకాదు భారత్‌తో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం కూడా తొలుత తమ ప్రయోజనాలకే పెద్ద పీటవేసిందని కూడా క్రిస్టోఫర్ ఎలాంటి శషభిషలు లేకుండా చెప్పాడు. ముందే చెప్పినట్లుగా సంచలనాత్మక పరిణామాలు జరిగినపుడు జనంలో అనేక ఆలోచనలకు నాంది పడుతుంది. భారత్‌ను విశ్వగురువుగా మారుస్తానని చెప్పిన నరేంద్ర మోదీ అమెరికా తోకగా మారుస్తున్నారని పశ్చిమాసియా సంక్షోభం వెల్లడించింది. గతంలో వామపక్షాలు, ఇతర పార్టీలు, ఎందరో మేథావులు చెప్పినా పట్టించుకోని వారు ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ తీరుతో ఆలోచించక తప్పటం లేదు !

# లైక్‌ల రాజకీయం.. షేర్‌ల కుట్రలు!

ఇరవై ఒకటవ శతాబ్దంలో ప్రపంచ రాజకీయాల గమ్యాన్ని శాసిస్తున్న అతిపెద్ద శక్తి డిజిటల్ విప్లవం. ఒకప్పుడు రాజకీయ ప్రచారం అంటే బహిరంగ సభలు, భారీ ర్యాలీలు, గోడ పత్రికలకే పరిమితమయ్యేది. కానీ, నేడు ప్రతి పౌరుడి చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ స్క్రీన్ ప్రధాన రాజకీయ వేదికగా మారింది. ఒక చిన్న 'లైక్', ఒక 'షేర్' ద్వారా రాజకీయ సందేశాలను క్షణాల్లో లక్షల మందికి చేరవేసే వెసులుబాటు కలిగింది. గ్లోబల్ డిజిటల్ రిపోర్ట్ గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమ వినియోగదారుల సంఖ్య 5.04 బిలియన్ల మైలురాయిని దాటింది. సగటున ప్రతి వ్యక్తి రోజుకు కనీసం 2 గంటల 23 నిమిషాల సమయాన్ని ఈ వేదికలపైనే గడుపుతున్నాడు. ఇంతటి భారీ జనసమూహం ఒకే చోట కేంద్రీకృతమై ఉండటంతో, రాజకీయ వ్యూహకర్తలు దీనిని ఒక కొత్త యుద్ధభూమిగా మలుచుకున్నారు. ప్రజల మెదళ్లను ప్రభావితం చేసేందుకు, వారి ఆలోచనా ధోరణిని మార్చేందుకు కార్పొరేట్ శక్తులు, రాజకీయ పార్టీలు వేల కోట్ల రూపాయల వ్యయంతో డిజిటల్ ప్రచారాలను ముమ్మరం చేస్తున్నాయి. ఫలితంగా సామాన్యుడు తెలియకుండానే మాయాజాలంలో ఒక పావుగా మారుతున్నాడు.

**మన ఆలోచనలపై అదృశ్య నిఘా**

సామాజిక మాధ్యమాల ప్రభావం వెనుక పని చేస్తున్న అదృశ్య 'సాంకేతిక నియమావళి' ప్రతి వినియోగదారుడి వ్యక్తిగత అభిరుచులను నిరంతరం వేగు చూస్తోంది. మనం ఏ వార్తను ఆసక్తిగా చదువుతాం, ఏ వీడియోను ఇష్టపడతాం అనే అంశాలను కృత్రిమ మేధస్సు విశ్లేషిస్తుంది. దీని ఆధారంగా కేవలం మనకు నచ్చిన పక్షం వార్తలే పదేపదే కనిపించేలా వ్యవస్థను రూపొందించారు. దీనినే మేధావులు ఎకో చాంబర్ ప్రభావం అని పిలుస్తారు. ప్యూ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం ప్రకారం, సోషల్ మీడియా వాడే వారిలో సుమారు 64 శాతం మందికి భిన్నమైన లేదా విరుద్ధమైన అభిప్రాయాలు అసలు చేరడం లేదని తేలింది. ఈ ధోరణి వల్ల సమాజంలో సహనం తగ్గిపోవడమే కాకుండా, రాజకీయ విభజన రేఖలు మరింత ముదురుతున్నాయి.

**అగ్రరాజ్యానికే తప్పని డిజిటల్ దెబ్బ**

సోషల్ మీడియా ద్వారా రాజకీయాలను ఎలా తారుమారు చేయవచ్చో 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలు ప్రపంచానికి కళ్లకు కట్టినట్లు చూపాయి. ఆ సమయంలో రష్యాకు చెందిన 'ఇంటర్నెట్ రీసెర్చ్ ఏజెన్సీ' వేల సంఖ్యలో నకిలీ ఖాతాలను సృష్టించి, తప్పుడు సమాచారంతో ఓటర్లను తప్పుదోవ పట్టించిందని అమెరికా నిఘా సంస్థల విచారణలో వెల్లడైంది. కేవలం 1,25,000 డాలర్ల స్వల్ప ప్రకటనల ఖర్చుతో సుమారు 12.6 కోట్ల మంది ఓటర్ల ఆలోచనలను ప్రభావితం చేయగలిగారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలు కేవలం ఓటింగ్ బూత్‌లలోనే కాదు, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి టైమ్‌లైన్లలో కూడా జరుగుతాయనే చేదు నిజాన్ని ఈ సంఘటన ప్రపంచానికి రుచి చూపింది. దీని పర్యవసానంగానే ప్రపంచ దేశాలన్నీ తమ ఎన్నికల ప్రక్రియలో విదేశీ డిజిటల్ జోక్యాన్ని అరికట్టడానికి కఠినమైన చట్టాల వైపు దృష్టి సారించాయి. సాంకేతికతను అడ్డుపెట్టుకుని సార్వభౌమాధికారాన్ని ఎలా దెబ్బతీయవచ్చో ఉదంతం హెచ్చరిస్తోంది. సామాజిక మాధ్యమాలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాదు, అవి రాజకీయ అధికార మార్పిడికి వినియోగించే ప్రచ్ఛన్న యుద్ధ సామాగ్రిగా మారిపోయాయి.

**మైక్రో టార్గెటింగ్ కుట్రలు**

2018లో వెలుగులోకి వచ్చిన కేంబ్రిడ్జ్ అనలిటికా కుంభకోణం డిజిటల్ యుగంలో పౌరుల వ్యక్తిగత గోప్యత ఎంత ప్రమాదంలో ఉందో చాటిచెప్పింది. సుమారు 8.7కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల డేటాను వారి అనుమతి లేకుండానే సేకరించి, వారి మానసిక స్థితిగతులను విశ్లేషించారని రుజువైంది. ఎవరైతే త్వరగా భావోద్వేగాలకు లోనవుతారో గుర్తించి, వారిని రెచ్చగొట్టేలా పకడ్బందీగా రాజకీయ ప్రకటనలు పంపారు. దీనినే సాంకేతిక పరిభాషలో మైక్రో టార్గెటింగ్ అంటారు. అంటే ఒక వ్యక్తి బలహీనతలు, భయాలను ముందే అంచనా వేసి అతన్ని తమ రాజకీయ దారికి తెచ్చుకోవడం. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం కార్పొరేట్ రాజకీయ ప్రయోజనాల కోసం ఎలా అంగడి సరుకుగా మారుతుందో ఈ ఘటన విడమరిచి చెప్పింది. మన ఫోన్‌లోని డేటా మనకే తెలియకుండా మనకు వ్యతిరేకంగా ఎలా వాడబడుతుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యుల డేటా ఆధారంగా రాజకీయ పార్టీలు ఓటర్ల మనోభావాలను నియంత్రించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. డేటా రక్షణ చట్టాలు పటిష్టంగా లేకపోవడం వల్ల బడా కంపెనీలు రాజకీయ పార్టీలతో చేతులు కలిపి ఓటర్ల నాడిని శాసిస్తున్నాయి.

**సోషల్ మీడియా రెండు వైపులా పదునున్న కత్తి**

సామాజిక మాధ్యమాల ప్రభావం ఒకవైపు ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఊపిరిపోస్తే, మరోవైపు విద్వేష అగ్నిని రగిలిస్తోంది. 2011లో ట్యునీషియా, ఈజిప్ట్ దేశాల్లో యువత సోషల్ మీడియా వేదికగా సంఘటితమై దశాబ్దాల నియంతృత్వ పాలనను కూల్చేశారు, దీనినే 'అరబ్ స్ప్రింగ్'గా పిలుస్తారు. అయితే, ఇదే సాధనం మయన్మార్‌లో భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనకు కారణమైంది. అక్కడ ఫేస్‌బుక్ ద్వారా వ్యాప్తి చెందిన ద్వేషపూరిత ప్రచారం సామాజిక ఉద్రిక్తతలకు, హింసకు దారితీసిందని ఐక్యరాజ్యసమితి దర్యాప్తు సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. అంటే, ఇదే సాంకేతికత ఒకచోట స్వేచ్ఛను ఇస్తుంటే, మరోచోట మారణహోమానికి కారణమవుతోంది. బాధ్యత లేని సమాచార ప్రవాహం ఎంతటి ప్రాణనష్టానికైనా దారితీస్తుందని పలు అంతర్జాతీయ సంఘటనలు నిరూపించాయి. ఈ నేపథ్యంలోనే టెక్ దిగ్గజాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. యూరోపియన్ యూనియన్ 'డిజిటల్ సర్వీసెస్ యాక్ట్' ద్వారా, ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ చారిత్రాత్మక బిల్లును ఆమోదించడం ఇందులోని తీవ్రతను సూచిస్తోంది. సమాచార ప్రవాహాన్ని అదుపు చేయకపోతే సామాజిక విధ్వంసం తప్పదని ప్రపంచ దేశాలు ఇప్పుడు గుర్తిస్తున్నాయి.

**భారతీయ రాజకీయాల్లో ఐటి సెల్స్ మాయాజాలం**

భారతదేశంలో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. గత దశాబ్ద కాలంలో ప్రతి రాజకీయ పార్టీ తనకంటూ ఒక బలమైన ఐటి విభాగాన్ని ఏర్పాటు చేసుకుంది. వేలాదిమంది పెయిడ్ కార్యకర్తలు నిరంతరం పోస్టులు, వీడియోలు, ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్‌ల ద్వారా ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నారు. అయితే ఈ ప్రక్రియలో వాస్తవాల కంటే అవాస్తవాలు, డీప్ ఫేక్ వీడియో లు, ద్వేషపూరిత ప్రసంగాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. దీనిని అరికట్టడానికి భారత ప్రభుత్వం 2021లో ఐటి నిబంధనలను సవరించి, సామాజిక మాధ్యమ వేదికలపై బాధ్యతను పెంచింది.

ఇప్పటి ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి తుపాకులు అవసరం లేదు, ఒక బాధ్యతాయుతమైన పౌరసత్వం ఉంటే చాలు. ప్రతి సమాచారాన్ని పంచుకునే ముందు దాని నిజానిజాలను సరిచూసుకోవడం మన కనీస కర్తవ్యం. ప్రభుత్వాలు నియంత్రణ పేరుతో భావప్రకటనా స్వేచ్ఛను హరించకుండా పారదర్శకమైన చట్టాలను అమలు చేయాలి. 'లైక్' చేసే ముందు ఆలోచించండి, 'షేర్' చేసే ముందు వాస్తవాన్ని గుర్తించండి. వినియోగదారుల బాధ్యత, ప్రభుత్వాల పారదర్శకత కలిసినప్పుడే డిజిటల్ ప్రపంచం ప్రజాస్వామ్యానికి నిజమైన బలమవుతుంది.

ఫిరోజ్ ఖాన్, 9640466464

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ బుధవారం తెలిపారు. ఇచ్చిన గడువుకు ముందే భూదాన్ బాధితులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు న్యాయం చేశారన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు. దళారులను నమ్మి మోసపోయిన బాధితులకు న్యాయం చేసినట్లు తెలిపారు. 412 మంది కుటుంబాలకు చట్టబద్దత కల్పిస్తూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్, ఎరైజర్ లను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల మల్లేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలను రాయాలన్నారు. ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిపిఐ శాఖ సహాయ కార్యదర్శి మాకనబోయిన నాగేశ్వరరావు, బుడిగె వెంకన్న, ఏఐఎస్‌ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శి సూరి, శీతల వెంకటేశ్వర్లు, వినోద్, దంతాల శ్రీకాంత్, బుడిగె ప్రసన్న, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ఎడిఎ కొంగర వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వ్యవసాయ యాంత్రీకరణ పథక రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని అల్లిపురం రైతు వేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీపై యంత్ర పరికరాలను రైతులకు, రైతు మిత్ర సంఘాలకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగు చేపట్టాలన్నారు. యాంత్రీకరణ పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యానవన శాఖాధికారి నగేష్ మాట్లాడుతూ ఆయిల్ పాం సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం బిందు సేద్యంకు సంబంధించి పరికరాలకు రాయితీని అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్ వినియోగం పై రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అరుణకుమారి, కిషోర్‌బాబు, అరుణ జ్యోతి, సొసైటీ మాజీ ఛైర్మన్ రావూరి సైదబాబు, ఆత్మ సభ్యులు ముప్పారపు బాలకృష్ణ, వి.మల్లేశ్వరరావు, ఎఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## "ఈద్ కా తోఫా" పంపిణీ



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న "ఈద్ కా తోఫా" కార్యక్రమంలో భాగంగా పేద ముస్లిం మహిళలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని పేద ముస్లిం మహిళలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికత, సహనం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన "ఈద్ కా తోఫా" కార్యక్రమం ద్వారా పేద ముస్లిం మహిళలకు ఉపయోగకరమైన సహాయం అందుతుందని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సహాయం అందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, వార్డ్ కౌన్సిలర్లు విరివాడ అపర్ణ , షేక్ నసీమా, షేక్ హకీమ్ , గ్రాండ్ మౌలాలి , తహసీల్దార్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 'ఇలా' చేయాలంటే..'అలా' కూల్చాలా!

సర్కార్ ఏమి సాధించినట్లు?
వెలుగుమట్లలో పట్టాల పంపిణీపై భిన్న స్వరాలు
ఆర్థికంగా నష్టపోయిన పేదలు





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇలా చేయాలంటే అలా కూల్చాలా ఇంత కంటే మార్గం లేదా అన్న చర్చ ఇప్పుడు విస్తృతంగా సాగుతుంది. బాధితులు ఏమి కోరారో సర్కార్ అదే చేసింది కాకపోతే కాస్త అటు జరిపింది అంతే. అటు జరపడానికి ప్రభుత్వం ఇంత బదనాం కావాల్సిన అవసరం లేదన్న వాదన బలంగా వినపడుతుంది. ఖమ్మం వెలుగుమట్ల రెవెన్యూలోని భూదాన్ భూముల్లో దాదాపు 700కు పైగా కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకుని పదేళ్లుగా జీవిస్తున్నాయి. గత నెల 24న వేలాది మంది పోలీసులు మోహరించి యంత్రాలతో 10 నుంచి 11 ఇండ్లను మినహాయించి మిగిలిన వాటన్నింటిని నేల మట్టం చేశారు. దశాబ్ద కాలం పాటు నీడ నిచ్చిన గూడు కండ్ల ముందే యంత్రాల ధాటికి కుప్పకులుతుంటే వందలాది మంది పేదలు రోదించారు. అది అక్రమమని, ప్రభుత్వ భూములను ఆక్రమించరాదని అధికార యంత్రాంగం ఈ పనికి పూనుకున్నది. వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న జరిగిన ఘటన రాష్ట్రవ్యాప్తంగానే కాదు జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమైంది. ఔనన్నా.. కాదన్నా రేవంత్ సర్కార్ బదనామైంది. ఓ దశలో సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం దోషిగా నిలబడింది. అంతే కాదు విపక్షాలకు ఓ పదునైన ఆయుధాన్ని ఇచ్చినట్లయింది. చివరకు భూదాన్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిలో 311 మంది అర్హులని వారికి ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చివరకు బుధవారం ఆ మాట నిలబెట్టుకుంది. ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పట్టాలను అందజేశారు.

**కూల్చివేతల ఒత్తిడి ఎవరిది?**

పదేళ్ల పాటు నివాసాలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ భూమిలో (భూదాన్) నివాసం ఉంటుంటే ఆ వైపు కన్నెత్తి చూడని అధికారులు ఇందులో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహకరించిన అధికార యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఉన్న ఫలానా యుద్ధ రంగాన్ని తలపించే రీతిలో పెద్ద ఎత్తున పోలీసులను దింపి ఇండ్లను నేలమట్టం చేసింది. దీనితో పేదలు తీవ్రంగా నష్టపోయారు. ఏ స్థాయిలో నష్టపోయారంటే ఓ పదేళ్ల వరకు కోలుకునే పరిస్థితి లేకుండా పోయింది. నివాసాలు ఉన్నప్పుడే అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఎవరు అర్హులు, ఎవరు స్థానికులు, ఎవరు స్థానికేతరులు అనే వివరాలను సేకరించి అనర్హులను ఆ ప్రదేశం నుంచి నిర్ణీత గడువు ఇచ్చి బయటకు పంపవచ్చు. బయటకు వెళ్లని పక్షంలో చర్యలు తీసుకోవచ్చు. అలానే లబ్ధిదారులకు ఇప్పుడు చూపినట్లు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి అక్కడే ఇందిరమ్మ ఇండ్లకు పట్టాలు ఇచ్చి భూదాన్ భూముల్లో నుంచి ఖాళీ చేయించవచ్చు. అలా చేయకుండా ఉప్పెనలా పడి కూల్చివేసి ఇప్పుడు పట్టాలు ఇవ్వడమంటే గిచ్చి జోలపాడిన చందంగా ఉందని కొందరు ఆక్షేపిస్తున్నారు. భూదాన్ భూముల్లో చాలా మంది స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అవి నేల మట్టమయ్యాయి. ఇండ్లు కూల్చి స్థలమిచ్చిన ఈ ప్రభుత్వ వైఖరిని ఎలా సంబోధిస్తారో అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కానీ ఇప్పుడు ఆ కూల్చివేతల వెనక ఉన్న రాజకీయ ఒత్తిడి ఏమిటి, ఎవరి ఒత్తిడి మేరకు అధికారులు ఆ దుశ్చర్యకు పాల్పడ్డారు అన్న విషయం మాత్రం ఖచ్చితంగా తేల్చాల్సి ఉంది. ప్రభుత్వ తీరు కూడా చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు, జరిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు పట్టాలు పంపిణీ చేశారన్న అపవాదును మూటకట్టుకున్నది తప్ప పేదల పక్షాన ప్రభుత్వం నిలబడిందన్న భావన కలిగించ లేకపోయింది.

**మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి..**

వెలుగుమట్లలో పేదల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాల్లో పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఒక మోడల్ కాలనీగా తయారు చేయాల్సి ఉంది. విద్యుత్, తాగు నీరు, ఇతర మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది. అలాగే మిగిలిన పేదలను కూడా రోడ్డున పడేయకుండా వీలైనంత మేర లబ్ధిదారులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## పూర్వ వైభవం దిశగా జలగం వెంగళరావు పార్క్

"అభివృద్ధికి ఆమడ దూరంలో"
'ప్రజాపక్షం' కథనానికి స్పందన
చొరవ తీసుకున్న ఎమ్మెల్యే రాగమయి, పుర చైర్మన్ రిహానా కమల్ పాషా
సత్తుపల్లి పట్టణ ప్రజానీకం హర్షం



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** పట్టణానికి ఒకప్పుడు విశ్రాంతి, వినోదానికి కేంద్రంగా నిలిచిన జలగం వెంగళరావు పార్క్ గత కొంతకాలంగా అభివృద్ధి లేక నిర్లక్ష్యానికి గురైందన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల ఈ అంశంపై ప్రచురితమైన 'ప్రజాపక్షం' కథనం పట్టణ ప్రజల్లో చర్చకు దారితీసింది. ఈ కథనానికి స్పందిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు పార్క్ అభివృద్ధి కోసం చర్యలు ప్రారంభించడంతో, పార్క్ మళ్లీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకునే అవకాశం కనిపిస్తోంది. పార్క్‌లో ఉన్న పచ్చదనం, విశాలమైన ప్రదేశం, పిల్లల ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్ , ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు ఒకప్పుడు పట్టణ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించేవి. అయితే ఇటీవల సంరక్షణ లోపం, తగిన సదుపాయాల లేకపోవడం వల్ల ఈ పార్క్ ఆకర్షణ కోల్పోయింది. దీంతో ప్రజాపక్షం ఈ సమస్యను ప్రధానంగా ప్రస్తావిస్తూ కథనం ప్రచురించగా, అది స్థానిక పాలకవర్గాల దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాగమయి, పురపాలక చైర్మన్ రిహానా కమల్ పాషా పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్క్‌ను పరిశీలించి, అవసరమైన సదుపాయాలను పునరుద్ధరించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, కొత్త మొక్కల నాటటం, లైటింగ్ వ్యవస్థ మెరుగుదల, పిల్లల ఆటపరికరాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకునే దిశగా పనులు చకచకా జరుగుతున్నాయి. పట్టణ ప్రజలు కూడా ఈ పరిణామాలను హర్షంతో స్వాగతిస్తున్నారు. పార్క్ మళ్లీ పాత రూపంలోకి వస్తే కుటుంబాలతో కలిసి గడిపేందుకు మంచి ప్రదేశంగా మారుతుందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం కోసం ఈ పార్క్ అభివృద్ధి కీలకమని ఎమ్మెల్యే దంపతుకు ఈ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజల సహకారంతో పాటు అధికారులు సమన్వయంగా పనిచేస్తే జలగం వెంగళరావు పార్క్ త్వరలోనే మళ్లీ తన పూర్వ వైభవాన్ని అందుకుంటుందని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రజాపక్షం' కథనం ద్వారా ప్రజా సమస్య వెలుగులోకి రావడం, దానిపై ప్రజాప్రతినిధులు స్పందించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్రను మరోసారి చాటిచెప్పింది. సరైన ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడితే జలగం వెంగళరావు పార్క్ సత్తుపల్లి పట్టణానికి మళ్లీ ఒక అందమైన పచ్చని ఆవరణగా మారే అవకాశముంది.

## చంద్రుగొండ మండలంలో కలెక్టర్ పర్యటన

పాఠశాలలు, అంగన్‌వాడీ, అభివృద్ధి పనులపై సమీక్ష



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** చంద్రుగొండ మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. పాఠశాలలు, మంచినీటి సరఫరా, అంగన్‌వాడీ భవనాలు, రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా బెండాలపాడు గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువుల స్థాయిని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధనా విధానంపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన వంటలు, ఆహార సరుకులను కూడా పరిశీలించి నిర్వహకులతో మాట్లాడారు. తర్వాత నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. చంద్రుగొండలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ నూతన భవనాన్ని కూడా పరిశీలించారు. ప్రతి అంశాన్ని స్వయంగా తెలుసుకొని ఆరా తీసిన కలెక్టర్ తీరు అధికారుల్లో చర్చనీయాంశమైంది. ఈకార్యక్రమంలో వాటర్ గ్రిడ్ ఇఇ తిరుమలేష్, పిఆర్ డిఇ సైదుల్ రెడ్డి, ఎఇలు శ్రీనివాస్, సాయికృష్ణ, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపిడిఒ అశోక్, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంఇఒ సూరయ్య, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ తరహా ఆలోచన భేష్

ఎమ్మెల్యే డా.తెల్లం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐపిఎల్ తరహాలో క్రీడాకారుల కోసం వేలం నిర్వహించి వినూత్న పద్ధతుల్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. డా. పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ క్రీడామైదానంలో గత నాలుగురోజులుగా జరుగుతున్న భద్రాద్రి యువ టి10 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐపిఎల్ తరహాలో భద్రాచలం వంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వేలంపాట ద్వారా క్రికెటర్లను కొనుగోలు చేసి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భద్రాచలం ప్రాంతంలో చిన్ననాటి నుండే ఎందరో క్రికెట్ క్రీడాకారులు తయారవుతున్నారని, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారని అన్నారు. క్రీడలు శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన పద్ధతుల్లో పోటీలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క ప్రసాద్, నవాబ్, మల్లెల లోకేష్, ప్రేమ్, నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## నేడు ప్రజా ప్రతినిధులకు శిక్షణా తరగతులు

హాజరుకానున్న పలువురు మంత్రులు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. గురువారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, మున్సిపాలిటీ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ తరగతులను న్విహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు హాజరుకానున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, మున్సిపాలిటీ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ అందించనున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించనున్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల అంచనా వ్యయంతో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించేందుకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీలార్ద్ అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఈ సాయి తేజ, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాహుల్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, , పోలమూరి రాజు, మాజీ స ర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, త్రిమూర్తులు, పాల్వంచ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని విశ్రాంత ఎంపిడివో కొండ పద్మ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరం కొత్తూరు 2 అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను సద్వినియో గం చేసుకోవాలన్నా రు. గర్భిణీలు, చిన్నారులు, బాలింతలకుసబ్బులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి



కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్



**ప్రజాపక్షం/పాల్వంచ :** మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 41,47 డివిజన్లలో డిప్యుటీ మేటర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు, అన్నపూర్ణతో కలిసి కలియ తిరిగారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు, అన్నపూర్ణలు పలు సమస్యలు మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో డ్రైన్లు కూలిపోయి ఉన్నాయని, వాటికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని, లేదంటా వాటి స్థానంలో కొత్త పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఘాట్, మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన వాటి అభివృద్ధికి కార్యచరణ చేపట్టాలన్నారు. డివిజన్ల పరిధిలో కాలువలు, పూడికతీత పనులు చేపట్టి మురుగు నీరు సక్రంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రధాన రహదార్లు, కాలనీలలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి పరిసరాలు సుందరంగా ఉండేలా చూడాలని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం సమస్యల పరిష్కారాన్నికోరుతూ మేయర్‌కు కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలు వినతి పత్రాన్ని సమర్పించారు. దానిపై సానుకూలంగా స్పందించిన మేయర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, కార్పొరేషన్ అధికారులు, డివిజన్ ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ డిజైన్‌పై రైతుల 'గుస్సా'

అయ్యన్నపాలెంలో సర్వేను అడ్డుకున్న రైతులు



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** సీతారామ ప్రాజెక్ట్ పంట కాలువ నిర్మాణానికి సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో రైతులు బుధవారం అడ్డుకున్నారు. కాలువ డిజైన్ సక్రమంగా లేదని, తరచూ మార్పులు చేయడం వల్ల గ్రామంలోని ఇండ్లు, విలువైన భూములు కోల్పోయే పరిస్థితి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కాలువ కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్న సమయంలో రైతులు అక్కడికి చేరుకుని ప్రాజెక్ట్ కాలువ విభాగం డీఈ నాగేశ్వరరావు, ఏఈ గణేష్‌లను అడ్డుకున్నారు. ఈసందర్భంగా ఇంజనీర్లతో రైతులు వాగ్వాదానికి దిగారు. కాలువ నిర్మాణానికి సంబంధించిన డిజైన్ ప్లాన్‌ను ముందుగా రైతులకు తెలియజేయకుండా ఇష్టానుసారంగా మార్పులు చేయడం సరికాదని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా కాలువ నిర్మాణం చేపడితే గ్రామానికి భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు తెలిపారు. పాత డిజైన్ ప్రకారం కాలువ నిర్మిస్తే సాగునీరు సక్రమంగా అందకపోవచ్చని కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు. భూములకు నష్టం కలగకుండా రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ప్రాజెక్ట్ కాలువ విభాగం డీఈ నాగేశ్వరరావు రైతులకు తెలిపారు. రైతులు అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి అక్కడి నుండి వెనుదిరిగారు.

## గ్రామ నీటిని వృథా పోనివ్వం : గ్రామ పంచాయతీ అధికారులు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/నడికూడ :** అసలే ఎండాకాలం నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన పని అంతేకానీ యథేచ్ఛగా వృథాగా నీరు పోతున్న దృశ్యం ..నడికూడ మండలం ధర్మారం గ్రామం మెయిన్ రోడ్ ఆనుకొని బొడ్రాయి వద్ద పైపు పగిలి ప్రజలకు త్రాగునీరు అందే మంచినీరు వృథాగా పోతున్నా పట్టింపులేనట్లుగా కనిపిస్తోంది. ఎండాకాలం గ్రామ ప్రజల దాహాన్ని తీర్చే విధంగా ఉండాలి కానీ నీరువృథాగావెళ్తే ఏ లాభం ఉంటుందని ఈ దృశ్యాన్ని చూసిన వాహనదారులు,గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆరోపించారు.మంచినీరు గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.పైపు పగిలి నీరు బయటికి వచ్చి రోడ్డు పక్క నుండి వెళ్తూ,పక్కనే ఉన్న కాలువలో కలుస్తుంది.కావున ఎండాకాలం దృష్ట్యా జిపి ,సంబంధిత అధికారులు స్పందించి వృధాగా వెళుతున్న నీరు ప్రాంతంలోని ఆ పైపును మరమ్మత్తులు చేసి ప్రజల దాహాన్ని తీర్చే విధంగా కృషి చేయ్యాలని గ్రామస్తులు,పలువురు కోరుతున్నారని వృధాగా పోతున్న మంచినీరుఅనే కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే..ఈ కథనంపై జిపి, సంబంధిత అధికారులు స్పందించి గ్రామ మంచినీటిని వృధా పోనివ్వమని తెలియజేస్తూ,జిపి సిబ్బందిచే మంచినీరు వృథాగా పోతున్న ప్రాంతాన్ని త్రవ్వి పైపుకు మరమ్మతు చేసి మంచినీరు బయటికి రాకుండా చేయడం పట్ల గ్రామస్తులు,వాహదారులు,జీపీకి సంబంధిత అధికారులకు, ప్రజాపక్షం పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన వరంగల్ ఎంపి కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** న్యూఢిల్లీలో మల్లికార్జున ఖర్గే ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. తెలంగాణలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలోని కాలేజెస్ ఆఫ్ ఎక్సలెన్స్(సిఓఈ)లో 2026...27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 12 నుండి ఏప్రిల్ 7 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని దళితరత్న మాంకాల యాదగిరి, వినోద్ లోక్ నాయక్, సంబంధిత అధికారులు తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ tgttwr eis.t ela nga na. gov.in ను సందర్శించాలని సూచించారు. అర్హత గల గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గురుకుల సంస్థల అధికారులు మహంకాళి యాదగిరి వినోద్ లోక నాయక్‌లు కోరారు.

## అనర్హత పిటిషన్‌కే అర్హత లేదు :కడియం

**ప్రజాపక్ష/జనగామ:**బిఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్‌కే అర్హత లేదని స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అనర్హత పిటిషన్‌పై స్పీకర్ తుది తీర్పు వెలువరించిన నేపథ్యంలో కడయం మాట్లాడారు. తెలంగాణలో రాజకీయ వ్యవస్థను కేసీఆర్ బ్రష్టు పట్టించారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపన చెబుతూ రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఒప్పుకుంటే తప్పక రాజీనామ చేస్తానన్నారు. తాను బిఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు స్పీకర్ ఇచ్చన తీర్పును స్వాగతిస్తున్నానన్నారు. కల్వకుంట్ల కుటుంభ తెలంగాణను దోచుకుందని, రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించి ప్రత్యేక తెలంగాణకు నష్టం కలిగించారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం తన సొంత లాభం కోసం వాడుకుందని మండిపడ్డారు. కల్వకుంట కుటుంభ ఆరాచకాలు మితిమీరిన నేపథ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయానికి అవకాశం కల్పించారన్నారు. తాను తన నియోజకవర్గ అభివృద్ధి కోసమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్నానని, వేల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నోరు మూసుకోవాలన్నారు.

## 13న గూడూరు మండలంలో తెలంగాణ క్రీడల పాఠశాల ప్రవేశ పరీక్షలు

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల వ తేదీన తెలంగాణ క్రీడల పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించపున్నట్లు మండల ఎంఈఓ రవికుమార్ తెలిపారు.2026–2027 విద్యా సంవత్సరానికి సంబంధాంచిన హకీంపేట కరీంనగర్ అదిలాబాద్ హన్మకొండ ప్రాంతల్లో ఉన్న తెలంగాణ క్రీడల పాఠశాలల్లో 4 వ తరగతి ప్రవేశాల కోసం ఈఎంపికలు జరుగనున్నాయని చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 12 వ తేదీలో www. tgss.t elan gana.gov.in వెబ్ పైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా 2017 సెప్టెంబర్ 1నుండి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికల కోసం హాజరయ్యే విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఈ నెల 13 న ఉదయం 9 గంటలకు గూడూరు జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలకు రిపోర్టు చేయాలని తెలిపారు. ఈఎంపికలకు కన్వీనర్లుగా పిడిలు జీ బిక్షపతి జీ వెంకటేశ్వర వయవహరిస్తారని ఎంఇఒ రవికుమార్ తెలిపారు.

## ములుగు మున్సిపాలిటీలో ఆర్‌టిఐకి తప్పుడు సమాచారం

**ప్రజాపక్షం/ములుగు:**సమాచార హక్కు చట్టం ప్రకారం ములుగు మున్సిపాలిటీకి అడిగిన ప్రశ్నలకు అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇవ్వడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని బిసి జేఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు నిజమైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు చట్టాన్ని తేలికగా తీసుకొని తప్పుదారి పట్టించే సమాధానాలు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన కీలక అంశాలపై ఆర్‌టిఐ ద్వారా సమాచారం కోరగా, ఇచ్చిన సమాధానాలు వాస్తవాలకు విరుద్ధంగా ఉండడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల హక్కులను రక్షించడానికి ఉన్న చట్టం. అయితే అదే చట్టాన్ని కొందరు అధికారులు అవమానించే విధంగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోందని తెలిపారు. వెంటనే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఈ అంశాన్ని రాష్ట్ర సమాచార హక్కు కమిషన్, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# గ్యాస్ పొయ్యిపై యుద్ధం మంటలు

**హోటళ్లలో మొదలైన సిలిండర్ కొరత**
**యూనివర్సిటీ , ప్రభుత్వ హాస్టళ్లకే సరఫరా* రేట్లు పెంచి అమ్ముకుంటున్న పంపిణీ దారులు**

**ప్రజాపక్షం/హనుమకొండ :** అమెరికా,ఇజ్రాయిల్, ఇరాక్ యుద్ధం రాష్ట్రంలోని గ్యాస్ సిలిండర్ వణికిస్తోంది. మిడిల్ ఈస్ట్ యద్ధ ప్రభావం పొయ్యి మంట పై పడింది. రానున్న రోజులలో ఇంటి వంట తంటాగా మారే పరిస్థితి కనిపిస్తోంది. మూడు రోజుల క్రితం ఇప్పట్లో సమస్యే లేదని భావించిన ఎల్పీజీ డీలర్లు.. తాజా పరిస్థితిని చూసి షాక్ తింటున్నారు. కమర్షియల్ సిలిండర్ల సరఫరాకు గండం తప్పదని సెలవిస్తున్నారు. ఇప్పటికే అరకొరగా నడుస్తున్న కమర్షియల్ సిలిండర్ల సరఫరా మంగళవారం నుంచి పూర్తిగా నిలిచిపోయింది. ఇదే జరిగితే టీ, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల చిరు వ్యాపారులతో పాటు హోటళ్లు, స్టార్ హోటళ్లు యుద్ధం ముగిసే వరకు మూత పడాల్సిందేనని అంటున్నారు. అయితే కాకతీయ యూనివర్సిటీ, ప్రభుత్వ హాస్టల్స్ కు మాత్రం కమర్షియల్ విభాగంలోనే సరఫరా ఉంటుందని చెబుతున్నారు.స్టాక్ అయిపోవడం...సరఫరా లేకపోవడంతో కమర్షియల్ సిలిండర్ల సరఫరాను డీలర్లు నిలిపి వేస్తున్నారు. ఈ విభాగంలో ఇక బుకింగ్స్ జరగని పరిస్థితి నెలకొంది. హనుమకొండ జిల్లాలో 2వేల 150కి పైగా కమర్షియల్ సిలిండర్ల సరఫరా జరు గుతోంది. జిల్లాలోని ఎల్పీజీ డీలర్స్ కు సోమవారం వరకు స్టాక్ అందలేదు. దీంతో బుధవారం నుంచి సరఫరా నిలిపివేత ప్రారంభం అయిందని డీలర్లు అంటున్నారు.



**చిరు వ్యాపారులపై గుది బండ**
ఫుడ్ బిజినెస్ పై ఆధారపడ్డ చిరు వ్యాపారులు, టీ, టిఫిన్ సెంటర్లు, మధ్య స్థాయి నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకు ప్రస్తుత అంచనాల ఆధారంగా మూత పడే పరిస్థితే నెలకొంది. ఈ సంగతి ఒక్క సారిగా తెలియ చేయకుండా ఎల్పీజీ సేల్ విభాగం అధికారులు డీలర్లకు సమయానుకూలంగా నిలిపి వేత విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ కు రూ .115 పెంపుతో బెంబేలు ఎత్తిన వ్యాపారులు ఇక సరఫరానే నిలువనుందనే సంకేతాలతో హడలెత్తుతు న్నారు. బడా హోటళ్ల సంగతి పక్కన పెడితే ఏ రోజుకు ఆ రోజు వచ్చే ఆదాయంతో గడిచే చిరు వ్యాపారుల బతుకు బండపైగ్యాస్ బండ తీవ్ర ప్రభావం చూపనుంది.

**కెయు, ప్రభుత్వ హాస్టళ్ల కే సరఫరా**
కాకతీయ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వ హాస్టల్స్ కు మాత్రం కమర్షియల్ సిలిండర్లు సరఫరా కానున్నాయి. ఒక వేళ ఈ విభాగంలో స్టాక్ లేకుంటే డొమెస్టిక్ సిలిండర్లను అత్యవసర మార్గంగా తరలించే సడలిం పు ఉందని డీలర్లు అంటున్నారు. అయితే యూనివర్సిటీతో పాటు ప్రయివేట్ యూనివర్సిటీలు వాటి పరిధిలోని హాస్టళ్లకు కూడా తరలించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు డీలర్లు అంటున్నారు. అంగన్వాడీ సెంటర్లకు డొమెస్టిక్ సరఫరానే అవుతుండడంతో ప్రభావం ఉండదు.

**డొమెస్టిక్కు కూడా గండమే...**
అమెరికా, ఇజ్రాయిల్ఇరాన్ల మధ్య నెలకొన్న యుద్ధం రాను న్న రోజుల్లో డొమెస్టిక్(గృహావసరాలు) సిలిండర్లపై కూడా పెను ప్రభావం చూపనుంది. ఇప్పటికే యుద్ధం పది రోజులకు చేరింది. సిలిండర్ల సరఫరాపై తీవ్ర పరిస్థితి నెలకొంది. మరో 10 రోజులు కొనసాగితే డొమెస్టిక్ సిలిండర్లు కూడా కష్టమే అనే అంచనాలు ఉన్నాయి. మొన్నటి వరకు బుక్ చేసిన వారికి నాలుగు రోజులకే సిలిండర్ వచ్చేది. ఇప్పుడు బుకింగ్ కు లాకింగ్ పిరియడ్ ను విధించారు. సింగిల్ సిలిండర్ కు 21రోజులకు బదులుగా మంగళవారం నుంచి 25 రోజులకు బుకింగ్ పిరియడ్ ను పెంచారు. డబుల్ సిలిండర్ కూడా 30 రోజుల తరువాతే సరఫరా కానుంది. ఏ రోజుకు ఆ రోజు హఠాత్తుగా నిర్ణయాలు జరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో కంపెనీల నుంచి ఇతిమిద్ధమైన సమాచారాన్ని డీలర్లు ఆశించలేని స్థితి ఏర్పడిందంటున్నారు. ఇకపై సిలిండర్ల సరఫరా అంత ఈజీ కాదనేది స్పష్టమవుతుందని డీలర్లు అంటున్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు కూడా స్పష్టమైన సమా చారం ఇవ్వడం కష్టమే అంటున్నారు. పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు జరగవచ్చంటున్నారు. ఇదిలా ఉండగా అత్యవసరాల విభాగంలో సరఫరా జరగాల్సి ఉన్న క్రమంలో ఆయా రంగాల వివరాలు, నివేదిక రూపకల్పనలో జిల్లా పౌర సరఫరాల శాఖ కసరత్తు చేస్తోంది.

**ప్రత్యామ్నాయం వైపు చూపు**
సిలిండర్ల సరఫరా సమస్యగా మారింది. రేపో, మాపో డొమెస్టిక్ సిలిండర్లు కూడా నిలిచే ప్రమాదమే ఉంది. ఈ కారణాంగా చిరు వ్యాపారులు, హోటళ్ల యజమానులే కాకుండా ప్రజలు కూడా ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ స్టౌవ్ ల కొనుగోలును ముందస్తుగా ఆలోచనగా చేస్తున్నారు. ఇప్పటికే కొందరు గృహావసరాల కోసం ఎలక్ట్రిక్ స్టౌవ్ల కొనుగోలుకు ఆన్ లైన్లో ఆర్డర్లు పెట్టేస్తున్నారు. మరి కొందరు మార్కెట్ కు పరుగులు తీసుకున్నారు.

## హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం, స్థానిక అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం 50వ డివిజన్ పరిధిలో రూ.1.17 కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్య లోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో ప్రారంభించిన పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎబిసి కేటగిరీలుగా గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రులతో సమన్వయం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం కాజీపేటలో ఆర్ఓబి నిర్మాణం, ఆధునిక సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వరంగల్ నగరానికి ఎంతో అవసరమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టు, అలాగే భద్రకాళి మాడ వీధుల అభివృద్ధి వంటి కీలక పనుల అమలుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. డివిజన్‌లలో కార్పొరేటర్లు , స్థానిక నాయకత్వం ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారంతోనే బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని ఆయన పేర్కొన్నారు.అనంతరం డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే, స్థానికంగా గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్,డివిజన్ అధ్యక్షుడు అఫ్సర్ నాయకులు రాంప్రసాద్,రమేష్,వెంకన్న అధికారులుఇఇరవి కుమార్, డిఇ శ్రీకాంత్, ఎఇ, కాలనీ వాసులు పాల్గొన్నా రు.

## మేడారంలో భక్తుల సందడి

**జంపన్న వాగులో స్నానాలకు నల్లాలు లేక భక్తుల ఇబ్బందులు* పట్టించుకోని అధికారులు**



**ప్రజాపక్షం/ములుగు :**ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు వచ్చారు. 2026 జనవరి 28 నుండి దాదాపు మూడు రోజులుగా మేడారం జాతర అద్భుతంగా కొనసాగింది. ఈ జాతరకు దాదాపు రెండు కోట్లకు పై చిలుకు భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు వస్తూనే ఉన్నారు. కానీ మేడారం జాతర సందర్భంగా అధికారులు భక్తులకు అన్ని సౌకర్యాలు చేపట్టారు. కానీ జాతర అయిపోయాక అధికారులు ఎక్కడి సామాన్లు అక్కడే తీసుకొని వెళ్ళారు. అందువలన భక్తులు ఏ సౌకర్యం మేడారంలో లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జంపన్న వాగులో స్థానాలు చేసేందుకు భక్తులకు నల్లాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఐబి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. భక్తులు స్థానాలు చేయడానికి నల్లాలు వెంటనే బిగించాలని భక్తులు కోరుతున్నారు. కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం 251 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి ఇప్పటి వరకు కూడా ఆ పనులు పూర్తి కాలేదు. పనులను పూర్తి చేసి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు చేయాలని కోరుతున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచేలా చర్యలు

కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు:**ప్రజలకు వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి కలుగకుండా చూడాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాన పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని, నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్దివాకర టిఎస్, సంపత్‌రావు, డిఆర్‌డిఒ, డిపిఒ, ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ, హౌసింగ్ పిడిలతో కలిసి త్రాగు నీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకంపై వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సంపత్‌రావు, డిఆర్ డిఒ, డిపిఒ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇలతో కలిసి త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీల పెంపకంపై తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేరు వేరుగా సమీక్షించిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, చేతి పంపులు, పైప్‌లైన్ల మరమ్మతులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 12వ తేదీ గురువారం రోజు ఇంచెర్ల ఏం ఆర్ ఫంక్షన్‌హాల్ నందు ప్రజా ప్రతినిధులకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రా మాల కార్యదర్శులు సమాచారం అందించి ప్ర జా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు.

## పకడ్బందీగా జనగణన నిర్వహణను నిర్వహించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**రాబోయే 2027 జనగణన నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో జనగణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండో దశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యురసీతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు,మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చర్యలు పూర్తి

అర్అండ్‌బి కమిషనర్ కె శిశకుమార్ నాయుడు



**ప్రజాపక్షం/జనగామ :**ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చర్యలు వెంటనే పూర్తి చేయాలని ఆర్అండ్‌బి కమీషనర్ కె శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ పనులు, భూ సేకరణపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని, ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవాదులు, గౌరవెల్లి, తపాస్‌పల్లి, రిజర్వాయర్ల పూర్తి కోసం ఏమైనా భూ సేకరణ చేయాల్సి ఉంటే వెంటనే చయాలన్నారు. ప్రాజెక్టులతో పాటు రిజర్వాయను ఇతర ప్రాజెక్టులకు రిక్విజేషన్ ఇచ్చిన వాటికి సర్వేలు చేసి పెగ్ మార్కింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ పనుల ను క్రమం తప్పకుండా సమీక్షిస్తామన్నారు. ప్రాజెక్టులకు ఇంకా అదనంగా అవసరమైతే రిక్విజేషన్ భూమి సేకరణ అధికారులను సమర్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మా ట్లాడుతూ భూ సేకరణ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులు, కెనాల్స్, రిజర్వాయర్ పనులలో పురోగతిని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయుడు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంబందిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ బి సీతారామ్, ఇఇలు, డిఇలు, ఎఇలు, రెవెన్యూ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారులు, ఎస్‌డిసి యూనిట్ 1,2 అధికారులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి జీవం పోస్తున్న చైతన్య కళా సమాఖ్య

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



**ప్రజాపక్షం/తొర్రూరు :** అంతరించిపోతున్న నాటక రంగానికి తొర్రూరు చైతన్య కళా సమాఖ్య జీవం పోస్తుందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం రాత్రి రెండవ రోజు కొనసాగిన నాటక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ రవీందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పట్టణంగా ఉన్న తొర్రూరులో నాటిక పోటీలు నిర్వహించడం తనలో కసి రేకెత్తించిందని తాను కూడా కళాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో విజ్ఞాన భారతి కళా సమితిని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జానపద కళాకారులను ఆహ్వానించి పోటీలు నిర్వహించానని చెప్పారు. అందులో ఉన్న కష్ట సుఖాలను అనుభవంలోకి తీసుకొని అదే మొదటి అదే చివరి కార్యక్రమమని తెలిపారు. కాని తొర్రూరులో ఉన్న చైతన్య కళా సమాఖ్య సభ్యులు ఐక్యంగా కళామతల్లిని సేవ తరించి పునీతులు అవుతున్నారని, కళాకారులను నాటక కళను రక్షించే ప్రయత్నంగా మనుసుపెట్టి బరువు, బాధ్యతలను మోస్తూ నాటిక కళను బతికిస్తున్న చైతన్య కళా సమాఖ్య కృషి, సేవలు ప్రశంసనీయమన్నారు. ఏ కార్యక్రమానికైనా దాతలు ముందుకు వస్తారని, శాశ్వతం ఇచ్చే వాళ్లు కూడా ఉంటారని కానీ తొర్రూరులో చైతన్య కళా సమాఖ్యకు శాశ్వత ప్రేక్షకులు ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ముఖ్య పట్టణమైన తొర్రూరులో 40 ఏళ్లుగా కళా సేవ చేస్తూ 14వసారి జాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తున్నందు వల్లనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. కోట్లు ఖర్చు పెట్టినా ఖర్చు చేస్తున్న పలు సంగాల ఆహ్వాన పత్రికలకు మిన్నగా చైతన్య కళా సమాఖ్య రూపొందించిన ఆహ్వాన పత్రికను తాను ఎక్కడా చూడలేదన్నారు. ఆహ్వాన పత్రికను చూడగానే తన కళ్లు చెమ్మగిల్లాయని అన్నారు. నాటికకు పారితోషిక దాతగా విచ్చేసిన మహబూబాబాద్ కౌన్సిలర్ ముత్యం వెంకన్నగౌడ్ మాట్లాడుతూ తొర్రూరుకు నాకు ఎంతో కాలంగా పరిచయాలు, సంబంధాలు ఉన్నాయని తాను కూడా ఒక కళాకారుడినని, చిన్న వయస్సులోనే నాటికలు రూపొందించానని, ఇప్పటికీ నాటక కళను అభిమానిస్తానని అన్నారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా చైతన్య కళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగ సురేందర్‌రెడ్డి వహించగా ఈ కార్యక్రమంలో తొర్రూరు ఉద్యమ జేఏసీ కన్వీనర్ కల్వకొలను ప్రవీణ్‌రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ మంగళపల్లి శ్రీనివాస్, కార్యదర్శి లేగల వెంకట్‌రెడ్డి, బాధ్యులు జనార్ధన్‌రాజు, శ్రీశైలం, ఇమ్మడి రాంబాబు, భాస్కరాచారి, లక్కీదీప్ ప్రోత్సాహకులు వజినపల్లి వినయ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ 2026 షెడ్యూల్ విడుదల

## మార్చి 28 నుంచి ప్రారంభం.. తొలి మ్యాచ్ హైదరాబాద్‌తోనే



క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపిఎల్ 2026 షెడ్యూల్ విడుదలైంది. బుధవారం సాయంత్రం బిసిసిఐ తాజా షెడ్యూల్ విడుదల చేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఈ నెల 28 నుంచి టోర్నీ ప్రారంభం కానుంది. ప్రారంభ వేడుకల అనంతరం జరిగే తొలి మ్యాచ్‌లో.. గత ఏడాది కప్ గెలిచిన బెంగళూరు (ఆర్‌సిబి) జట్టు, హైదరాబాద్ (ఎస్‌హెచ్‌ఆర్) జట్టు తలపడనున్నాయి. ఐపిఎల్ రెండో మ్యాచ్ ముంబై, కోల్కతా మధ్య ఈ నెల 29న, మూడో మ్యాచ్ రాజస్థాన్, చెన్నై మధ్య ఈ నెల 30న జరుగుతుంది. మరోవైపు, బెంగళూరు, చిన్నస్వామి స్టేడియానికి సంబంధించి నిపుణుల కమిటీ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది. ఈ నెల 13న దీనిపై నిర్ణయం వెలువడుతుంది. సానుకూల నిర్ణయం వస్తేనే ఇక్కడ మ్యాచులు జరుగుతాయి. లేకుంటే ఓపెనింగ్ మ్యాచ్ సహా ఇతర మ్యాచులను ఈ స్టేడియం నుంచి మరో వేదికకు మారుస్తారు. గత ఏడాది ఆర్‌సిబి విజయోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించిన సంగతి తెలిసిందే. అందుకే ఈ స్టేడియంలో మళ్లీ మ్యాచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందా.. లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ సీజన్‌కు సంబంధించి ప్రస్తుతానికి ఏప్రిల్ 12 వరకు జరిగే మ్యాచుల షెడ్యూల్ మాత్రమే విడుదలైంది. ఈ ఏడాది పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మ్యాచుల నిర్వహణ విషయంలో భద్రతాపరమైన సమస్యలున్నాయి. అందువల్ల బిసిసిఐ పూర్తి ఐపిఎల్ షెడ్యూల్‌ను ప్రకటించలేదు.

# టి–20 వరల్డ్ కప్ ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసిసి

### మొత్తం రూ.103 కోట్లు.. ఏ దేశానికి ఎంతంటే...



టి–20 వరల్ కప్ 2026 విజయవంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. విజేతగా ఇండియా నిలవగా, రన్నరప్‌గా న్యూజిలాండ్ నిలిచింది. దీంతో విన్నర్, రన్నరప్ జట్లతోపాటు టోర్నీలో పాల్గొన్న మిగతా జట్లకు కూడా ఐసిసి నిబంధనల ప్రకారం నగదు బహుమతి దక్కుతుంది. ఈ టోర్నీకి సంబంధించి మొత్తం ప్రైజ్‌మనీ వివరాలను ఐసిసి వెల్లడించింది. దీని ప్రకారం టోర్నీ మొత్తానికి కలిపి రూ.103 కోట్లు (11.25 మిలియన్ డాలర్లు) ప్రైజ్‌మనీగా కేటాయించింది.
(గ్రూప్స్, సూపర్ 8, సెమీ ఫైనల్స్, ఫైనల్ విన్నర్, రన్నరప్లకు వేర్వేరుగా నగదు అందుతుంది. ఇదంతా టోర్నీలో ఆయా జట్ల ప్రదర్శన మీద ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నీలో పాల్గొన్న ప్రతి జట్టుకు కనీసం 225,000 యూఎస్ డాలర్లు అందుతాయి. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.24.25 కోట్లు, రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్లు, సెమీ ఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా జట్టుకు రూ.9.24 కోట్లు, ఇంగ్లాండ్‌కు రూ.8.96 కోట్లు, వెస్టిండీస్‌కు రూ.4.95 కోట్లు, పాకిస్తాన్‌కు రూ.4.80 కోట్లు, జింబాబ్వేకు రూ.4.52 కోట్లు, శ్రీలంకకు రూ.4.38 కోట్లు, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, యూఎస్‌ఏ జట్లకు విడివిడిగా రూ.2.85 కోట్లు, స్కాట్లాండ్కు రూ.2.56 కోట్లు, ఐర్లాండ్‌కు రూ.2.50 కోట్లు, ఇటలీ, నెదర్లాండ్స్, నేపాల్, యుఎఇ జట్లకు రూ.2.35 కోట్లు, కెనడా, నమీబియా, ఒమన్ జట్లకు రూ.2.07 కోట్లు బహుమతిగా దక్కనున్నాయి.
వీటికి ఆయా దేశాలకు సంబంధించిన నిబంధనల ప్రకారం పన్నులుంటాయి. టోర్నీలో విజేతగా నిలిచిన భారత జట్టుకు ఐసిసి అందించే బహుమతితోపాటు బిసిసిఐ కూడా రూ.131 కోట్ల నజరానా ప్రకటించిన సంగతి తెలిసిందే.

చరిత్ర


# కేరళలో బయటపడిన పురాతన సమాధి



కేరళలోని కసరగోడ్ జిల్లాలో ఇటీవల ఒక మెగాలిథిక్ కాలానికి చెందిన, లేటరైట్ రాతితో చెక్కిన సమాధి గదిని పురావస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ ...రణ ద్వారా ప్రాచీన దక్షిణ భారతీయుల ...త్యక్రియల సంప్రదాయాలు, వారి జీవన ...ధానం గురించి కొత్త సమాచారం లభిస్తోంది. ఈ రాతి గది ఒక పెద్ద సమాధి సముదాయంలో భాగంగా ఉంది. ఇందులో వివిధ ఆకారాలు, పరిమాణాల మట్టి పాత్రలను ఉంచి పూజా విశ్వాసాల ప్రకారం మృతులను సమాధి చేసినట్టు తెలుస్తోంది. మెగాలిథిక్ సంస్కృతి అనేది భారీ రాతి నిర్మాణాలతో గుర్తించబడే ఒక ప్రాచీన సంస్కృతి. మెగాలిథ్ అంటే పెద్ద రాయి అనే అర్థం. ఈ రాతి నిర్మాణాలు సాధారణంగా సమాధులుగా ఉపయోగించబడేవి. అవి ఎక్కువగా నివాస ప్రాంతాలకు దూరంగా నిర్మాణమయ్యేవి. పురావస్తు ఆధారాల ప్రకారం దక్షిణ భారతదేశంలో ఈ సంస్కృతి సుమారు క్రీస్తు పూర్వం 1000 నుండి క్రీస్తు శకం 100 వరకు కొనసాగింది. ముఖ్యంగా క్రీస్తు పూర్వం 600 నుండి క్రీస్తు శకం 100 మధ్య ఇది అత్యధికంగా ప్రాచుర్యం పొందింది. ఈ కాలం దక్షిణ భారతదేశంలో 'ఇనుప యుగం'గా కూడా ప్రసిద్ధి చెందింది. ఆ సమయంలో ఇనుము సాంకేతికత విస్తృతంగా ఉపయోగంలోకి వచ్చింది. తవ్వకాలలో ఇనుపతో తయారైన ఆయుధాలు, వ్యవసాయ పరికరాలు వంటి వస్తువులు బయటపడ్డాయి. ఇది ఆ కాలంలో వ్యవసాయం మరియు యుద్ధ సామగ్రి అభివృద్ధి చెందినట్లు సూచిస్తుంది. మెగాలిథిక్ సంస్కృతి ప్రధానంగా డెక్కన్ ప్రాంతంలో, ముఖ్యంగా గోదావరి నది దక్షిణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యమైన పురావస్తు స్థలాలలో బ్రహ్మగిరి, చంద్రావళి, జునాపాని, ఆదిఛనాల్లూర్ వంటి ప్రదేశాలు ఉన్నాయి. అదనంగా పంజాబ్ మైదానాలు, ఇండోగంగేటిక్ ప్రాంతం, రాజస్థాన్, గుజరాత్ తదితర ప్రాంతాల్లో కూడా ఈ సంస్కృతికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయి. మెగాలిథిక్ ప్రజల జీవన విధానం మిశ్రమ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడింది. వారు వ్యవసాయం చేయడంతో పాటు వేట, చేపల వేట, పశుపోషణ వంటి కార్యకలాపాలు నిర్వహించేవారు. కొన్ని స్థలాల్లో బయటపడిన రాతి చిత్రాలు వేట దృశ్యాలు, పశువుల దాడులు, సమూహ నృత్యాలు వంటి సామాజిక కార్యకలాపాలను చూపిస్తాయి. ఇవి వారి సామాజిక జీవితం, సంస్కృతి గురించి విలువైన సమాచారం అందిస్తాయి.


## పురాతన శిల్పకళా వైభవం

పెరూ దేశంలోని ప్రాచీన నగరం 'అలాంటేటాంబో' పురాతన శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించే అద్భుతమైన స్థలం. అక్కడ కనిపించే మెట్ల నిర్మాణం విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ మెట్లు భారీ గ్రానైట్ మేకలిథిక్ బ్లాక్‌లతో నిర్మితమయ్యాయా. పంచభుజం లేదా బహుభుజ ఆకారంలో ఉన్న ఈ రాళ్లను ఒకదానితో ఒకటి జిగ్సా పజిల్‌లా ఖచ్చితంగా అమర్చారు. ఇందులో మోర్టార్, సిమెంట్ లేదా మట్టి వంటి పదార్థాలు ఉపయోగించకుండా రాళ్లను అంత బిగుతుగా అమర్చిన తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. రెండు రాళ్ల మధ్యలో ఒక కాగితం కూడా చొరబడలేనంత ఖచ్చితత్వం అపూర్వం. ఈ బ్లాక్‌లపై నాబ్స్ (బొత్తుల్లాంటి పొడవైన భాగాలు) అనే ప్రత్యేక ఆకృతులు కనిపిస్తాయి. ఇవి కేవలం అలంకార లక్షణాలు మాత్రమే కాకపోవచ్చని పండితులు భావిస్తున్నారు. రాళ్లను ఎత్తి తరలించడానికి తాడులు లేదా పరికరాలు పట్టుకునేలా లిఫ్టింగ్ హ్యాండిల్స్‌గా ఉపయోగించి ఉండవచ్చని ఒక అభిప్రాయం ఉంది. మరికొందరు వీటిని నిర్మాణ స్థిరత్వాన్ని పెంచే షాక్ అబ్సార్బర్‌లుగా లేదా ఖగోళ గణనలకు సంబంధించిన సూచికలుగా కూడా భావిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇలాంటి నాబ్స్ నిర్మాణాలు ఈజిప్టు, మధ్య ఆసియా, జపాన్, భారత్ వంటి ప్రాంతాల పురాతన నిర్మాణాల్లో కూడా కనిపిస్తాయి. 'అలాంటేటాంబో'లోని 'టెంపుల్ ఆఫ్ ది సన్' (సూర్య దేవాలయం సమీపంలో ఉన్న 'వాల్ ఆఫ్ సిక్స్ మోనోలిథ్స్' (ఆరు ఏకశిలలతో నిర్మించిన గోడ) అనే నిర్మాణం కూడా విలక్షణమైనది. ఇందులోని నాలుగో రాయిపై కనిపించే స్టెప్పుల మోటిఫ్ దేవత విరకొచ్చా ఆరాధనకు సంబంధించి స్వర్గానికి వెళ్లే మార్గాన్ని సూచిస్తుందని భావిస్తారు. ఈ భారీ రాళ్లను సమీపంలోని క్వారీ ప్రాంతం నుంచి కొండపైకి మానవ శక్తితోనే లాగి తీసుకువచ్చారని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. రాళ్లను ఖచ్చితంగా అమర్చిన విధానం వల్ల నిర్మాణం భూకంపాలను కూడా తట్టుకునేలా ఉండేది. మెట్లు, టెర్రేస్‌లు, బహుభుజి గోడలతో 'అలాంటేటాంబో' నిర్మాణం మతపరమైన, ఖగోళ, శాస్త్రీయ అవగాహనతో రూపొందిన గొప్ప నాగరికతకు సాక్ష్యంగా నిలుస్తుంది.



## ఇసుక ఎడారిలో మహా అద్భుతం!

ఎడారి ఇసుకల మధ్య దాగి ఉన్న ప్రాచీన రహస్యాలలో ఒకటి 'సక్కారా' ప్రాంతంలో ఉన్న సెరాపియం నిర్మాణం. అక్కడ భూమి అడుగునికి దిగే మెట్ల నిర్మాణాన్ని సాధారణంగా 'స్టెప్ వెల్ ఆఫ్ ది సెరాపియం'గా పిలుస్తారు. ఇది సుమారు క్రీస్తుపూర్వం 1400 ప్రాంతానికి చెందినదిగా భావిస్తారు. ఆ కాలం 'న్యూ కింగ్డమ్' (కొత్త సామ్రాజ్యం)గా ప్రసిద్ధి చెందింది. ఈ నిర్మాణం ప్రాచీన ఈజిప్టు ఇంజినీరింగ్ ప్రతిభకు ఒక గొప్ప ఉదాహరణ. ఈ నిర్మాణానికి సున్నపు రాయిని ఉపయోగించారు. భూమి లోతుల్లోకి దింపిన రాతి మెట్లు, సమాన కోణాలతో రూపొందించిన గోడలు, మృదువుగా మెరుగుపరిచిన ఉపరితలాలు వంటివి ఆ కాలం నాటి శిల్పకారుల సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనాలు. ఈ బావి కేవలం నీటి కోసం మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక, ప్రతీకాత్మక అర్థంతో కూడా నిర్మించారని భావిస్తారు. ఈ బావి అంచున నిలబడి లోతుల్లోకి చూస్తే, అది కేవలం రాతితో చేసిన మెట్లు కాదు అనే భావన కలుగుతుంది. అది కాలగర్భంలోకి దిగి వెళ్లే మార్గంలా అనిపిస్తుంది. అందుకే ఈనిర్మాణం కేవలం బావిగా కాకుండా, జీవితం నుండి పరలోకానికి వెళ్లే ప్రతీకాత్మక రాతి మార్గంగా చరిత్రలో నిలిచిపోయింది.



# సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

### ఈనెల 18 నుంచి 30వ వరకు బస్సు యాత్ర

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణిలో గతంలో ఎన్నడు లేని విధంగా రాజకీయ జోక్యం ఎక్కువైందని, దానిని నిర్మూలించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ గతం కంటే సింగరేణిలో మితిమీరిన రాజకీయం ఎక్కువైందన్నారు. తెలంగాణకు గుండెకాయలాంటి సింగరేణి సంస్థలో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితినెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల్లో ఉంటే సింగరేణి సంస్థ పాలకులు అనాలోచిత నిర్ణయాలు మీతిమిరిన రాజకీయ జోక్యంతో నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం ఎసిబి కేసు నమోదైందని సాకుగా చూపుతూ నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సుమారు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. గుర్తింపు సంఘంగా ఈ సమస్యను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిని కాపాడుకునేందుకు అధికార యూనియన్ ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు బస్సు యాత్ర చేపట్టనుందని వీటిని సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 17,18న సింగరేణి వ్యాప్తంగా అన్నిగనులలో ధర్నాలు, నిరసనలు నిర్వహించాలని, మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుండి ప్రారంభమయ్యే సేవ్ సింగరేణి జాతా ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే జాతా ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ నెలలో కార్మిక సమస్యల పరిష్కారానికి దశలవారీగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి.సుధాకర్‌రెడ్డి, ఆసిఫ్‌పాషా పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'పది' పరీక్షల నిర్వహణ



### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు డిమాండ్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని స్కూళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి రాజు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతున్న పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో మాస్ కాపింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వని ప్రైవేట్ స్కూల్ పై యజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే వేసవికాలం కావడంతో విద్యార్థులకు తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు అలాగే విద్యార్థులు 10 నిమిషాల లేటుగా వచ్చిన అనుమతించాలని కోరారు. సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి కే.లక్ష్మ ణ్, జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలపై 16న కలెక్టరేట్ ఎదుట ధర్నా

### సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం పిలుపు




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెరిగిన నిత్యావసారల ధరలపై ఈ నెల 16న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సదానందం పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ మగ్దుం భవన్ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన పార్టీ నిర్మాణం పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను సదానందం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో పార్టీ సభ్యత్వం పెంచే విధంగా అదే విధంగా ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని, సామ్రాజ్యవాద దేశమైన అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధాన్ని ఖండిస్తూ, అధిక ధరల పెరుగుదల విషయంపై పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ కు మెమోరండం ఇవ్వడం జరుగుతుందనీ, పార్టీ ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# హక్కుల పరిరక్షణకు మహిళలు పోరాడాలి

### మహిళా చైతన్యమే సామాజిక మార్పునకు నాంది

### ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది పులుకుతుందని, మహిళల కోసం రూపొందించిన రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షించబడాలంటే ఐక్య పోరాటాలు చేయాలని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్క్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం భద్రాది జిల్లాలో ఎఐటియుసి మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం, మెయిన్ హాస్పటల్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఐటి జిడిఎం రాజ్యలక్ష్మి, పద్మ, డా.రాజీవ్ తేజ్, స్టాఫ్‌నర్సు విజయలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి రాజ్యలక్ష్మి, డా. రాజీవ్ తేజ్ మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదనే విధంగా ఉండాలన్నారు. అత్యంత సమర్థవంతంగా చాకచక్యంగా విధులు నిర్వహించాలన్నారు. ఇటు ఉద్యోగ బాధ్యతలు, ఇంటి బాధ్యతలను శక్తి వంచనే లేకుండా సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్న మహిళలు నిజంగా బలవంతులని తెలిపారు. అదే విధంగా పివికే 5 ఇంక్లైన్, అండర్ గ్రౌండ్ మైన్‌లో 10 మంది మహిళా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకముందు కూడా సింగరేణిలో మహిళా సాధికారత వాతావరణం ఉంటుందని, సంస్థ ఉన్నతిలో మహిళా పాత్ర ఉన్నతమైనదిగా ఉండేలా నడుచుకోవాలని హితవు పలికారు. సింగరేణి యాజమాన్యం మహిళా సౌకర్యాల కోసం క్రేచ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు వారికి తెలిపారు. కార్యక్రమంలో ఉషా, సౌమ్య, రజిత, శారద, రామా, పూజితతో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొనగా, ఎఐటియుసి ఉపాధ్యక్షులు క్రిష్టాఫర్, సహాయ కార్యదర్శి రాము, అర్గనైజింగ్ కార్యదర్శులు వినిత్, రవీందర్, నాగయ్య, శ్యాం రంజిత్, రామకృష్ణ, అనంతలక్ష్మి, సరిత, డా.వినూత్న, డా. సువర్ణరేఖ, కృష్ణవేణి, పుష్ప, మౌనిక, వరుణ్యా, మమతా, కళ్యాణి, నాగమణి, నాగగీతతో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 24గంటల త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** వ్యవసాయానికి నిరంతరాయంగా 24గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఆళ్లపల్లి సబ్ స్టేషన్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి కొమరం హన్మంతరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పరమ ఇమ్మానియేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్ద వెంకటాపురం సర్పంచ్ వజ్జ ఉమా పాల్గొన్నారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామా ల రైతులు త్రీఫేజ్ విద్యుత్ ఆధారంగా కిన్నెరసాని వాగునీరు, బోర్ల ద్వారా మొక్కజొన్న, మిర్చి తదితర పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే తరచూ విధిస్తున్న విద్యుత్ కోతలు, పరిమిత గంటల సరఫరా, అధికలో వోల్టేజ్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోతున్నాయన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమెరాండాన్ని విద్యుత్ శాఖ ఏఈ, సబ్ ఇంజనీర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయకార్యదర్శులు నరేడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, వజ్జ చిరంజీవి, దీకొండ మల్లేష్, గౌరబోయిన సీత, పాయం బాయమ్మ, మద్దెల వెంకటేశ్వర్లు, కసనబోయిన నరేష్, కండె రాంబాబు, ఎల్లబోయిన నవీన్, కుంట వీరభద్రం, ఎల్లబోయిన ఐలయ్య, సనప రవికుమార్, చింతకాయల సతీష్, పూనెం వెంకటేష్, ఎట్టి రాజు, రేసు సురేందర్, నరేడ్ల వెంకన్న, నరేడ్ల శివ పాల్గొన్నారు.





## అక్రమంగా వాడుతున్న గృహ వినియోగ సిలిండర్లు సీజ్

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో రాయితీ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న ఏడు సిలిండర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పట్టణం లోని బస్టాండ్ ప్రాంతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శేఖర్ టిఫిన్ సెంటర్ వద్ద నాలుగు, కనకరాజు టిఫిన్ సెంటర్ వద్ద మూడు డొమెస్టిక్ సిలిండర్లను గుర్తించి సీజ్ చేశారు. రాయితీ సిలిండర్లను అక్రమంగా రీఫిల్లింగ్ చేయడం, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం గృహ వినియోగ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి రూ.8కోట్ల ధాన్యం ఎగవేత

### మిల్లు యజమానుల అరెస్టు

**ప్రజాపక్షం/జన్నారం :** ప్రభుత్వానికి అందజేయాల్సిన సుమారు రూ.8కోట్ల విలువైన ధాన్యం సొమ్మును ఎగవేసిన కేసులో జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన రైస్ మిల్లు యజమానులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం లక్ష్మి నరసింహా మోడ్రన్ రైస్ మిల్లు నిర్వాహకులు యాదగిరి లక్ష్మి కళ్యాణి, యాదగిరి స్వదేశీ రావును అదుపులోకి తీసుకున్నట్లు లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు. వీరు 2022 నుండి 2024 వరకు సేకరించిన ధాన్యానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వానికి చెల్లించకుండా ఎగవేసినట్లు గుర్తించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీకళ పోలీసుల సహకారంతో కలమడుగుకు చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెల్లడించారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/కౌటాల :** కౌటాల మండలానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డిసిసి మాజీ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. మాంతయ్యతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి నాయకులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వీర్దండి సర్పంచ్ వసాకే బండు, గురుడుపేట సర్పంచ్, ఉపసర్పంచ్ కాళిదాస్, కన్కి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ అభిలాష్ సహా పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆత్రం సుగుణ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ దండే విఠల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

### ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యూ), సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్, ప్రజాపంథా డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గ్యాస్ కంపెనీలు పెంచిన వంట గ్యాస్ బండ ధర రూ.60 నుండి 11450 వరకు పెంచి ప్రజలపై భారం వేయటాన్ని, ప్రగతిశీల మహిళా సంఘం, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తున్నవి.పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యూ), సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా)ఆధ్వర్యంలో తేదీ,11.3.2026 బుధవారం రోజున జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్‌లో సిలిండర్ రోడ్డుపైన పెట్టి నిరసన వ్యక్తం చేయడమైనది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్నలు మాట్లాడుతూ ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఒక సాకు చెబుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తనకేమీ పట్టనట్లు వ్యవహరించటం ప్రజావ్యతిరేకమని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పిఒడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మి ,నాయకులు గోదావరి, గంగామణి, చిట్టి, రుక్మ, కవిత, లక్ష్మి ,టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి ఆర్.రామ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, ఎండిగపూర్, గంగాధర్, భీమవ్వ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు. . చికిత్స పొందుతూ ఒకరి మృతి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** మండలంలోని బెజ్జొరా గ్రామానికి చెందిన శ్రీరాం రవి కాంగ్రెస్ పార్టీ కాన్స్టెన్సీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కష్ట కాలంలో సోషల్ మీడియా ద్వారా సేవలందించిన యువనాయకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ఆగస్టు 10న కొత్తగూడెంలో చోటుచేసుకుంది. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావటంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం ఇంటికి తీసుకవచ్చి వైద్యుల సూచనల మేరకు కుటుంబ సభ్యులు సేవలందించారు. కోలుకుంటున్నా సమయంలో శ్వాస ఇబ్బందితో మంగళవారం తుదిశ్వాస విడిచారు. బుధ వారం రవి అంత్యక్రియలకు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి గడ్డం వివేక్



**ప్రజాపక్షం/చెన్నూర్ :** రాష్ట్రంలో రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ ప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్‌పర్సన్ పాపి రెడ్డి, కమిటీ సభ్యులచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు రుణమాఫీ కింద రూ.23 వేల కోట్లు జమ చేశామని, రైతు భరోసా కోసం రూ.9వేల కోట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజక వర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, బస్ డిపో ఏర్పాటుకు ఉన్న భూ వివాదాన్ని త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని, వేసవిలో నీటి సమస్య రాకుండా రూ.45కోట్లతో ప్రత్యామ్నాయ పనులు చేపడుతున్నామని చెప్పారు. అంతకుముందు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను మంత్రి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పట్టణంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి, గిరిజన ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, ఎసిపి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అట్రాసిటి బాధితులకు సత్వర న్యాయం

### కలెక్టర్ కె.హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి బాధితులకు సత్వరమే న్యాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసి) సమావేశాన్ని ఆమె నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ డిఎస్పి వహీదుద్దీన్‌తో కలిసి పోలీస్, రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులతో కేసుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని వేగంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. 2025 సంవత్సరంలో జిల్లాలో 31 కేసులు నమోదు కాగా, 2026లో ఇప్పటివరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మూడు, కాగజ్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలో మూడు కేసులు నమోదయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ కేసులను త్వరగా విచారించి నిందితులకు చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల 30వ తేదీన మండల కేంద్రాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి అశోక్, ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్, డివిఎంసి సభ్యులు కేశవరావు, సిడాం అర్జున్, గంగుబాయి, గణేష్ పాల్గొన్నారు.



## ప్రతీ మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రతీ మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మహిళలకు ఆర్థిక అంశాలపై పట్టు సాధించడం అత్యంత అవసరమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిలు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమంను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి హేమభార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, కలెక్టర్ ప్రతిమాసింగ్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్దిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు శాలువ, మెమెంటోలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్లు కానుగు రాధిక భూపతి రాజ్, మాచునూరి లక్ష్మి , జడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్‌డిt శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి,షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి విజయలక్ష్మి , గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, మహిళ అధికారులు, అంగన్‌వాడి, ఆశా వర్కర్ల మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### అంకోలి పిహెచ్‌సి డాక్టర్ నరేందర్ జక్కుల

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్ :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అంకోలి పిహెచ్‌సి డాక్టర్ నరేందర్ జక్కుల అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం బంగారిగూడ కెజిబివిలో బుధవారం ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ జక్కుల విద్యార్థులకు సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంకోలి వైద్య బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ''ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'' బాధ్యతగా కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, లక్ష్మణచందా మండలం పొట్టపల్లి(కె) గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు,అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసారాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి,తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా,గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్,డిఇఓ భోజన్న, జెడ్పి సిఇఓ శంకర్,ఆర్‌బ్ల్యూఎస్ ఇఇ సందీప్,తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ రాధా రాథోడ్,గ్రామ సర్పంచ్ ముఖేష్,పంచాయతీ కార్యదర్శి ప్రియాంక,ఇతర అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు



**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అధ్వర్యంలో జరుగగా ముఖ్యఅథితిగా ఎమ్మెల్యే రోహిత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా 41 ఎజెండా అంశాలను సభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు అంగీకరించారు. 8వ వార్డు కౌన్సిలర్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ నూతన బస్టాండ్‌తో పాటు రెవెన్యూ డివిజన్‌కు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత మాట్లాడుతూ 5వ వార్డులో నీటి ఎద్దటి ఉన్నందున మినీట్యాంకుల నిర్మాణం చేపట్టాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత గణేష్‌తో పాటు కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్‌కుమార్, గుగ్లోతు రవి, బైరం స్వప్నకుమార్, పుట్టి సందీప్, గజవాడ నాగరాజు, శంకర్ గౌడ్, దేవుని రంజిత్, మద్దెల మాదవి రమేష్, డాకి శ్యామల స్వామి, కమీషనర్ శ్రావణ్, మేనేజర్ రఘువరన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## జనగణన విధులను పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జనగణన విధులను పక్కాగా నిర్వహించాలని అప్పుడే ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారముంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సెన్సస్ 2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములయ్యే తహసీల్దార్లకు, సంబంధిత శాఖల అధికారులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈనెల 13 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రేనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ 2011లో చివరిసారి జనాభా గణన జరిగిందని గుర్తు చేశారు. వాస్తవానికి 2021లో ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా కరోనా తీవ్రతతో నిర్వహించలేదన్నారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ కరోనా తీవ్రతతో నిర్వహించలేదన్నారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బోధన్, ఆర్మూర్ సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వి, ఆర్డీఓ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

## పోచారంలో రూ.6లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో ఉపాధి హమీ పథకం నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.3లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, మరో రూ. 3లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ నీరడి జ్యోతి రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే గ్రామ శివారు నుంచి రాకపోకలు సులభమవ్వడంతో పాటు పారిశుద్ధ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ పాల్గొని, మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** మండలంలోని తల్వేద,లంగ్డాపూర్, వెంగ్వాపేట్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ''తల్వేద'' గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్.హెచ్.జి (విఓ) భవన నిర్మాణానికి రూ.12 లక్షలతో, అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.10లక్షలతో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.''లంగ్డాపూర్'' గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్.హెచ్.జి (విఒ) భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెంగ్వాపేట్ గ్రామంలో రూ.20లక్షలతో (రెండు) వర్కింగ్ షెడ్‌ల నిర్మాణానికి,రూ.12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణానికి,రూ.45లక్షలతో జెడ్ పిహెచ్‌ఎస్ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం వెంగ్వాపేట్ గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధుల తోనే జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఎన్నో గ్రామాల్లో మహిళా సంఘాలకు చెందిన వారు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి పి.ఓ భవనాలు షెడ్‌లు కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,జిల్లా,పట్టణ,మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు,విద్యార్థులు, జిల్లా, మండల అధికారులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాసాలు శాంతి సౌహార్దతకు మార్గం : మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు అంజాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఈ నెలలో ముస్లిం చేసే ప్రార్థనలు ,ఉపవాసాలు, సమాజంలో శాంతి సౌహార్దతకు మార్గం చూపుతాయని అన్నారు. ప్రపంచంలో కొన్ని గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు ఎంతో అందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. యుద్ధ ప్రభావంతో నిరపరాధ చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు పడుతున్న కష్టాలను చూస్తే బాధ కలుగుతుందని తెలిపారు. త్వరంలోనే ఈ యుద్ధ పరిస్థితులు ముగిసి ప్రపంచంలో శాంతి నెలకొనాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలపై భారం పడుతున్నాయని హారీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో గ్యాస్ సిలిండర్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ముస్లిం సోదరులపై ప్రభావం చేపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, ముక్కీమ్, టిఎన్‌జిఒస్ మాజీ అధ్యక్షుడు రాజేందర్, సాబెర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రతిమసింగ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/మనో-హరాబాద్ :** మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్ ను బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, శివంపేట బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రమణగౌడ్, మెదక్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి, కలెక్టర్‌ను శాలువాలతో సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడను కూల్చి వేసిన రెవెన్యూ అధికారులు

**ప్రజాపక్షం/హత్నూర :** పేదలకు ఇళ్ల స్థలాలు కోసం ఇచ్చిన భూముల్లో పారిశ్రామిక వేత్త కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసిన ప్రహరీ గోడను బుధవారం రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి. హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామ పంచాలతీ పరిధిలోని సర్వే నంబర్ 57 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2013 లో 37 మందికి ఇండ్ల స్థలాలకు పట్టాలు కేటాయించింది. ఇట్టి భూములో పారిశ్రామికవేత్త ప్రహరీ గోడ నిర్మిచినందులకు రెవెన్యూ అధికారులు ప్రహరీ గోడను కూల్చివేశారు.

## కుల వృత్తులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు : జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలోని కుల వృత్తుల కార్పోరేషన్ల ద్వారా కుల వృత్తులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. వెనుక బడిన కులాలను ప్రోత్సహించటంలో భాగంగా వడ్డెర ఫెడరేషన్‌కు రానున్న బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం జీవన్ రెడ్డి ప్రత్యేక లేఖను రాసి మాట్లాడారు. కుల వృత్తుల కార్పోరేషన్లకు నిధుల కేటాయింపు చేపట్టకపోవడంతో కార్పోరేషన్ల ఏర్పాటు లక్ష్యం ఆశించిన మేరకు ఫలితాలు సాధించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగంలో వడ్డెర కులస్థులపై ఎక్కువగా ఆధారపడి ఉండగా ఆడ, మగ తారతమ్యం లేకుండా కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. అలాంటి వడ్డెర కులస్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## నూతన పుష్కర ఘాట్లను మంజూరు చేయాలి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల :** రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జగిత్యాల నియోజకవర్గంలో నూతన పుష్కర ఘాట్లు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో గోదావరి పుష్కరాల సందర్భంగా ఇదివరకే ఉన్న రాయికల్ మండలంలోని బోర్నపల్లి, బీర్పూర్ మండలంలోని కమ్మునూర్ పుష్కర ఘాట్లను సకల సౌకర్యాలతో మరమ్మతులు చేపట్టాలన్నారు. అలాగే రంగసాగర్, మంగేళ, చిట్టపేట గూడెం, రేకులపల్లి, చిన్న కొల్వాయి గ్రామ సమీపాల్లో ఉన్న గోదావరి పరివాహక ప్రాంతాల్లో నూతన పుష్కర ఘాట్లను మంజూరు చేయాలని కోరారు. నూతన పుష్కర ఘాట్ల ఏర్పాటుతో భక్తులకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బిజెపి నిర్లక్ష్యంతో 'ఆర్ఎఫ్‌సిఎల్'కు నష్టం

పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని ఆర్ఎఫ్‌సిఎల్ పరిశ్రమను సరైన నిర్వహణ లేకుండా నడుపుతున్నారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో జరుగుతున్న పరిపాలన తప్పిదాలు, నిర్వహణలో నిర్లక్ష్యంపై కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ మంత్రి జేపీ నడ్డాకు పలుమార్లు లేఖలు రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సిఎల్‌లో 70 శాతం మాత్రమే ఉత్పత్తి కొనసాగుతుందన్నారు. సంస్థ కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు మార్చాలని కోరిన పట్టించుకోవడంలేదన్నారు. కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాద్‌కు మార్చడం వల్ల ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. దీనివల్ల సంస్థ నిర్వహణపై మరింత ప్రభావం పడుతుందన్నారు. గతంలో మూతపడిన ఎఫ్‌సిఐ పరిశ్రమ స్థానంలో ఆర్ఎఫ్‌సిఎల్ ఏర్పాటుకు మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి(కాకా) ఎంతో కృషి చేశారని, దీనివల్ల స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు ఉత్తర రాష్ట్రాలకు ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి యూరియా సరఫరా జరుగుతుందన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వంలో యూరియా ఉత్పత్తి, సరఫరా నిర్వహణలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, దీనివల్ల రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట :ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గంగాధర :** తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలం కొండన్నపల్లి, హిమ్మత్‌నగర్, చిన్నాచంపల్లి, ఉప్పరమల్యాల, గోపాలరావుపల్లి, చర్లపల్లి(ఆర్), ర్యాలపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఒక కోటి పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఇస్లాంపూర్ లో ఎల్లమ్మ దేవాలయం ప్రహారీగోడ, సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి అనంతరం మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎంపిడివో దమ్మని రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచులు రేండ్ల శ్రీనివాస్, దానె అనసూర్య, ఓదెలు, ఎట్టెపు కనుకయ్య, మల్యాల వినయ్ సాగర్, బీర్ల ఆనందం, గుడి రజిని ప్రవీణ్, బారాజు ప్రభాకర్ రెడ్డి, బాసవేణి శ్రీనివాస్, ఆరె తేజశ్రీ, రాజశేఖర్, దాసరి శంకరయ్య పాల్గొన్నారు.

## 166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం :కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఆర్‌డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్‌డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.



# గిరిజన గ్రామాల రవాణాకు ప్రత్యేక నిధులు

ప్రగతి ప్రణాళికలో సిఎం ఆదేశాలు అమలు చేయాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను అధికారులు తూచ తప్పకుండా పాటించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించుకుని 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కలెక్టర్ ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థలకు కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు తన వంతుగా కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. అధికారులు బాధ్యతతో మెదులుతూ ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో భాగస్వాములు కావాలన్నారు. 2027లో జరుగనున్న గోదావరి పుష్కరాలకు నిధుల కొరత లేకుండా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కోరినట్లు మంత్రి వివరించారు. గతంలో పుష్కరాలు జరిగిన సమయంలో ప్రభుత్వం ముందస్తుగా నిర్ణయాలు తీసుకోకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఈసారి పుష్కరాలకు ప్రభుత్వం ముందుగానే పనులు పూర్తి అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా సాగునీటి సమస్య పరిష్కారానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ప్రత్యేక నిర్వహిస్తామన్నారు. గిరిజన సంక్షేమ మంత్రిగా జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలు, తండాలకు రావాణా సౌకర్యం కోసం నిధుల మంజూరికి కృషి చేస్తానన్నారు. జగిత్యాల సమీపంలోని చెల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వివరించారు. రానున్న మూడేళ్లలో అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడానికి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారు మానుకోవాలని హితవు పలికారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని నూతనంగా ఎన్నికైన నాయకులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పెల్లి, రాయికల్ మున్సిపల్ చైర్ పర్సన్లు, చైర్మన్లు సమిండ్ల వాణి, వేముల నాగలక్ష్మి , వసంత, లింబాద్రి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యతోపాటు నైపుణ్యం తప్పనిసరి

టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా



**ప్రజాపక్షం/కరీంనగర్ :** ప్రస్తుత రోజుల్లో విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని, అప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు "అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మార్కులతో పని లేదని, మంచి స్కిల్స్ కనబరిచిన వారే రాణించగలరని అన్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్" (ఏ.ఈ.డి.పీ) కోర్సుల ద్వారా విద్యార్థులకు చదువుతో పాటు వృత్తివిద్య, నైపుణ్య రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది 1200 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకొని, పలు రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 8 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఏఈడీబీ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఏ.ఈ.డి.పిపై అధ్యాపకులకు త్వరలో శిక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ప్రోత్సహించి ఏఈడిపి కార్యక్రమంలో 100 శాతం సీట్లను నింపాలని కోరారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, విద్యార్థులు పలు రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కళాశాలల నుండి విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకుని వెళ్లాలని తెలిపారు. ఏఈడిపి ద్వారా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాల విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం నేర్చుకొని భవిష్యత్తులో స్థిరపడడానికి ఏఈ డిపి ఒక మంచి వేదిక అని అన్నారు. శాతవాహన వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఏఈడిపి కార్యక్రమాలపై యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా అనేక మంది విద్యార్థులకు ఏఈడిపి కార్యక్రమం ద్వారా శిక్షణలు ఇప్పించి తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, శాతవాహన రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# డంప్‌యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/కరీంనగర్ :** పట్టణంలో డంపు యార్డు ప్రజలకు పెద్ద సమస్యగా మారిందని, త్వరలోనే డంపు యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, పలువురు కార్పోరేటర్లతో కలిసి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి పోన్నం ప్రభాకర్ కరీంనగర్ నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును సందర్శించారు. డంపు యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను యంత్రాల పని తీరును తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం పేరుకు పోయిన చెత్త టన్నుల వివరాలు డంపు యార్డు ప్రక్షాళన చర్యలపై కమీషనర్ ప్రఫుల్ దేశాయ్‌ని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డంపుయార్డు ప్రక్షాళన వేగవంతం చేసి, స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... పెద్ద నగరాల్లో చెత్త సేకరణ వ్యర్థాల తరలింపు సమస్యగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం వీటి ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డంపింగ్ యార్డు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లామని, డంపు యార్డు తొలగింపుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి రోజు వచ్చే చెత్తను కూడ ఎప్పటికప్పుడు బయోమైనింగ్ ప్రక్రియ చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. మరో నూతన ఏజెన్సీ వారు డంపుయార్డు బయోమైనింగ్ చేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. కమీషనర్, జిల్లా కలెక్టర్ కు డంపుయార్డు తొలగింపు కు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. స్థానిక ప్రజలకు డంపు యార్డు ద్వారా శ్వాసకోశ సంబంధ వ్యాదుల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. పట్టణ ప్రజా ప్రనిధులుగా రాజకీయాలకు అతీతంగా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కేంద్ర మంత్రి కట్టర్ జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక చర్యలు తీస్కోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, స్థానిక కార్పోరేటర్లు భూమయ్య, పలువురు నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనపై తహసీల్దార్, ఎంపిడిఒలకు శిక్షణ తరగతులు

జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం సెన్సెస్ 2027 ప్రక్రియపై తహసీల్దార్, ఎంపిడివోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనాభా గణన దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రజల సంఖ్య , వయస్సు, లింగం, విద్య, ఆర్థిక స్థితి వంటి వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వ ప్రణాళికలు రూపొందించడానికి ఈ గణన ఉపయోగపడుతుందన్నారు. రెండో దశలో జనాభా వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈ సారి గణనప్రక్రియ డిజిటల్ విధానంలో మొబైల్ యాప్ ద్వారా నిర్వహించున్నట్లు పేర్కొన్నారు. అధికారులు శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకొని గణనను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, డీఆర్డీవో జయదేవ్‌ఆర్య, సిపిఓ దశరథ్, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ సెన్సెస్ అధికారి రమాదేవి , ఉష తదితరులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.65,07,540 విలువ గల 65 కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గి, పేద కుటుంబాలకు పెద్ద సహాయంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల డివిజన్‌ల అభివృద్ధికి ప్రాధాన్యం



నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** శివారు ప్రాంతాలు... విలీన గ్రామాల డివిజన్లను ప్రాధాన్యతగా తీస్కోని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా కరీంనగర్‌లో బుధవారం 19, 20, 21, 22, 23 డివిజన్లతో పాటు 40 వ డివిజన్‌లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లతో నగరపాలక సంస్థ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొదటగా 40వ డివిజన్ హనుమాన్ నగర్ ప్రాంతంలో స్థానిక కార్పోరేటర్ నలువాల పప్పులత రవీందర్‌తో కలిసి 5 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. 22వ డివిజన్ విద్యానగర్‌లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్ బండ రమణారెడ్డితో కలిసి రూ.30 లక్షల నిధులతో పలు డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. 21వ డివిజన్ శ్రీరాంనగర్ కొత్త యాసువాడలో కార్పోరేటర్ వరాల నర్సింగంతో కలిసి రూ.10 లక్షల నిధులతో ఆర్‌సిసి పైపులైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. 19వ డివిజన్ రేకుర్తిలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్థానిక కార్పోరేటర్ సుధగాని మాధవి కృష్ణ గౌడ్‌తో కలిసి రూ.5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్ రేకుర్తి బృందావన కాలనీలో కార్పొరేటర్ పర్వతం మల్లేషంతో కలిసి రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. 23వ డివిజన్ సీతారాంపూర్ లో కార్పోరేటర్ గుమ్మడి రాజ్ కుమార్‌తో కలిసి రూ.17.50 లక్షల నిధులతో సీతారాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రహారీగోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి విద్యార్థులను కలిశారు. పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులకు బోధిస్తున్న వివరాలను, మధ్యాహ్నం భోజనం అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యానగర్ కాలనీ రూ.27 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. డివిజన్ల వారిగా చేపట్టిన పనులు వెంట వెంటనే ప్రారంభించి వేగవంతం పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ డివిజన్‌లలో పలు డ్రైనేజీ సమస్యలు, రోడ్ల సమస్యలు తనిఖీ పరిశీలించారు. డివిజన్‌లలో పారిశుధ్య కార్యక్రమాల్లో భగంగా డ్రైనేజీలలో సిల్టును తొలగించడంతో పాటు ఖాళీ స్థలాలు, పరిసర ప్రాంతాలను కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల డివిజన్లలో అధిక సమస్యలు ఉంటాయని, వాటిని దశల వారీగా మా పాలకవర్గంలో పరిష్కరిస్తామని తెలిపారు. దశలవారీగా పరిష్కరించేలా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. పలువురు కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, జెసిబి పట్టివేత



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని సాతారం కేంద్రంగా అక్రమంగా సాగుతున్న ఇసుక రవాణాపై రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. మంగళవారం రాత్రి సమయంలో అక్రమంగా టిప్పర్‌లో జెసిబి సహాయంతో ఇసుకను లోడ్ చేసి తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న టిప్పర్ను జెసిబిని రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. ఇసుక అక్రమ రవాణాపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యం గా ఉంచి దాడులు చేసి పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అన్నారు.

# వీర్లపల్లి రోడ్డును నూతనంగా నిర్మించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రజా సంక్షేమమే ధ్యేయమని గద్దెనెక్కిన పాలకులు నిత్యం ప్రమాదాల బారిన పడి ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న అటు పాలకులు కాని ఇటు ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21, 22, డివిజన్ల పరిధిలో గల వీర్లపల్లి, లక్ష్మీ పురం రోడ్డుపై నిరంతరం మార్కండేయ కాలనీ, దుర్గానగర్, అడ్డగుంటపల్లి, లూర్దు నగర్, శాంతి నగర్, గౌతమి నగర్ ఎల్కలపెల్లిగేట్ నుండి అనేక మంది సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులు డ్యూటీలకు వెళుతుంటారని, ప్రజలు తమ అవసరాల కోసం ఇదే మార్గం గుండా ప్రయాణిస్తుంటారని ఆయన తెలిపారు. కార్మికులే కాకుండా వివిధ పాఠశాలలకు, కళాశాలలకు కూడా అనేకమంది విద్యార్థులు ఈ దారి నుండే ఆటోలలో, స్కూల్ బస్‌ల్లో వెళుతుంటారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం, గోదావరిఖనిలో ముఖ్యమైన ఈ రోడ్డును పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ గోడ పక్కనుండి ఐదు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును వెంటనే నూతనంగా నిర్మించి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని రామగుండం ఎంఎల్‌ఏను, మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# దేవాలయ భూమిని కాపాడాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన ఎండోమెంట్స్ భూమిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కోరుట్ల పట్టణంలోని సర్వే నంబర్ 1497లో సుమారు 3.17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి ఎండోమెంట్స్ శాఖ పరిధిలో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ భూమి దేవాలయ అభివృద్ధి, ఆలయానికి సంబంధించిన అవసరాల కోసం ఉపయోగపడాల్సి ఉండగా, కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆయన పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన విలువైన భూములపై ఇలాంటి ఆక్రమణలు జరగడం ఆలయ పరిపాలనకు నష్టం కలిగించడమే కాకుండా భక్తుల మనోభావాలను కూడా దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ శాఖ, ఎండోమెంట్స్ అధికారులతో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ఆ భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి (డిమార్కేషన్ చేసి), జరిగిన ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌లను కోరారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా తగిన రక్షణ చర్యలు కూడా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి దేవాలయ ఆస్తిని పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అధికారులను కోరారు.

ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
గురువారం
12-03-2026
www.prajapaksham.in

‘‘వదలా’ అనే సినిమా కొత్తగా ఉంటుంది. సినిమాల్లో ఇంకా నాకు మనుగడ లేదు అనుకున్న సమయంలో వదలా ప్రాజెక్టు వచ్చింది. సినిమా కథ చాలా కొత్తగా ఉంటుంది. అందరిని ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంటుంది. నిజానికి కథ జగపతిబాబు చాలా ఇంట్రెస్టింగ్‌గా తీసుకొచ్చారు.ఈరోజుల్లో కూడా ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు ఇంతలా సహకరిస్తారని అనుకోలేదని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు.’

# లీల



## ‘డేవిడ్ రెడ్డి’లో మనోజ్ న్యూ అవతార్

మంచు మనోజ్.. వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు కొత్తదనంతో ప్రేక్షకులను ఆయన ఆకట్టుకుంటుంటారు. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో ఆయన చేసిన పోస్ట్ ఫ్యాన్స్ సహా ప్రేక్షకులను, సినీ వర్గాలను ఆకర్షిస్తున్నాయి. మనోజ్ తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించిన అప్‌డేట్‌ను ఆయన షేర్ చేసుకున్నారు. రాబోయే సినిమాల కోసం గత మూడు వారాలుగా కఠినంగా శ్రమిస్తున్నానని ఆయన ఈ పోస్ట్‌లో వెల్లడించారు. అలాగే ఆయన పోస్ట్ చేసిన వర్కవుట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నటుడిగా మనోజ్ చూపిస్తోన్న పట్టుదల, కృషిని అందరూ అభినందిస్తున్నారు. ఆ పోస్ట్‌లో మనోజ్ తన తీసుకున్న నిర్ణయం గురించి మాట్లాడారు. కేవలం కష్టం మాత్రమే, అని ఆయన రాశారు. ఇదే క్రమంలో యాక్షన్ సినిమాలు చేయడం ఎంత కష్టమో కూడా ఆయన వివరించారు. కెమెరా ఎప్పుడూ అబద్ధం చెప్పదు, అని ఆయన అన్నారు.ఇకపై కేవలం లుక్ కోసం కాకాకుండా..శక్తి, సహనాన్ని పెంచుకోవడం పైనే తాను దృష్టి పెట్టానని ఆయన చెప్పారు. తన లక్ష్యం ధృడమైన వ్యక్తిలా తయారవడం అని పేర్కొన్నాడు. ఈ అప్‌డేట్‌ను వీక్ 3 అని పేర్కొంటూ, ఈ ప్రయాణం ఇప్పుడే మొదలైందని, కానీ కేవలం 21 రోజుల్లోనే తాను పూర్తిగా వేరే వ్యక్తిలా అనిపిస్తున్నానని మనోజ్ తెలియజేశారు.ఇటీవల విడుదలైన చిత్రాలతో మంచు మనోజ్ మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన మిరాయ్ సినిమాతో కమ్‌బ్యాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆయన శక్తివంతమైన విలన్ పాత్ర అయిన మహాబీర్ లామా..‘బ్లాక్ స్వోర్డ్‌గా కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా మనోజ్ చేసిన పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌కు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలు లభించాయి. తన పాత్రల్లో ఆయన చూపించిన శారీరక శక్తి, భావోద్వేగ నిబద్ధత మరోసారి ఈ సినిమాతో స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు మంచు మనోజ్ చేస్తోన్న డేవిడ్ రెడ్డి మూవీ తన కెరీర్‌లో అత్యంత భారీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. ఈ భారీ పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామాను హనుమ రెడ్డి యెక్కంటి తెరకెక్కిస్తున్నారు. నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోతుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 1897–1920 మధ్య బ్రిటిష్ వలస పాలన కాలంలో జరిగే కథతో డేవిడ్ రెడ్డి సినిమా రూపొందుతోంది. అణచివేతకు ఎదురు తిరిగే ఒక ధైర్యవంతుడైన యోధుడి జర్నీని ఇందులో చూపిస్తున్నారు. అంతర్జాతీయ నటి మారియా ర్యాబోషాప్కా కీలక పాత్రలో నటిస్తోంది.

## విడుదలకు సిద్ధమైన ‘రేపు ఉదయం 10 గంటలకు’




సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. ‘ఓ పిట్ట కథ’, ‘అన్నపూర్ణ ఫోటో స్టూడియో’ సినిమాలకు దర్శకత్వం వహించిన చెందు ముద్దు నుంచి వస్తున్న తాజా సస్పెన్స్ థ్రిల్లర్ ‘రేపు ఉదయం 10 గంటలకు’. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో విడుదలవుతోన్న చిత్రమిది.‘రేపు ఉదయం పది గంటలకు’ సినిమాలో అభినవ్ గోమటం, హెబ్బా పటేల్, చైతన్య రావు, కిరీటి దామరాజు, వాసు ఇంటూరి, సాహితి అవంచ, మోహిత్ ప్రధాన తారాగణం. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే గడియారాన్ని హైలైట్ చేశారు. టైటిల్ వెనుక ఒక క్లాక్, నటీనటులు అందరి వెనుక మరొక క్లాక్ ఉన్నాయి. టైటిల్ వెనుక గడియారంలో పది గంటలు చూపిస్తే... ఆర్టిస్టుల వెనుక గడియారంలో రెండు గంటల సమయాన్ని చూపించారు. వీటి వెనుక కథ తెలియాలంటే టీజర్, ట్రైలర్ విడుదల వరకు వెయిట్ చేయాలి. చెందు ముద్దు దర్శకత్వం వహించిన ‘రేపు ఉదయం పది గంటలకు’ సినిమాను రామ్ వీరపనేని నిర్మిస్తున్నారు. త్వరలో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చిత్ర బృందం బిజీగా ఉంది. అభినవ్ గోమటం, హెబ్బా పటేల్, చైతన్య రావు, కిరీటి దామరాజు, వాసు ఇంటూరి, సాహితి అవంచ, మోహిత్ తదితరులు నటించిన ‘రేపు ఉదయం పది గంటలకు’ చిత్రానికి సమర్పకులు: మాంగో మాస్ మీడియా, సినిమాటోగ్రాఫర్: సునీల్ కుమార్ నామా, సంగీత దర్శకుడు: ప్రిన్స్ హెన్రీ, ఎడిటర్: డి. వెంకట ప్రభు, పీఆర్వో: పులగం చిన్నారాయణ, నిర్మాత: రామ్ వీరపనేని, దర్శకుడు: చెందు ముద్దు.



## 26న ‘గోట్’ విడుదల

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ జెష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. త్వరలోనే ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్ స్టోన్‌గా నిలుస్తుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుంది. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది’ అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ.

## 13న ‘బంగారు బొమ్మ’ పాట రిలీజ్



మేమ్ ఫేమస్ తో విజయాన్ని అందుకున్న సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా ‘గోదారి గట్టు పైన’ తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రేడ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలోని థర్డ్ సింగిల్ బంగారు బొమ్మ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ పాట మార్చి 13న రిలీజ్ కానుంది. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ లవ్లీ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి నాగ వంశీ కృష్ణ మ్యూజిక్ అందించగా, సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైన్ ప్రవాల్య, ఎడిటింగ్ అనిల్ కుమార్ పి, సౌండ డిజైన్: నాగార్జున తాళ్లపల్లి. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాత అభినవ్ రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మధులిక సంచన లంక, బిజెపి సాయి సంతోష్, సంగీతం నాగ వంశీ కృష్ణ, ఎడిటర్ అనిల్ కుమార్ పి.



## పోస్ట్ ప్రొడక్షన్ లో సందిగ్ధం

డిఫరెంట్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టుకునేందుకు ‘సందిగ్ధం’ టీం రెడీ అవుతోంది. నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ సిహెచ్, కాజల్ తివారి ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ మూవీకి పార్థసారధి కొమ్మోజు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని తీర్థ క్రియేషన్స్ బ్యానర్ మీద సంధ్య తిరువీధుల నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక త్వరలోనే వరుస అప్‌డేట్‌లతో ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేయబోతున్నారు.ప్రస్తుతం ‘సందిగ్ధం’ సినిమాకి సంబంధించిన చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయి. సెన్సార్ కార్యక్రమాలు కూడా ప్రారంభం అయ్యాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.ఈ చిత్రానికి గౌతమ్ రవిరామ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ మూవీకి నందన్ కృష్ణ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. ఈ సినిమాలో నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్ సంకరపు, చిట్టి బాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి, దుర్గ, శ్రీదేవీ, లక్ష్మ ణ్ రావు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.

## కొత్త డిస్కం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించనుంది. ఈ డిస్కం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలను సీనియర్ ఐఎఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీకి అప్పగించింది. ఆయనతో పాటు సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మరో నలుగురు డైరెక్టర్లు వంటేరు తిరుపతి రెడ్డి (ఫైనాన్స్), పి.కృష్ణారెడ్డి (ఫైనాన్స్, రెవెన్యూ, లీగల్), వంగూరు మోహన్ రావు (ప్రాజెక్ట్స్), ఎన్.నరసింహులు (ఆపరేషన్స్, ఎనర్జీ ఆడిట్)లను ప్రభుత్వం నియమించింది.

### టిజిఆర్‌పిడిసిఎల్ ప్రధాన బాధ్యతలు

ఈ కొత్త డిస్కం కేవలం సాధారణ విద్యుత్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయం, ప్రజా అవసరాలకు సంబంధించిన విద్యుత్ సరఫరాను పర్యవేక్షించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల నిర్వహణ, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించనుంది. రైతులు కోరుకునే కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయనుంది. రాష్ట్రంలోని భారీ, మధ్యతరహా ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా చేయనుంది. ఇక మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, మున్సిపల్ వాటర్ సప్లై స్కీమ్‌లకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను ఈ కొత్త డిస్కం టిజిఆర్‌పిడిసిఎల్ పర్యవేక్షించనుంది.

## ప్రమాణ స్వీకారం (మొదటి పేజీ తరువాయి)

ఆలపించారు. ‘‘తెలంగాణ గవర్నర్‌గా తన బాధ్యతలను శ్రద్ధతో నిర్వహిస్తాను’’ అని శివప్రతాప్ శుక్లా తెలుగులో ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ‘‘ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులారా, తెలంగాణ గవర్నర్‌గా పదవీ బాధ్యతలు వినమ్రతతో, గౌరవ భావంతో స్వీకరిస్తూ ఇది నాకు గొప్ప సత్కారంగా భావిస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన భారత రాష్ట్రపతి, భారత ప్రధాన మంత్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలంగాణా ప్రజలకు సేవ చేయడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం అంటే సాంస్కృతిక సంపద, గొప్ప సంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనం. నేను హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన అనుభవం తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగ పడుతుందని భావిస్తున్నాను. తెలంగాణ ప్రాంతం ఆశలు, ఆవిష్కరణలు, సహన శక్తికి చిహ్నంగా నిలుస్తుంది. ప్రజల అకుంటిత దీక్ష, రాష్ట్రంలోని సమృద్ధ వనరులు, వ్యూహాత్మక దృష్టి, సమగ్ర అభివృద్ధికి, స్థిరమైన ప్రగతికి బలమైన ప్రాతిపదికను అందిస్తాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్న తెలంగాణా ప్రభుత్వానికి, మంత్రివర్గ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. మనమందరం కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ ముందుకు సాగుదామని విశ్వసిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా, నేను సమగ్రత, సమైక్యత, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటాను. నా విధులను న్యాయబద్ధంగా, నిజాయితీగా, భారత రాజ్యాంగానికి అనుగుణంగా అంకితభావంతో నిర్వహిస్తాను. మనమందరం సమిష్టిగా సుసంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడానికి కలిసి పనిచేద్దాం’’ అని గవర్నర్ శుక్లా చెప్పారు. ఇప్పటి వరకూ రాష్ట్రానికి గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ఉండగా, ఆయనను మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి బదిలీ చేసిన విషయం తెలిసిందే.

## ఆహార పరిమితులు (మొదటి పేజీ తరువాయి)

టీ, కాఫీ సరఫరాను నిలిపివేయాలని, చపాతీ, దోస, పూరీ వంటి ఎక్కువ సమయం పట్టే లేదా ఎక్కువ నూనె వినియోగించే బ్రేక్ఫాస్ట్ పదార్థాలను తగ్గించాలని సూచించారు. పరిస్థితిని బట్టి కొన్ని కర్రీలు, అదనపు వంటకాలను కూడా తాత్కాలికంగా నిలిపివేయవచ్చని తెలిపారు.అయితే అన్నం వంటి సాధారణ భోజనాలు మాత్రం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అలాగే హాస్టళ్లలో సెల్ఫ్ కుకిం గ్ సౌకర్యాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తామని తెలిపారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రత్యామ్నాయ వంట విధానాలను అమలు చేయాలని, అతిథులకు ఈ పరిస్థితిని వివరించాలని హాస్టల్ యజమానులను అసోసియేషన్ కోరింది.

## ప్రతి జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు

### ఆర్ అండ్ బి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతి ప్రధాన జిల్లా కేంద్రానికి ఒక రింగ్ రోడ్డు అభివృద్ధి చేసే అంశాన్ని అధ్యయనం చేయడంతో పాటు ఆయా రోడ్లను హైవేలకు అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రోడ్ సెక్టార్ పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించడంతో పాటుఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టలన్నారు. సమస్యలు తలెత్తకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాలతో సమీక్ష నిర్వహించి స్పష్టమైన విధానంతో ముందుకెళ్లాలని, సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టిఎఎఫ్ఆర్‌సి చైర్మన్ గోపాల్‌రెడ్డి పదవీకాలం పొడిగింపు...

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టిఎఎఫ్ఆర్‌సి) చైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఎ.గోపాల్ రెడ్డిని పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జస్టిస్ గోపాల్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో టిఎఎఫ్ఆర్‌సి ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ,ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించిన ఫీజులను ప్రభుత్వం ఇటీవలే అధికారికంగా ఖరారు చేసిన విషయం తెలిసిందే.

## మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)



వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుందర్‌రాజ్ పట్టిలింగం తెలిపారు. లొంగిపోయిన వారిలో 44 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.3.29 కోట్లు రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లొంగిపోయిన నక్సలైట్లలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులుండగా, ఒక్కొక్కరికి రూ.8 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డికెఎస్‌జెడ్‌సి)కి చెందిన మావోయిస్టు కార్యకర్తలు బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో లొంగిపోయారని పట్టిలింగం చెప్పారు. లొంగిపోయిన కార్యకర్తలు అందించిన సమాచారం భద్రతా దళాలు గణనీయమైన విజయాలు సాధించడంలో సహాయపడిందని, మావోయిస్టుల స్థావరాల నుండి ఆయుధాలు, నగదు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు. ఎకె47, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, లైట్ మెషిన్ గన్లు, .303 రైఫిల్స్, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు సహా మొత్తం 101 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ సభ్యులు రాహుల్ తెలం, పాండ్రు కోవాసి, జిత్రు ఓయం, పశ్చిమ బస్తర్ డివిజన్ నుండి రామ్‌ధర్ అలియాస్ బిరు, ఉత్తర బస్తర్ డివిజన్ నుండి మల్లేష్ వంటి అనేక మంది కీలక కార్యకర్తలు ఉన్నారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ కమాండర్ ముచాకి, మావోయిస్టుల ఆంధ్రఒడిశా సరిహద్దు ప్రాంతానికి చెందిన డివిజనల్ కమిటీ సభ్యుడు కోసా మాండవి కూడా ఇతరులలో ఉన్నారని అధికారి తెలిపారు. పెద్ద ఎత్తున లొంగుబాటు మావోయిస్టు భావజాలం బలహీనపడుతోందని, సంస్థలోని సభ్యులు కూడా దాని ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారని పట్టిలింగం అన్నారు. ‘పూనా మార్గెం పునరావాసం నుండి పునరుజ్జీవనం చొరవతో చాలా మంది కార్యకర్తలు ప్రభావితమయ్యారని, హింసను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి సమాజంలోకి తిరిగి రావాలని ఎంచుకున్నారని ఆయన అన్నారు. లొంగిపోయిన 108 మంది కార్యకర్తలలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ముగ్గురు కంపెనీ ప్లాటూన్ కమిటీ కమాండర్లు, 18 ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులు, 23 మంది ఏరియా కమిటీ సభ్యులు, 56 మంది పార్టీ సభ్యులు ఉన్నారని ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ రాయ్‌పూర్‌లో విలేకరులకు తెలిపారు. జిల్లాల వారీగా చూస్తే, 37 మంది మావోయిస్టులు బీజాపూర్‌కు చెందినవారు, 30 మంది దంతేవాడకు చెందినవారు, 18 మంది సుక్మాకు చెందినవారు, 16 మంది బస్తర్‌కు చెందినవారు, నలుగురు నారాయణపూర్‌కు చెందినవారు, ముగ్గురు కాంకేర్‌కు చెందినవారు ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం గత 26 నెలల్లో హింసను విడిచిపెట్టి రాష్ట్రంలో 2,714 మంది మావోయిస్టు కార్యకర్తలు ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చారు. బస్తర్ డివిజన్ లోనే, జనవరి 1, 2024, మార్చి 9, 2026 మధ్య 2,625 మంది మావోయిస్టులు లొంగిపోయారు.



## చేనేత పరిశ్రమ పరిరక్షణకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

### కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యంకు చేనేత కార్మిక సంఘం వినతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు చేనేత పరిశ్రమ పరిరక్షించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ,కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు , ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నరసయ్య విజ్ఞప్తి చేశారు. ఈనెల 16వ తేదీనుంచి ప్రారంభం కానున్న శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో నేతన్నల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో కూనంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యంను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి తమ వంతుకు కృషి చేస్తామని ఈ సందర్భంగాసాంబశివరావు, సత్యం హామీ ఇచ్చారు.

## సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు సంతకం చేయాల్సి ఉంటుంది. రాజ్యసభలో అవసరమైన సంతకాల విషయానికి వస్తే 50మంది అవసరం ఉంటుంది. ఈ నోటీసుపై ఇండియా కూటమి పార్టీలకు సంబంధించిన సభ్యులు సంతకం చేశారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అనేక సందర్భాలలో ప్రతిపక్ష పార్టీలు ప్రధాన ఎన్నికల కమిషనర్ బిజెపికి సహాయం చేస్తున్నారని ఆరోపించాయి. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కసరత్తు కేంద్రంలోని అధికార పార్టీకి సహాయం చేయడమే లక్ష్యంగా సాగుతోందని వారు ఆరోపించారు. పశ్చిమబెంగాల్‌లోని ఈ ప్రక్రియపై ప్రత్యేకించి ఆందోళనలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధినేత్రి మమతా బెనర్జీ ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను తొలగిస్తోందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. సిఇసిని తొలగించే ప్రక్రియ సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జడ్జి తొలగింపు తరహాలోనే ఉంటుంది. నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కారణాలు మాత్రమే అభిశంసనకు దారితీస్తాయి. తొలగింపు తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభల్లో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు.అయితే ప్రత్యేకమైన మెజారిటీతో ఆమోదించాల్సి ఉంటుంది. సభలోని మొత్తం సభ్యులు హాజరై ఓటు వేసే సభ్యులలో మూడింట రెండు వంతుల మెజారిటీ కలిగి ఉండాలి. న్యాయమూర్తుల (విచారణ) చట్ట ం, 1968 ప్రకారం, పార్లమెంటు ఉభయ సభలలో ఒకే రోజున తీర్మానం ఇవ్వబడితే ఆ ప్రతిపాదనను సభలు ఆమోదించిన పక్షంలో కమిటీ ఏర్పాటు చేయబడుతుంది. రెండు సభలలో ప్రతిపాదనను ఆమోదించిన తర్వాత, స్పీకర్, చైర్మన్ సంయుక్తంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com